31 YEARS

www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G.VENU GOPAL SHARMA

ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది అడ్రస్సుకు తెలుపగలరు

ప్రజాదర్బార్ కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు, ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040 - 27201814, 9440391525
Email: prajadarbar94@gmail.com

సంపుటి : 31, సంచిక : 303 | హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం | SATURDAY, 14 FEBRUARY 2026 | పేజీలు : 12+8, వెల : రూ.4.00



# మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ హవా

## అత్యధిక మున్సిపల్స్‌లో హస్తం పార్టీ పాగా

- 64 మున్సిపాలిటీలతో ముందంజ
- 13 మున్సిపాలిటీలను దక్కించుకున్న బిఆర్ఎస్
- 7 కార్పోరేషన్లలో నాలుగింట కాంగ్రెస్ గెలుపు
- నిజామాబాద్, కరీంనగర్‌లో బిజెపి ఆధిక్యం
- కొత్తగూడెంలో సత్తా చాటిన సిపిఐ
- బోణీ కొట్టిన తెలంగాణ జాగృతి

**హైదరాబాద్, ప్రజాదర్బార్ :**

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. మొత్తం 116 మున్సిపాలిటీలలోని 2,582 వార్డుల్లో ఫలితాలు వెలువడ్డాయి. వీటిలో 1,347 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. దీంతో 64 మున్సిపాలిటీలను ఆ పార్టీ కైవసం చేసుకుంది. ఇక బీఆర్ఎస్ 717 వార్డుల్లో గెలుపొందింది. దాంతో 13 మున్సిపాలిటీలను ఆ పార్టీ దక్కించుకుంది. బీజేపీ 261 వార్డుల్లో గెలుపొందారు. నారాయణపేట మున్సిపాలిటీని ఆ పార్టీ దక్కించుకుంది. స్వతంత్ర అభ్యర్థులు.. 256 వార్డుల్లో విజయం సాధించారు. 8 మున్సిపాలిటీల్లో మాత్రం ఏ పార్టీకి పూర్తి స్థాయి మెజార్టీ రాలేదు. దీంతో హంగ్ ఏర్పడింది. మహబూబ్‌నగర్ జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ద్వారా తెలంగాణ జాగృతి బోణీ కొట్టింది. అలాగే జగిత్యాలలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి మద్దతుదారులు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచి అత్యధిక స్థానాల్లో విజయం సాధించడం గమనార్హం. ఏడు కార్పొరేషన్ల ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ నాలుగు స్థానాల్లో హవా కొనసాగించింది. నల్గొండ, రామగుండం, మంచిర్యాల కార్పొరేషన్లను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. మహబూబ్ నగర్ కార్పొరేషన్ కూడా దాదాపుగా హస్తం పార్టీ ఖాతాలో పడే అవకాశం ఉంది. రెండు స్థానాల్లో బీజేపీ.. ఒక స్థానంలో ఇతరులు ఆధిక్యంలో ఉన్నారు. ఇందులో నిజామాబాద్, కరీంనగర్‌లో బిజెపి ఆధిక్యంలో ఉండగా, కొత్తగూడెంకార్పోరేషన్‌లో సిపిఐ ఆధిక్యంలో ఉంది. కార్పొరేషన్లలో బీఆర్ఎస్ ఖాతా తెరవకపోవడం గమనార్హం. ఏడు కార్పొరేషన్ల పరిధిలోని 412 డివిజన్ల నుంచి 2 వేల 225 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. రామగుండం కార్పొరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ విజయ పతాకం ఎగరవేసింది. రామగుండం కార్పొరేషన్‌లోని మొత్తం 60 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ 38 డివిజన్లలో విజయం సాధించింది. బీఆర్ఎస్ 13 స్థానాలకే పరిమితం అయింది. మంచిర్యాల కార్పొరేషన్‌ను హస్తం పార్టీ కైవసం చేసుకుంది. మంచిర్యాల కార్పొరేషన్ లో మొత్తం 60 డివిజన్లు ఉండగా.. 39 డివిజన్లలో కాంగ్రెస్ ఆధిక్యం కనబర్చింది. 8 స్థానాల్లో బీఆర్ఎస్, 4 సీట్లలో బీజేపీ ఆధిక్యంలో ఉంది. కరీంనగర్ కార్పొరేషన్?లో బీజేపీ ఆధిక్యం కనబర్చింది. మొత్తం 66 స్థానాల్లో 29 స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు ఆధిక్యంలో ఉండగా, 14 కాంగ్రెస్, 11 ఇతరులు, ఎంఐఎం 5, బీఆర్ఎస్ 7 డివిజన్లలో ఆధిక్యంలో ఉండటం గమనార్హం. కొత్తగూడెం కార్పొరేషన్‌లో కమ్యూనిస్టుల హవా నడిచింది. అయితే హంగ్

మిగతా 2లో

## ప్రజాభిమానమే విజయానికి కారణం

**అత్యధిక సీట్లు కట్టబెట్టినందుకు కృతజ్ఞతలు**

**ఎక్స్ వేదికగా ఫలితాలపై సిఎం రేవంత్ స్పందన**

తెలంగాణ మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లలో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని కట్టబెట్టిన రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయం లక్షలాది కాంగ్రెస్ కార్యకర్తల ...(మిగతా 2లో)

## మున్సిపోల్స్‌లో భారీ విజయం

**సిఎం రేవంత్‌కు ప్రియాంక అభినందన**

**న్యూఢిల్లీ, ప్రజాదర్బార్ :**



ఏఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ ప్రియాంక గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఢిల్లీలో శుక్రవారం సాయంత్రం జరిగిన ఈ భేటీలో తెలంగాణ మున్సిపల్ తరువాయి 2లో..

## చిట్యాలలో ట్రాన్స్‌జెండర్ శ్వేత సుధాకర్ విజయం

సిఎం సొంత నియోజకవర్గంలో కాంగ్రెస్ హవా

జనగామలోనూ తప్పని హంగ్

2

## హంగ్ మున్సిపాలిటీల్లో హార్స్ ట్రేడింగ్




- అప్పుడే బేరసారాలు మొదలు

**హైదరాబాద్, ప్రజాదర్బార్ :**

తెలంగాణ వ్యాప్తంగా 7 మున్సిపల్ కార్పొరేషన్‌లు,116 మున్సిపాలిటీ లకు బుధవారం ఎన్నికలు జరుగగా.. శుక్రవరాంఓట్ల లెక్కింపు పక్రియ కొనసాగుతోంది. మొత్తం 136 కౌంటింగ్ కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు జరుగుతోంది. మధ్యాహ్నం 3 గంటల వరకు వెల్లడి అయిన ఫలితాల ప్రకారం.. కాంగ్రెస్ పార్టీ 90కి పైగా మున్సిపాలిటీల్లో, బీఆర్ఎస్ 24 మున్సిపాలిటీల్లో విజయాలు సాధించాయి. అయితే పలు చోట్ల అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ మధ్య గట్టిపోటీ నడుస్తోంది. ఏ పార్టీ మ్యాజిక్ ఫిగర్ అందుకోక కొన్నిచోట్ల హంగ్ ఏర్పడింది. దాంతో ఆయా మున్సిపాలిటీల్లో హార్స్ ట్రేడింగ్‌కు తెరలేచింది. మ్యాజిక్ ఫిగర్ కోసం అప్పుడే బేరసారాలు మొదలయ్యాయి. చైర్ పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికల్లో స్వతంత్రులు, ఎక్స్ అఫిషియో సభ్యులు కీలకం కానున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల వరకు మొత్తం 16 మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడింది. ప్రజలు హంగ్ తీర్పు ఇచ్చిన మున్సిపాలిటీల్లో పరకాల, అలంపూర్, నర్సాపూర్, జిన్నారం, కేసముద్రం, ఇస్నాపూర్, ఆసిఫాబాద్, జమ్మికుంట, జనగామ, కామారెడ్డి, అమరచింత, కోహీర్, దేవరకద్ర, ఆసిఫాబాద్, వేములవాడ, రాయికల్, జహీరాబాద్, మహబూబాబాద్, ఆలియాబాద్, బోధన్, గద్వాల, బెల్లంపల్లి, క్యాతనపల్లి మున్సిపాలిటీలు ఉన్నాయి. ఇప్పటివరకు వెల్లడైన ఫలితాల ప్రకారం.. బీఆర్ఎస్ పార్టీ తన ఖాతాలో 24 మున్సిపాలిటీలు వేసుకుంది. సంగారెడ్డి జిల్లాలోని గడ్డపోతారం, ఇంద్రేశం, గుమ్మడిదల.. జోగులాంబ గద్వాల జిల్లాలోని అయిజ, మహబూబాద్ జిల్లాలోని తొర్రూరు, రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం, సూర్యాపేట

మిగతా 2లో

## కొత్తగూడెం కార్పోరేషన్‌లో కమ్యూనిస్టుల హవా

- అత్యధిక స్థానాలలో ముందంజలో సిపిఐ
- హంగ్ ఏర్పడడంతో క్యాంప్ రాజకీయాలు మొదలు

**భద్రాద్రికొత్తగూడెం, ప్రజాదర్బార్ :**

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కొత్తగా ఏర్పడిన కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ వేదికగా ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తన ఆధిపత్యాన్ని చాటుకోగా, కొత్తగూడెం కార్పొరేషన్‌లో మాత్రం సీపీఐ అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఇక్కడ ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో ఇప్పటికే క్యాంపు రాజకీయాలు వేడెక్కాయి. మొత్తం 60 డివిజన్లు ఉన్న కొత్తగూడెం కార్పొరేషన్‌లో సీపీఐ మిత్రపక్షాలతో కలిసి 25 స్థానాల్లో విజయం సాధించి ముందంజలో ఉంది. అధికార కాంగ్రెస్ పార్టీ 21 డివిజన్లను కైవసం చేసుకోగా, బీఆర్ఎస్ 9 స్థానాల్లో గెలుపొంది కింగ్ మేకర్‌గా మారింది. బీజేపీ, సీపీఎం తలో స్థానాన్ని



గెలుచుకోగా, ఐదుగురు స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. స్వతంత్రులలో ముగ్గురు ఇప్పటికే సీపీఐకి మద్దతు ప్రకటించే అవకాశం ఉండటంతో ఎర్రజెండా పీఠం ఎక్కే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

## మున్సిపల్ ఫలితాల్లో కవిత సంచలనం

- వడ్డేపల్లి మున్సిపాలిటీ జాగృతి కైవసం
- ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కింద పోటీచేసి విజయం



**గద్వాల, ప్రజాదర్బార్ :**

తెలంగాణలోని మున్సిపాలిటీ ఫలితాల్లో సంచలనం నమోదయ్యింది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. ఇప్పటికే చాలా మున్సిపాలిటీల ఫలితాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత ఖాతాలో ఒక మున్సిపాలిటీ చేరింది. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని వడ్డేపల్లి మున్సిపాలిటీని కవిత పార్టీ అయిన తెలంగాణ జాగృతి పార్టీ కైవసం చేసుకుంది. తెలంగాణ జాగృతి పార్టీ అభ్యర్థులు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సింబల్ పై పోటీ చేసిన విషయం తెలిసిందే. జాగృతి పార్టీ నేత వాడేపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆ పార్టీ అభ్యర్థులు ఎనిమిది స్థానాల్లో ఫార్వర్డ్ బ్లాక్ సింబల్‌తో పోటీ చేసి విజయం సాధించారు. మున్సిపాలిటీలో మొత్తం 10 వార్డులు ఉండగా.. కవిత జాగృతి పార్టీ అభ్యర్థులు ఎనిమిది స్థానాల్లో, కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు చెరో వార్డులో విజయం సాధించారు.

## అధికార ఆగడాలను ఎదుర్కొని బలం చాటాం




- భవిష్యత్‌లో మరింత సమర్థంగా పనిచేస్తాం
- బిఆర్ఎస్‌పై మాట్లాడిన వారి నోళ్లు మూయించాం
- డబ్బు, మద్యంతో విజయం సాధించిన కాంగ్రెస్
- సింగరేణిలో అక్రమాలను బయట పెట్టగలిగాం
- 750 వార్డులతో 30 శాతానికి పైగా గెలిచాం
- మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్, ప్రజాదర్బార్ :**

మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వీరోచితంగా పోరాడారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రశంసించారు. అధికార పార్టీ సామ, దాన, భేద దండో పాయాలు ప్రయోగించినా ప్రజల మనసును గెలుచుకోలేకపోయింది. స్థానిక సంస్థల ఎన్నికలు సహజంగా అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయి. ఇటీవల పంచాయతీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పారు. బీఆర్ఎస్‌పై ఏదేదో మాట్లాడిన వారి నోళ్లు మూత పడేలా మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారు. రేవంత్‌రెడ్డికి అంత నమ్మకం ఉంటే పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు వెళ్లాలి. ప్రధాన ప్రతిపక్షంగా మేము సఫలమయ్యాం, కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతున్నాం. అందుకే ప్రజల నుంచి మాకు మద్దతు లభిస్తోంది. ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో ఈ ఎన్నికల ద్వారా స్పష్టంగా అర్థమవుతోంది. అధికార పార్టీ 80-90శాతం గెలిస్తేనే గెలుపు అవుతుంది. స్థానిక ఎన్నికలు కాబట్టే స్థానికంగానే ప్రచారం చేశాం. పనితీరు బాగా ఉంటే ప్రజలు ఆదరిస్తారని కేటీఆర్ అన్నారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి బలపడింది

- ఎక్కువ ఓట్లు.. సీట్లు సాధించుకోగలిగాం
- కరీంనగర్, నిజామాబాద్ కైవసం చేసుకుంటున్నాం
- ఫలితాలపై మీడియాతో రామచంద్రరావు



**హైదరాబాద్, ప్రజాదర్బార్ :**

మున్సిపల్ ఎన్నికల్లో భాజపా బలపడింది.. ఎక్కువ సీట్లు, ఓట్లు సాధించామని పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. గణనీయంగా ఓట్లు సాధించామని, పలుచోట్ల సీట్లు గెలిచామని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై రామచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. ఇప్పటి వరకు వెలువడిన ఫలితాల్లో 250 వార్డుల్లో గెలిచాం. సింగిల్ లార్జెస్ట్ పార్టీగా 6 మున్సిపాలిటీల్లో భాజపా నిలిచింది. కరీంనగర్, నిజామాబాద్ కార్పొరేషన్లు కైవసం చేసుకో బోతున్నాం. నారాయణపేట, ఆదిలాబాద్, రాయికల్‌లో మా పార్టీ అభ్యర్థులే ఛైర్మన్లు అవుతారు. ఎక్స్ అఫిషియో, స్వతంత్రుల మద్దతుతో ఛైర్మన్ పదవులు దక్కించుకుంటాం అని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు భాజపా ఆశించిన మేరకే ఉన్నాయి.

# హాలియా మున్సిపల్ పీఠం కాంగ్రెస్ పార్టీ కైవసం





**హాలియా (ప్రతినిధి) ఫిబ్రవరి 13(ప్రజాదర్బార్):-**

మున్సిపాలిటీలోని 12 వార్డులకు గాను 11 వార్డులను కైవసం చేసుకుని ఏకపక్ష విజయాన్ని తమ సొంతం చేసుకొని మున్సిపల్ పీఠం కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది.హాలియా మున్సిపాలిటీగా ఏర్పడిన మొదటి మున్సిపల్ ఎన్నికల్లో 12 స్థానాలకు గాను ఆరు స్థానాలను కైవసం చేసుకున్నప్పటికీ అప్పటి అధికార బిఆర్ఎస్ పార్టీ దక్కించుకుంది. ఇప్పటి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇదే ఊపును కొనసాగిస్తూ తాజాగా జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 12 స్థానాలకు గాను 11 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయభేరి మోగించి మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండాను నిలబెట్టింది. ఒకటో వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి రాజా రమేష్ యాదవ్ (కాంగ్రెస్),రెండో వార్డు నకరికంటి అన్నపూర్ణ సైదులు (కాంగ్రెస్), మూడో వార్డు కుందూరు వెంకట్ రెడ్డి (కాంగ్రెస్ ), నాలుగో వార్డు కడమంచి ప్రమీల శ్రీనివాస్ (బిఆర్ఎస్), ఐదవ వార్డు చిట్టిపోలు శ్రీదేవి కరుణాసాగర్ (కాంగ్రెస్), ఆరవ వార్డు బొంగరాల యేసు రాజు (కాంగ్రెస్), ఏడవ వార్డు చింతల చంద్రారెడ్డి (కాంగ్రెస్), ఎనిమిదవ వార్డు గౌహర్ జబీన్ మజహార్ (కాంగ్రెస్), తొమ్మిదవ వార్డు చెరుపల్లి ముత్యాలు( కాంగ్రెస్ ), పదో వార్డు పిల్లి చంద్రకళ (ఏకగ్రీవం) (కాంగ్రెస్), 11వ వార్డు దేపావత్ ప్రసాద్ నాయక్ (కాంగ్రెస్),12వ వార్డు ఎడవల్లి మేరీ రంజిత్ (కాంగ్రెస్) విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థుల విజయం తో హాలియాలో కాంగ్రెస్ కార్యకర్తలు మిఠాయిలు పంచుకొని భారీ టపాసులు పేల్చి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.

## ప్రారంభమైన కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి శివరాత్రి బ్రహ్మోత్సవాలు





**కీసర, ఫిబ్రవరి 13 ప్రజా దర్బార్:**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని కీసరగుట్టలో శుక్రవారం విఘ్నేశ్వర పూజతో భవానీ శివ దుర్గా సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి సన్నిధిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల కోలాహలం మొదలయ్యాయి. ఈ సందర్భంగా వేదపండితులు భవానీ రామలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చామకూర మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేసి ప్రారంభించారు. అనంతరం అర్చకులు అఖండ జ్యోతి ప్రతిష్ట దగ్గర పూజా కార్యక్రమాలు నిర్వహించి యాగశాలు ప్రవేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త తటాకం వెంకటేష్ శర్మదంపతులు, ఈవో కట్ట సుధాకర్ రెడ్డి, వేద పండితులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పశుసంతతిని కాపాడితేనే రైతులకు మేలు

**- విశ్వనాథపల్లిలో పశువైద్య శిబిరం**

**- పశువులకు రోగాలు రాకుండా రైతులు జాగ్రత్త పడాలి**

**- విశ్వనాథపల్లి సర్పంచ్ రాజు, పశువైద్యాధికారి ఇందిర**




**వైరా/ కారేపల్లి ప్రజాదర్బార్ ఫిబ్రవరి 13**

రోజురోజుకు అంతరించిపోతున్న పశు సంపదను కాపాడాల్సిన బాధ్యత రైతులపై ఉందని అలాగే ఉన్న పశువులకు రోగాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విశ్వనాథపల్లి సర్పంచ్ ఇస్లావత్ రాజు, మండల పశువైద్యాధికారి ఇందిర అన్నారు. సింగరేణి మండలం లోని విశ్వనాథపల్లి గ్రామంలో శుక్రవారం వైద్య శిబిరాన్ని మండల పశు వైద్యాధికారి ఇందిర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజుతో కలిసి ఆమె మాట్లాడుతూ నానాటికి అంతరించిపోతున్న పశుసంపదను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పశువులకు సీజనల్గా ఎలాంటి రోగాలు రాకుండా ముందస్తు టీకాలు వేయించుకోవాలని రైతులకు సూచించారు.అనంతరం పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స నిర్వహించారు. అలాగే సూడి పరీక్షలు నిర్వహించి నట్టల మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ వెంకటేష్, గోపాలమిత్రలు రేగళ్ల మంగయ్య, సురభి శ్రీకాంత్, ఈ వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

# శ్రీ ఇష్టకామేశ్వరి స్వయంభు, శంభు లింగేశ్వర స్వామి ఆలయ విశిష్టతలు



**మేళ్లచెరువు, ఫిబ్రవరి 13 ప్రజాదర్బార్**

మేళ్లచెరువు మండల కేంద్రంలోని శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో ఫిబ్రవరి 15 నుండి 19 వరకు మహాశివరాత్రి పండగ సందర్భంగా నిర్వహించిన మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు దేవాదాయ శాఖ అధికారులు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో దక్షిణ కాశీగా పేరుపొందిన శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవాలయం కాకతీయుల కాలం నుంచి నేటి వరకు అశేష భక్తుల పూజలు అందుకుంటూ భక్తుల కోరికలు తీర్చే కొంగుబంగారంగా పేరుపొందింది.

### ఇక్కడ ఆలయంలోని శివలింగం ప్రత్యేకత



శివాలయంలో పూజలు అందుకుంటున్న శివలింగానికి ఎంతో ప్రత్యేకత ఉంది దేవాలయం చుట్టూ పక్కల సుమారు 300 అడుగులకు పైగా తవ్విన మీరు పడదని పరిస్థితుల్లో ఈ శివలింగంలో నీరు ఉండటం విశేషం శాస్త్రవేత్తలకు అంతుచిక్కని విధంగా పంచభూత తత్వముగల ఈ శివలింగం తలభాగం వరకు జలముచే నుండి ఉంటుంది ఈ శివలింగం నుంచి నీటిని ఎంత తీస్తే మళ్లీ అంత జలం ఊరుతుంది కానీ ఆ జలం శివలింగం దాటి పైకి రాదు ప్రత్యేకత ఏమిటంటే ప్రతి పుష్కరానికి ఈ శివలింగం ఒక అంగుళం పెరుగుతుందని పూజారులు చెబుతుంటారు తల మీద నుంచి జాలువారుతున్న గంగాజలం.. అర్ధనారీశ్వర అవతారంపార్వతీ కురుల ఆసవాళ్లుచలువరాతి స్థూపాకార లింగం... ఒక్కటా.. రెండా ఎన్నో అద్భుతాలు, విజ్ఞానశాస్త్రానికి అంతుచిక్కని విశేషాలున్న ఆలయమిది. అంతేకాదు.. సాక్షాత్తు కైలాసనాథుడే ఇక్కడ ఇష్టకామేశ్వరీ సమేత స్వయంభు శంభులింగేశ్వరుడిగా వెలిశాడని పురాణ కథలు చెప్తున్నాయి. ఇన్ని విశేషాలు ఉన్న ఈ ఆలయం గురించి..

ఇష్టకామేశ్వరీ సమేత స్వయంభు శంభులింగేశ్వర ఆలయం సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు గ్రామంలో నుంది. ఈ ఆలయం దక్షిణ కాశీగా ప్రసిద్ధి దేశంలోని జాతికొద్ది దర్శనీయ శైవక్షేత్రాల్లో ఇది ఒకటి. ఈ ఆలయంలో స్వామి లింగాకారంలో కొలువై ఉన్నాడు. దేవలింగం ప్రతి పన్నెండేళ్లకు ఒక అంగుళం చొప్పున పెరుగుతుండడం విశేషం. అంతేకాదు. శివలింగం మీద ఒక చిన్న రంధ్రం ఉంది. అందులో ఎప్పుడూ. వెళ్లు ఉంటాయి. అందులో నీళ్లు ఎన్నిసార్లు తీసినా మళ్లీ జలం ఊరుతూనే ఉంటుంది. అందుకే సాక్షాత్తు ఇంగమ్మ కొలువై ఉంది అంటారు అక్కడి వాళు

మేళ్లచెరువు ఇష్టకామేశ్వరీ సమేత స్వయంభు శంభులింగేశ్వర ఆలయం చేరుకోవాలంటే .. హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్లే నేషనల్ హైవే మీదుగా కోదాడ టౌన్ చేరుకోవాలి. అక్కడి నుంచి 25 కిలోమీటర్ల దూరంలో మేళ్లచెరువు గ్రామం ఉంది. ఆంధ్రప్రదేశ్లోని భక్తులు కృష్ణాతీరం దగ్గర ఉన్న వంతెన ద్వారా మట్టపల్లి చేరుకుంటే అక్కడ నుండి 20 కిలోమీటర్లు జర్నీ చేస్తే ఈ క్షేత్రానికి చేరుకోవచ్చు.

### ఇక్కడ ప్రతి సంవత్సరం మహాశివరాత్రి

జాతర ఐదు రోజుల పాటు వైభవంగా, భక్తజన సంద్రంగా జరుగుతుంది. ఈ ఏడాది ఫిబ్రవరి15నుండి 19 వరకు జాతర జరుగుతుంది. 15 తేదీన మహాశివరాత్రి పర్వదినాన రాష్ట్ర మంత్రులు ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు. అదే రోజు రాత్రి స్వామివారి కళ్యాణం.. భారీ లైటింగ్ ఉన్న ప్రభలపై ఆలయ పరిసరాల్లో కల్చరల్ ప్రోగ్రామ్స్ జరుగుతాయి, వాటిని చూసేందుకు మూడు లక్షల మందికి పైగా హాజరవుతారని అంచనా. 16 తేదీన ఎద్దుల పందాలు మొదలవుతాయి. అదే రోజు కబడ్డీ టోర్నమెంట్ జరుగుతుంది. వివిధ రాష్ట్రాల క్రీడాకారులు ఈ టోర్నమెంట్లో పాల్గొంటారు. ఇవి 19వ తేదీ వరకు కొనసాగుతాయి. రంగస్థల కళాకారుల నాటకాల ప్రదర్శన ఉంటుంది. 19న రాత్రి స్వామి వారి పవళింపు సేవతో ఉత్సవాలు ముగుస్తాయి. 14వ తేదీ రాత్రి ప్రభలపై పురవీధుల్లో కల్చరల్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తారు. స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయంలో చండీ పీఠం ఆధ్వర్యంలో మాసదీక్ష సూర్యారాధన కార్యక్రమాలు జరుగుతాయి. జాతరకు వచ్చే భక్తులకు భోజన సౌకర్యం ఉంటుంది.

ద్విలింగం కావడం వల్ల సగ భాగం పార్వతీ దేవి. మరో సగభాగం శివుడుగా అర్ధనారీశ్వర రూపంలో దర్శన మిస్తాడు. శివలింగానికి ఐదు చోట్ల బొట్లు పెట్టినట్టు ఒక మార్క్ ఉంటుంది. శివలింగం పెరుగుతున్న కొద్దీ ఆరోబొట్టు ఏర్పడుతోంది. వెనుకభాగంలో పార్వతీదే వి అమ్మవారి కురుల ఆనవాళ్లు కనిపిస్తాయి. ఈ క్షేత్రం వెయ్యేండ్ల చరిత్ర కలిగిన అత్యంత ప్రాచీన ఆలయంగా గుర్తింపు పొందింది.

### ఆలయ చరిత్ర

కారతీయులు క్రీ.శ. 1311లో ఆలయ నిర్మాణం చేపట్టినట్లు ఇక్కడ ఉన్న శిలా శాసనంలో రాసి ఉంది.. ఈ ఆలయానికి సంబంధించి ఒక పురాణ కథ కూడా. ప్రచారంలో ఉంది. పూర్వం గొల్లకుంట అనే పల్లెలోని గొల్లలు పశువులు కాస్తూ బతికేవాళ్లు వాళ్లకు ఒకసారి ఓ గుండ్రని రాయి కనిపించింది. అది పశువుల కొట్టంలో అడ్డుగా ఉండడంతో దూరంగా తీసుకెళ్లి వది లేశారు. ఇలా పదేపదే జరిగేది. ఒకరోజు వాళ్ల పశువు ల్లోని ఓ కామదేనువు నిత్యం ఆ రాయిపై పొడుగుపాలు పోయడం వాళ్లు గమనించారు. అప్పుడే వాళ్లకు శివుడు కలలో దర్శనమిచ్చిరాయి రూపంలో ఉన్నది నేనే నాకు ఆలయాన్ని కట్టండి అని చెప్పాడట. దీంతో అక్కడ స్వయంభు శివాలయం కట్టించారు. కాలక్రమేణా ఆలయం శిధిలావస్థకు చేరుకోవడంతో 1989లో ఆలయాన్ని జీర్ణోద్ధరణ చేశారు. ఈ ఆలయ నిర్మాణానికి శివ భక్తురాలైన గుండ్లపల్లి చంద్రమ్మ భారీగా విరాళం ఇచ్చింది.రాష్ట్ర జాతరల్లో ఒకటి ఏటా ఫిబ్రవరి, మార్చిలో వచ్చే మహాశివరాత్రి టైంలో ఇక్కడ ఐదు రోజుల పాటు వైభవంగా జాతర చేస్తారు. జాతర రోజుల్లో పది లక్షల మంది భక్తులు క్షేత్రానికి వస్తారు. అప్పుడు బారీ లైటింగ్.. ప్రభలు చూసేందుకు రెండు కళ్లు సరిపోవు. రెండు రోజులు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. ఎడ్ల పందాలు మరో అట్రాక్షన్ ఈ పందాలను చూసేందుకు, పందాల్లో పాల్గొనేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ప్రజలు వస్తుంటారు. లక్షలాది మంది. రైతులు వస్తారు. టన్నుల బరువు ఉండే భారీ రాతి స్తం బాలను ఎడ్లకు కట్టి పందెం పెడతారు. గెలిచిన గిత్తల యజమానులకు లక్షల రూపాయల బహుమతులు ఇస్తారు. ఆ తరువాత రంగస్థల కళాకారులు ఆ తరం వాటి నాటకాలు ప్రదర్శిస్తారు.

### పుణ్యక్షేత్రాల పుట్టినిల్లు

ఈ శివాలయానికి వచ్చిన భక్తులు మేళ్లచెరువులో ఉన్న మరికొన్ని విశిష్టమైన ఆలయాలు దర్శించుకోస చ్చు. ఉత్తర ద్వారంలో దర్శనమిచ్చే వెంకటేశ్వరుడు. అరుదైన రాహుకేతు ఆలయంతో పాటు తెలుగు రాష్ట్రాల్లోనే ఎత్తయిన పంచముఖ ఆంజనేయుడిని దర్శించుకోవచ్చు. మేళ్ల చెరువుకు సమీప గ్రామ లేవూరులో పంచపాండవుల ఆలయం. చండీ పీఠ వ్య వస్థాపకుల పర్యవేక్షణలోని వనదుర్గ అమ్మ, పురాతన సంతాన సోమేశ్వర ఆలయం చూడొచ్చు.

# భద్రాచలంలో మహా యజ్ఞరాజం



**9 లక్షల గోమయ సమిధలతో లక్ష్మీ నారసింహ యజ్ఞరాజం**

**దేశచరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో మహా యజ్ఞం**

**జీవితంలో ఒక్కసారి దర్శించినా జన్మధన్యమే**

**ప్రతినిత్యం జనసంద్రంగా కల్పవృక్ష నారసింహుని సన్నిధి**

**ఫిబ్రవరి 14 నుండి 5రోజులు పాటు సాగే ఈ మహా యజ్ఞరాజానికి ప్రముఖులు రాక**

**భద్రగిరి పులకించిపోయేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసిన ఆశ్రమం నిర్వాహకులు డా. కృష్ణ చైతన్య స్వామి**

**రాఘవ సింహుని దర్శనం ఎన్నో జన్మల పుణ్యంఫలం**

**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 14 ప్రజాదర్బార్**

భద్రాచలంలోని కల్పవృక్ష నారసింహ స్వామి వారి దివ్య సన్నిధిలో లోక కళ్యాణార్థం నృసిం హ ఉపాసకులు డా.కృష్ణ చైతన్య స్వామి వారి ఆధ్వర్యంలో యావత్ భారత దేశచరిత్ర లోనే మునుపెన్నడు జరగని విధంగా 9 లక్షల గోమ య పిడకలతో కల్పవృక్ష లక్ష్మీ నారసింహ య జ్ఞరాజం జరగనున్నదని ఆశ్రమం నిర్వాహకు లు డా.కృష్ణ చైతన్య స్వామి అన్నారు. ఫిబ్రవరి 14 నుండి 18 వరకు అత్యంత భక్తి శ్రద్దలతో 18 మంది రుత్విక బృందం తో సాగే ఈ మహా యజ్ఞరాజానికి మంత్రులు,ఎమ్మెల్యే లు, ప్రము ఖులు రానున్నారని ఇప్పటికే యాగానికి సం బందించిన పూర్తి ఏర్పాట్లు చేశామన్నారు. ఎన్ని వేలమంది భక్తులు వచ్చినా దర్శనం లో ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసే విధంగా ప్రత్యేక వాలంటీర్ బృందాలను నియమించా మన్నారు.నిజంగా ఒక్కోరోజు ఒక్కో విశిష్టత కలిగిన హోమాలు జరగనున్నాయని 14వ తారీకు నాడు ఉదయం గోపూజ, కల్పవృక్ష నారసింహ స్వామి వారికి నవ కళాశాలతో తిరుమంజనం, రక్షాబంధనం, నృసింహ యాగ కళశ స్థాపన,అగ్ని ప్రతిష్ట, విద్యాహ యగ్రీవ హోమం, భూవరాహ హోమం, పూర్ణాహుతి, తీర్థ ప్రసాద వినియోగం ఉంటుంది అలానే 15 వ తారీకు ఆదివారం మహా రుద్ర మృత్యుం జయ హోమం, శ్రీలక్ష్మీనృసింహ మూల మంత్ర హోమం, మంత్రరాజ హోమం జరుగుతుంది 16 వ తారీకు ఉద్యోగప్రాప్తి కోసం శ్రీసుదర్శన ఉద్యోగప్రాప్తి హోమం సకల విద్యా విజయ హోమం నిర్వహించి ఉద్యోగప్రాప్తికై రక్ష కట్టడం జరుగుతుంది





17వ తారీకు మంగళవారం మాఘ అమావాస్య సందర్భంగా అరుణహో మం, సూర్య నారాయణ హోమం, ఆయుష్య హోమంతో పాటు సంతానప్రాప్తి కై వైనతే యహోమం చేసి గరుడ ప్రసాదం అందిస్తామని అన్నారు అలానే 18వ తారీకు మహానృసింహ మంత్రరాజ హోమం మహాపూర్ణాహుతి ఉం టుందని సాయంత్రం కల్పవృక్ష లక్ష్మీనారసింహ స్వామి వారి తిరు కళ్యాణమహోత్సవం తద నంతరం



కళ్యాణప్రాప్తి కై కళ్యాణ కంకణం స్వామి వారి ప్రసాదంగా జీలకర్ర బెల్లం ఇస్తామని అన్నారు. 5రోజుల కాలం పాటు సాగే ఈ మహాయజ్ఞంలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించి తరించాలని కోరారు.

# చిట్యాలలో ట్రాన్స్‌జెండర్ శ్వేత సుధాకర్ విజయం

**నల్లగొండ,ప్రజాదర్బార్ :**

రాష్ట్రంలో రెండు కార్పోరేషన్లు, 116 మున్సిపాలిటీలకు ఇటీవల పోలింగ్ జరిగింది. ఇవాళ కౌంటింగ్ నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నికల ఫలితాల్లో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. నల్గొండ జిల్లాలోని చిట్యాల మున్సిపాలిటీలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసిన ఓ ట్రాన్స్జెండర్ విజయం సాధించారు. ట్రాన్స్జెండర్ శ్వేత సుధాకర్ చిట్యాల మున్సిపాలిటీలోని 1వ వార్డు నుంచి బరిలో దిగారు. ఎన్నికల ప్రచారంలో శ్వేత సుధాకర్ వినూత్నంగా ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యంగా సుధాకర్ ఇచ్చిన హామీలు ఓటర్లను ఆకట్టుకున్నాయి. దాంతో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులను కాదని ఓటర్లు శ్వేత సుధాకర్ను గెలిపించుకున్నారు.

## సిఎం సొంత నియోజకవర్గంలో కాంగ్రెస్ హవా

**వికారాబాద్, ప్రజాదర్బార్ :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని మూడు మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. కొడంగల్, మద్దూర్, కోస్గి మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు. కొడంగల్లో 10 వార్డులు, మద్దూర్లో 9 వార్డులు, కోస్గిలో 8 వార్డులను కాంగ్రెస్ దక్కించుకుంది. వికారాబాద్ జిల్లా కొడంగల్ మున్సిపాలిటీలో వార్డులు -12 ఉండగా కాంగ్రెస్ - 10 బీఆర్ఎస్ - 1 ఎంఐఎం - 1గెల్చుకుంది. నారాయణపేట జిల్లా మద్దూర్ మున్సిపాలిటీలో వార్డులు - 16 ఉండగా కాంగ్రెస్ - 9,బీఆర్ఎస్ - 6,ఇండిపెండెంట్ - 1,స్థానం గెలుచుకున్నారు. కోస్గి మున్సిపాలిటీలో వార్డులు -16 ఉండగా కాంగ్రెస్ - 8 గెల్చుకుంది.

## జనగామలోనూ తప్పని హంగ్

**జనగామ, ప్రజాదర్బార్ :**

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కొనసాగుతోంది. ఇప్పటివరకు వెలువడిన ఫలితాల్లో 11 మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడింది. జహీరాబాద్, కేసముద్రం, కోహిర్, దేవరకద్ర, అలంపూర్, ఇస్నాపూర్, అమరచింత, జనగామ, ఆసిఫాబాద్, జమ్మికుంట, జిన్నారం, బోధన్, వేములవాడ, గద్వాల, ఆలియాబాద్ లో హంగ్ ఏర్పడింది. హంగ్ నేపథ్యంలో ఈ మున్సిపాలిటీల్లో స్వతంత్రులు కీలకం కానున్నారు. జనగామలో హంగ్ నేపథ్యంలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. మున్సిపాలిటీ కైవసం చేసుకునేందుకు ఇండిపెండెంట్లు కీలకంగా మారారు. దీంతో చైర్మన్ పీఠం కోసం నలుగురు స్వతంత్ర అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. ఇక మిగిలిన వార్డుల్లో గెలిచిన అభ్యర్థులను పార్టీలోకి చేర్చుకునేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు పోటాపోటీ పడుతున్నారు. ఈ క్రమంలోనే ఆలియాబాద్ మున్సిపాలిటీలో ఓ అభ్యర్థిని పలువురు వ్యక్తులు కారులో ఎక్కించుకుని తీసుకెళ్లారు. ఇప్పటివరకు వెలువడిన ఫలితాల్లో కాంగ్రెస్ 876 వార్డుల్లో గెలుపొందగా.. బీఆర్ఎస్ 462 వార్డుల్లో, బీజేపీ 138 వార్డుల్లో విజయం సాధించింది. ఇక గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీని ఫార్వర్డ్ బ్లాక్ కైవసం చేసుకుంది.

## హంగ్ మున్సిపాలిటీల్లో హార్స్ ట్రేడింగ్

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాలోని తిరుమలగిరి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని ఎల్లంపేట మున్సిపాలిటీలు ఉన్నాయి. ఇక అధికార కాంగ్రెస్ పార్టీ నేరేడు చర్ల, హుజూర్నగర్, హాలియా, కోదాడ, నందికొండ, చండూరు, భూత్పూర్, ధర్మపురి, భీంగల్, బిచ్కుంద, బాన్సువాడ, ఎల్లారెడ్డి, చొప్పదండి, సుల్తానాబాద్, మంథని, హుస్నాబాద్, మరిపెడ, డోర్నకల్, నారాయణఖేడ్, అశ్వారావుపేట, స్టేషన్ ఘన్పూర్, ఆందోలు-జోగిపేట, సదాశివపేట, హుజూరాబాద్, కొల్లాపూర్, మద్దూరు, పెబ్బేరు, స్టేషన్ఘన్పూర్, మధిర మున్సిపాలిటీల్లో గెలిచింది. కాగా అనూహ్య రీతిలో వడ్డేపల్లి మున్సిపాలిటీని ఫార్వర్డ్ బ్లాక్ గెలుచుకుంది. ఇక ఇతర పార్టీలు ఏ మున్సిపాలిటీలోనూ అధికారానికి దరిదాపుల్లో లేవు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఎల్లంపేట మున్సిపాలిటీని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. మున్సిపల్ పరిధిలోని 24 వార్డులకు గాను బీఆర్ఎస్ 12, కాంగ్రెస్ 8, బీజేపీ 4 స్థానాలను దక్కించుకుంది. బీఆర్ఎస్ కు చెందిన ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిలు విస్తృత ప్రచారం నిర్వహించి బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు అవిరాళంగా కృషి చేశారు.

## మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ హవా

(మొదటి పేజీ తరువాయి)

మాత్రం తప్పలేదు. కొత్తగూడెంలో 60 డివిజన్లకు గాను సీపీఐకి 22 స్థానాలు, కాంగ్రెస్కు 22 స్థానాలు దక్కాయి. మిగతా చోట బీఆర్ఎస్ 8, బీజేపీ, సీపీఎం చెరో స్థానం, స్వతంత్రులు ఆరు చోట్ల గెలిచారు. సీపీఐకి కేటీఆర్ అన్ కండిషనల్ ఆఫర్ ఇచ్చారు. బీజేపీ, కాంగ్రెస్ వైపు వెళ్లకుండా ఉంటే మద్దతిస్తామని.. మేయర్ సీటును కూడా సీపీఐకే ఆయన ఆఫర్ చేయడం విశేషం. బీఆర్ఎస్ ఆఫర్తో ఇప్పుడు బంతి సీపీఐ కోర్టులో ఉంది. నల్గొండ కార్పొరేషన్ను కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకుంది. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 48 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అదరగొట్టింది. కాంగ్రెస్ 35 స్థానాల్లో విజయం సాధించింది. బీఆర్ఎస్ 10 స్థానాలు, బీజేపీ 02, స్వతంత్రులు ఒక స్థానంలో విజయం సాధించారు. నిజామాబాద్ కార్పొరేషన్లో స్పష్టమైన మెజారిటీ దిశగా బీజేపీ ముందుకెళు తోంది. మొత్తం 60 డివిజన్లకు గాను 30కి పైగా స్థానాల్లో బీజేపీ ఆధిక్యం కనబర్చింది. ఇప్పటికే 12 డివిజన్లలలో బీజేపీ గెలిచింది. మహబూబ్ నగర్ కార్పొరేషన్ 30 డివిజన్లకు కౌంటింగ్ పూర్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ మహబూబ్ నగర్ కార్పొరేషన్లో ఆధిక్యం కనబర్చింది. కాంగ్రెస్ పార్టీ 14 డివిజన్లలో గెలిచింది. బీఆర్ఎస్ 8 స్థానాల్లో విజయం సాధించింది. బీజేపీ నాలుగు, ఎంఐఎం ఒక స్థానం కైవసం చేసుకున్నాయి. 31 నుంచి 60 డివిజన్లకు సంబంధించిన కౌంటింగ్ కొనసాగుతుంది.

## మున్సిపోల్స్‌లో భారీ విజయం

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల ఫలితాలపై చర్చ జరిగినట్లు సమాచారం. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంపై ప్రియాంక గాంధీ హర్షం వ్యక్తం చేసినట్లు సమాచారం. సీఎం రేవంత్ ను ప్రియాంక ప్రత్యేక్యంగా అభినందించినట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారు కాబట్టే.. కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం కట్టబెట్టారని ప్రియాంక గాంధీకి తెలియజేశారు సీఎం రేవంత్.

## ప్రజాభిమానమే విజయానికి కారణం

(మొదటి పేజీ తరువాయి)

శ్రమ ఫలితమని.. పార్టీ పట్ల వారికి ఉన్న అనంతమైన అభిమానానికి నిదర్శనమని కొనియాడారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. భుజాలు కాయలు కాసేలా పార్టీ జెండాను మోసి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లిన ప్రతి కార్యకర్తకు ఈ విజయం అంకితమని రేవంత్ అన్నారు. రాష్ట్రంలో రెండేళ్ల ప్రజాపాలన, పేద- మధ్య తరగతి ప్రజల సంక్షేమం, ప్రపంచ స్థాయి ప్రణాళికలు, కార్యాచరణతో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఈ తీర్పు ద్వారా తమ సంపూర్ణ ఆమోదం తెలిపారని అన్నారు. ఈ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందన్నారు రేవంత్. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం, పారదర్శక పాలనకు పునరంకితం అవుతామన్నారు.

## సంపాదకీయం

# రేవంత్‌ను బలోపేతం చేస్తున్న ఫలితాలు !

తెలంగాణ పట్టణ పోరులో ఊహించినట్లుగానే కాంగ్రెస్ అధిక్యం చాటుకుంది. తాజాగా అందిన ఫలితాలను బట్టి ఆ పార్టీ మెజార్టీ స్థానాలను కైవసం చేసుకోవడం ఖాయమైంది. వరుస ఎన్నికలతో తనకు తిరుగులేదని చాటుకుంది. మొన్నటి పంచాయితీ ఎన్నికలు, నేటి పట్టణ ఎన్నికలు, రెండు ఉప ఎన్నికల్లో గెలుపు ద్వారా సత్తా చాటింది. రేవంత్ నాయకత్వానికి ఇది బలమైన పునాదిగా నిలవనుంది. ఇకపోతే ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్న బిఆర్ఎస్ పార్టీ పట్ల ప్రజల్లో ఇంకా సానుకూలత వ్యక్తం కావడం లేదు. ప్రజల్లో వారు చేసిన అవినీతి తాలూకు మరకలు చెరిగి పోవడం లేదు. ప్రజలు ఇంకా వారిని నమ్మేస్థితికి రాలేదనే చెప్పాలి. బావాబామ్మర్దులు పోటాపోటీగా ప్రచారం చేసినా బిఆర్ఎస్ నావను గట్టెక్కించలేక పోయారు. వారు రెండో స్థానంతోనే సరిపెట్టుకోక తప్పడం లేదు. అలాగని కాంగ్రెస్‌కు పోటీ ఇచ్చే స్థాయిలో ఈ రెండో స్థానం లేదు. అందరూ అనుకున్నట్లుగానే కరీంనగర్, నిజామాబాద్ కార్పోరేషన్లలో బిజెపి ఆధిక్యం ప్రదర్శించింది. ఇది కేవలం కేంద్రమంత్రి బండి సంజయ్, ఎంపి ధర్మపురి అర్వింద్‌ల వ్యక్తిగత ప్రతిభ తప్ప మరోటి కాదు. బిజెపి ఊదరగొడుతున్నట్లుగా ప్రజల్లో ఆ పార్టీకి ఇంకా పెద్దగా అవకాశం రాలేదని తెలుసుకోవాలి. చిల్లర ఉపన్యాసాలు మాని తెలంగాణ పునర్నిర్మాణం కోసం ఏమైనా చేయాలన్న సంకల్పం ఆ పార్టీలో రావాలి. కేంద్రాన్ని ఒప్పించి ఓ నాలుగు అభివృద్ధి పనులను చేపడితే తప్ప బిజెపికి మనుగడ ఉండదు. ఇకపోతే అనూహ్య ఘటన ఒకటి చోటు చేసుకుంది. కుటుంబ పార్టీతో తెగదెంపులు చేసుకుని కొత్త పార్టీవైపు అడుగులు వేస్తున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అనూహ్యంగా దూసుకు వచ్చారు. ఓ అడుగు పడేలా చేశారు. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గుర్తుతో పోటీకి దిగుతున్నట్లు ప్రకటించి రంగంలోకి దూకారు. ఆమె ప్రయత్నం ఫలించింది. గద్వాల జిల్లా వడ్డేపల్లిలో ఏకంగా పాగా వేశారు. ఇది ఆమె రాజకీయ పార్టీ ప్రయత్నాలకు పెద్ద విజయంగానే చూడాలి. ఇక రాజకీయాల విషయానికి వస్తే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదని నిరూపితం అవుతోంది. రేవంత్ రెడ్డి నాయకత్వంలో పార్టీ మనుగడ సాగించడంమే కాదు పటిష్టం అవుతోంది. పంచాయితీ ఎన్నికల్లో సత్తా చాటిన కాంగ్రెస్ ఇప్పుడు నగర, పట్టణ ఓటర్లలోనూ తన పట్టు నిలుపుకుంది. 2023 అసెంబ్లీ ఎన్నికలతో మొదలైన కాంగ్రెస్ విజయ పరంపర లోక్‌సభ ఎన్నికలు, రెండు అసెంబ్లీ స్థానాల ఉప ఎన్నికలు, సర్పంచ్ ఎన్నికల్లో విజయాల వరకు సాగింది. తాజాగా మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు జరిగిన ఎన్నికల్లోనూ అదేజోరు కొనసాగించింది. రాష్ట్రవ్యాప్తంగా 7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు బుధవారం జరిగిన పోలింగ్ తరవాత శుక్రవారం చేపట్టిన కౌంటింగ్‌లో కాంగ్రెస్ ఆధిక్యం కొనసాగింపు స్పష్టంగా కనిపించింది. కరీంనగర్, నల్లగొండ, నిజాబాద్, పాలమూరు, ఉమ్మడి వరంగల్, మెదక్ జల్లాల్లోనూ దాదాపు ఎక్కువ పట్టణాల్లో విజయం కైవసం చేసుకుంది. కాంగ్రెస్ తరపున అన్నీ తానై ఎన్నికల ప్రక్రియకు నేతృత్వం వహించిన సీఎం రేవంత్‌రెడ్డి పార్టీలో మరింత బలపడే అవకాశం ఉంది. మున్సిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీయే ఆధిక్యతను కొనసాగించడం ద్వారా రేపటి మండల, జడ్పీల్లోనూ పట్టును కొనసాగిస్తుందన్న భరోసా ఏర్పడింది. నగరాలు, పట్టణాల్లోని ఓటరు ఆలోచన భిన్నంగా ఉంటుందనే విషయం గుర్తించిన సిఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా అభివృద్దిని తెరపైకి తెచ్చారు. మోడీకి గల్లీకి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పాపాలను ఎండగట్టారు. ఇవన్నీ కూడా ఇంకా ప్రజల మదిలో చెదిరిపోలేదని తెలుసుకునే ఆయన ఈ తరహా ప్రచారంలో దూసుకు పోవడం కలిసివచ్చింది. కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లోనూ కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం అన్నది ప్రజలు కూడా గుర్తించారు. ఎందుకంటే అధికార పార్టీ అండవుంటే తప్ప అభివృద్ధి సాధ్యం కాదు. అందుకే ప్రజలు కూడా అధికార కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టారని అనుకోవాలి. నగర, పట్టణ ప్రాంతాల్లో పౌర సమస్యల్ని ప్రధానంగా చర్చకు తెచ్చి వారిని లోచించేలా కాంగ్రెస్ నేతలు పనిచేశారు. ప్రధాన ప్రతిపక్షంగా బిఆర్ఎస్ పదేళ్ల పాటు తెలంగాణను ఏలింది. ఈ పదేళ్లలో అప్పుల చేసిందే తప్ప అభివృద్ధి చేయలేదు. ఆస్తులు పెంచుకుందే తప్ప ప్రజలను ఆదుకోలేదు. లక్షల కోట్లు ఆస్తులు కూడబెట్టారని గ్రామస్థాయి వరకు ప్రజల్లో ఇంకా చర్చ సాగుతోంది. కాలికి చెప్పుల్లేని బిఆర్ఎస్ నేతలు బెంజ్ కారుల్లో తిరుగుతుంటే ప్రజలకు మండడం ఖాయం. అందుకే అసెంబ్లీ ఎన్నికలు మొదలు అన్ని ఎన్నికల్లోనూ వాతలు పెడుతూ వచ్చారు. పెద్దాయన ఇల్లు కదలలేని స్థితలో ఉన్నారు. అది కూడా పార్టీకి మైనస్‌గా మారింది. మున్సిపల్ ఎన్నికల్లో బిజీ ఉన్నానంటూ టెలిఫోన్ టాపింగ్' విచారణకు వ్యవధి కోరిన పార్టీ అధినేత కేసీఆర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంపై దృష్టిపెట్టలేక పోయారు. అయితే అందుకు భిన్నంగా రేవంత్ రెడ్డి నిరంతరం ఎన్నికల్లో గెలుపుపైనే దృష్టి సారించారు. అమెరికాలో ఉన్నా, దిశా నిర్దేశం చేశారు. రేవంత్‌రెడ్డి అన్నీ తానై ఎన్నికల బరువు బాధ్యత తీసుకున్నారు. స్వయంగా పలు జిల్లాలు పర్యటిస్తూ ఎన్నికల ప్రత్యక్ష-పరోక్ష ప్రచారంలో పాల్గొన్నారు. వనరుల్ని సమకూర్చారు. గెలుపు మంత్రం జపిస్తూ మంత్రుల్ని పురమా యించారు. మంత్రులకు లోక్‌సభ నియోజకవర్గాల వారిగా బాధ్యతలు అప్పగించి బాధ్యతలు అప్పగించారు. మంత్రులు తమకు అప్పగించిన బాధ్యతల్లో తలమునకలై ఉండేలా నిరంతరం పర్యవేక్షించారు. అటు బిజెపిని, ఇటు బిఆర్ఎస్‌ను ఏక కాలంలో విమర్శలు చేస్తూ ప్రజల్లో చర్చ సాగేలా చేయడంలో రేవంత్ విజయం సాధించారు. అదే ఇప్పుడు పుర ఎన్నికల్లో విజయానికి బాటలు వేసింది. అయితే ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ అక్కడక్కడా కొన్నచోట్ల విజయం సాధించినా, గట్టి పోటీ ఇవ్వలేకపోయింది. అందుకేనేమో ఆ పార్టీ ఎన్నికల తెల్లారే కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడిందని పిల్లి శాపనార్థాలు చేసింది. ఇక తమదే అధికారం అంటూ హుంకరిస్తున్న బీజేపీ ఆశించిన స్థాయి ప్రజా మద్దతును కూడగట్టలేకపోయింది. మొత్తంగా కాంగ్రెస్ తనకు తిరుగులేదని నిరూపించింది.

# మాణిక్యమ్మ గూడ గ్రామం నుండి BRS పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి పలువురు చేరికలు



**ప్రజాదర్బార్, మహేశ్వరం, ఫిబ్రవరి 13**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మున్సి'పల్స్" హస్తం వైపేఅని కిచెన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాల అభివృద్ధి- సంక్షేమం కాంగ్రెస్‌కు రెండు కళ్లుఅనిఆయన కొనియాడారు ప్రభుత్వం చేస్తున్న సంక్షేమపథకాలకు ఆకార్షితులై. కాంగ్రెస్ తోనేఅభివృద్ధి సాధ్యమని. మాణిక్యమ్మగూడ నుంచి పలువురు. దీ=వా. పార్టీ నుండి కాంగ్రెస్. పార్టీలో చేరడం జరిగింది వీుజ/గ్రుజ ఎన్నికలకు సిద్ధం కావాలిఅని. కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్. కిచెన్న వాక్యానిచ్చారు మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులే విజయం సాధించనున్నారని మరోసారి స్పష్టం చేశారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాళ మహేశ్వరం మండలం మాణిక్యమ్మగూడ నుంచి పలువురు బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు, నాయకురాళ్లు... KLR సమక్షంలో కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. మాణిక్యమ్మగూడ కంటెస్టేడ్ సర్పంచ్ రమ్య, సీనియర్ లీడర్ దాస్, లోకేష్ రెడ్డి

### KLR వారికీ కండువా కప్పీ పలువురి నాయకులను సదానంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు

ఆధ్వర్యంలో బీజేపీ, బీఆర్ఎస్ నుంచి పలువురు గ్రామస్తులు కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా కిచ్చెన్న మాట్లాడుతూ.. ఈ పురపోరు ఫలితాల్లో బీజేపీ అడ్రస్ గల్లంతు కానుందని జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ మునిగిపోయే నావ లాంటిదన్నారు. త్వరలో తెలుతుంది అన్నారు త్వరలో జరగనున్న MPTC/ ZPTC ఎన్నికల్లో మహేశ్వరం, కందుకూరు మండలాల్లో హస్తం పార్టీ తిరుగులేని హవా కొనసాగించనుందని కిచ్చెన్నగారు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో అభివృద్ధి- సంక్షేమం జోడు గుర్రాల్లా పరుగులు పెడుతున్నాయని అందుకే తెలంగాణ ప్రజానీకం కాంగ్రెస్ పార్టీ వైపు ఉందన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి నిరా జనాలు పలుకుతున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు దావిద్, ఎర్ర పెంటయ్య, మల్లేష్ సహా నియోజకవర్గ నేతలు. పార్టీ నాయకులు. నాయకురాళ్లు. పాల్గొన్నారు.



# సికింద్రాబాద్ నుంచి సప్త జ్యోతిర్లింగ దర్శనంకు ప్రత్యేక రైలు



**కొత్తూరు, ఫిబ్రవరి 13 (ప్రజా దర్బార్):**

సికింద్రాబాద్ నుంచి సప్త జ్యోతిర్లింగ దర్శనం పేరుతో ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ మరో టూర్ ప్యాకేజీని ప్రకటించింది. మహాకాళేశ్వరం- ఓంకారేశ్వరం- త్రయంబకేశ్వరం వంటి సప్త జ్యోతిర్లింగ పుణ్య క్షేత్రాలు ఈ ప్యాకేజీలో ఉన్నాయి. భారత్ గౌరవ్ ఎక్స్ప్రెస్ ద్వారా ఆయా పుణ్యక్షేత్రాలను భక్తులు దర్శించుకోవచ్చు. 10 రాత్రులు,11 పగళ్లు సాగే యాత్రా స్పెషల్ ఇది.ఏప్రిల్ 14వ తేదీన సికింద్రాబాద్ నుంచి ఈ భారత్ గౌరవ్ ఎక్స్ప్రెస్ బయలుదేరి వెళ్తుంది. మొత్తం 702 సీట్లు అందుబాటులో ఉంటాయి. ఇందులో స్లీపర్, 160, 3ఏసీ- 490, 2ఏసీ- 52,సికింద్రాబాద్ నుంచి బయలుదేరే ఈ ఎక్స్ప్రెస్ కు కామారెడ్డి, నిజామాబాద్, ధర్మాబాద్, ముద్ఖేడ్,



హుజూర్ సాహిబ్ నాందెడ్, పూర్ణ జంక్షన్ స్టేషన్లల్లో హాల్ట్ సౌకర్యం ఉంది. ఆయా స్టేషన్లల్లో ప్రయాణికులు బోర్డింగ్,డీబోర్డింగ్ అవ్వొచ్చు.తొలుత ఉజ్జయినీలో వెలిసిన మహాకాళేశ్వరం, ఓంకారేశ్వరం జ్యోతిర్లింగ ఆలయాలను దర్శించుకోవచ్చు. అక్కడ ప్రత్యేక పూజలు చేయవచ్చు. అనంతరం గుజరాత్ లోని ద్వారకాకు బయలుదేరి వెళ్తుంది. అక్కడ నాగేశ్వరం జ్యోతిర్లింగ క్షేత్రాన్ని దర్శించుకునే వెసలుబాటు ఉంది. అక్కడి నుంచి సోమనాథ్ వెళ్తుంది. అక్కడ జ్యోతిర్లింగాల్లో ఒకటైన సోమనాథేశ్వరుడిని యాత్రీకులు సేవించుకోవచ్చు.తర్వాత మహారాష్ట్రలోని పుణేకు చేరుకుంటుంది భారత్ గౌరవ్ ఎక్స్ ప్రెస్. అక్కడ భీమశంకరం ఆలయదర్శనం ఉంటుంది. ఆ తర్వాత గమ్యస్థానం.నాసిక్ సమీపంలో పశ్చిమ కనుమల్లో వెలిసిన ప్రఖ్యాత త్రయంబకేశ్వరాన్ని భక్తులు దర్శించుకుంటారు. ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు. ఈ ఐఆర్సీటీసీ ఈ టూర్ ద్వారా దీని తర్వాత నేరుగా ఔరంగాబాద్ వెళ్లి ఘృష్ణేశ్వరుడిని దర్శిస్తారు. దీంతో ఈ యాత్ర పూర్తవుతుంది. ఔరంగాబాద్ నుంచి తిరిగి సికింద్రాబాద్ కు చేరుకుంటుంది భారత్ గౌరవ్ ఎక్స్ప్రెస్. ఈ ప్యాకేజీ కోసం ఒక్కొక్కరు చెల్లించాల్సిన ఛార్జీ మొత్తం 17,600 రూపాయలు. ఇది ఎకానమీ అంటే స్లీపర్ క్లాస్. ఇందులో పిల్లలు అంటే 5 నుంచి 11 సంవత్సరాల్లోపు వారికి 16,300 రూపాయల ఛార్జీని నిర్ధారించారు. స్టాండర్డ్ కేటగిరీ (3ఏసీ)లో పెద్దలకు 26,700, పిల్లలకు 25,200 రూపాయలు, కంఫర్ట్ కేటగిరీ (2ఏసీ)లో పెద్దలకు 34,600, పిల్లలకు 32,800 రూపాయలను చెల్లించాల్సి ఉంటుంది. ప్యాకేజీలో రైలు టికెట్లు, రోడ్డు రవాణా, హోటల్ వసతి, భోజనం, ఇన్సూరెన్స్ వంటివి ఉంటాయి.

# వృత్తి పెయింటర్ అయినా సేవ చేయడంలో ఘనుడు అమీర్ అలీ

### పెయింటర్ చేతుల్లో పరిమళించిన మానవత్వం

### పెయింటింగ్ పనులతో జీవనం నిరాశ్రయులకు ఆశగా మారిన అమీర్ అలీ సేవా ప్రయాణం




**హాలియా,నాగార్జునసాగర్ (ప్రతినిధి) ఫిబ్రవరి 11(ప్రజాదర్బార్):-**

నల్గొండ జిల్లా అనుముల మండలం మధారిగూడెం గ్రామానికి చెందిన జానిమియ మహిముద దంపతుల కుటుంబం పేదరికానికి మరో పేరు. ముగ్గురు ఆడపిల్లలు, ఇద్దరు మగపిల్లలు, ఐదుగురు పిల్లల బాధ్యత. రోజువారీ జీవనమే పోరాటంగా మారిన ఆ ఇంట్లో, భవిష్యత్తు అన్నది ఒక ప్రశ్నార్థకమే. ముఖ్యంగా ముగ్గురు ఆడపిల్లల పెళ్లిళ్లు ఎలా చేయాలి. సొంత ఇంటి కల ఎప్పుడైనా నెరవేరుతుందా.. అనే ఆలోచనలు తల్లిదండ్రుల మనసును నిత్యం వేధించేవి. ఆ కష్టాలన్నిటిని కళ్లారా చూస్తూ పెరిగినవాడే అమీర్ అలీ.హాలియాలోని ఆదర్శ విద్య మందిర్‌లో ఐదో తరగతి వరకు చదివిన అమీర్ అలీకి, ఆ తర్వాత చదువు ఒక కలగానే మిగిలిపోయింది. కుటుంబ ఆర్థిక పరిస్థితులు పాఠశాల గడప దాటే అవకాశాన్ని ఇవ్వలేదు. చిన్న వయసులోనే చదువు మానేసి, జీవన పోరాటంలోకి దిగాల్సి వచ్చింది.

ఆకలి విలువ, కష్టపు గౌరవం ఇవన్నీ అతడికి పుస్తకాల ద్వారా కాదు, జీవితమే నేర్పించింది. చదువు ఆగిపోయినా జీవితం మాత్రం ఆగలేదు.అమీర్ అలీ పేరు లోనే అమీర్ ఉంది.అమీర్ అంటే ధనవంతుడు అమీర్ అలీ వద్ద ధనం లేదు అంతకు మించి సేవ గుణం దాగివుంది. దురలవాట్లకు దూరంగా, తన సోదరుడితో కలిసి హౌస్ పెయింటింగ్ పనిని నేర్చుకున్నాడు. రోజువారీ కూలీ పనితో జీవనం



సాగించినా, ఆ చేతుల్లో కేవలం బ్రష్ మాత్రమే కాదు, మానవత్వం కూడా పెరిగింది. వివాహా నంతరం మిర్యాలగూడలో స్థిరపడిన అమీర్ అలీ, తన కష్టార్జిత కూలిలోంచి కొంత భాగాన్ని సమాజానికి అంకితం చేయడం ప్రారంభించాడు.

బస్టాండ్ ఆవరణల్లో, షటర్ల ముందు, రోడ్ల పక్కన చలిలో వణికుతూ పడుకున్న వృద్ధులు, నిరాశ్రయులు, యాచకులు, వీరే అతని సేవా ప్రపంచం.

చలికాలంలో దుప్పట్లు ఆకలితో ఉన్నవారికి ఒక పూట భోజనం ఆ సేవలో పొందిన ఆత్మసంతృప్తే అతని నిజమైన సంపదగా మారింది. అతని సేవా కార్యక్రమాలను గమనించిన సేవాసంస్థలు, అతన్ని తమతో కలిపాయి. హెల్పింగ్ హ్యాండ్ సంస్థ ద్వారా, అలాగే తరువాత జనయేత్రీ ఫౌండేషన్‌లో కార్యదర్శిగా పనిచేస్తూ, సేవ అంటే మాటల్లో కాదు కార్యరూపంలో ఎలా ఉండాలో చూపించాడు.

అనుభవం పెరిగింది ఆలోచనలు స్పష్టమయ్యాయి. తన సేవా దృక్పథానికి స్వంత రూపమిచ్చేలా అమీర్ అలీ ఫౌండేషన్‌ను స్థాపించాడు. తనలాంటి మనసున్న మిత్రులు, శ్రేయోభిలాషుల సహకారంతో ఈ ఫౌండేషన్ ద్వారా ఇప్పటివరకు వందకు పైగా సేవా కార్యక్రమాలు నిర్వహించాడు. అతని సేవల్లో కొన్ని ఆనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు నెల రోజుల నిత్యావసర సరుకుల పంపిణీ. చలికాలంలో బస్టాండ్‌లు, రోడ్ల పక్కన ఉన్న వృద్ధులకు దుప్పట్లు, భోజనం, అత్యవసర పరిస్థితుల్లో రక్తదాన ఏర్పాట్లు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోట్‌బుక్స్, బ్యాగులు పంపిణీ సమాజం మనకేమిచ్చింది? అనే ప్రశ్నకంటే, సమాజానికి మనం ఏమిచ్చాం? అనే ప్రశ్నే నా జీవితానికి దారి చూపింది అంటాడు అమీర్ అలీ. డిగ్రీలు లేని ఈ పెయింటర్ పదవులు లేని ఈ కూలీ మానవత్వంలో మాత్రం ఉన్నత శిఖరాలను అధిరోహించాడు. అమీర్ అలీ కథ ఒకటే చెబుతోంది. సేవ చేయడానికి సంపద అవసరం లేదు.. పదవులు అవసరం లేదు.. మనసుంటే చాలు.. కష్టాల మధ్య పుట్టిన మానవత్వమే ఈ సమాజానికి నిజమైన ఆశ అని అమీర్ అలీ జీవితం సాక్ష్యంగా నిలుస్తోంది.

MIRAE ASSET
Mutual Fund

మ్యూచువల్ ఫండ్ గురించి అంతర్దృష్టిని అందించడానికి, పెట్టుబడిదారులలో ఆర్థిక మార్కెట్ గురించి అవగాహన కల్పించడానికి మరియు అవగాహన కల్పించడానికి, మిరే అసెట్ మ్యూచువల్ ఫండ్ దేశవ్యాప్తంగా వివిధ ప్రదేశాలలో అనేక కార్యక్రమాలు మరియు కార్యకలాపాలను నిర్వహిస్తుంది మరియు పెట్టుబడిదారుల అవగాహన కార్యక్రమాలు (IAP\T) / సెమినార్లు, ప్రింట్ మీడియాలో (వార్తాపత్రికలు, మ్యాగజైన్‌లు మొదలైనవి) పెట్టుబడిదారుల అవగాహనపై కంటెంట్‌లు మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో (టీవీలు, రేడియోలు మొదలైనవి) మ్యూచువల్ ఫండ్‌లపై కార్యక్రమాలు నిర్వహించడం వంటి అనేక విధాలుగా నిర్వహిస్తుంది.
ఈ విషయంలో, రాబోయే IAP యొక్క షెడ్యూల్‌ను దయచేసి క్రింద చూడండి:

| తేదీ | సమయం | చిరునామా |
|---|---|---|
| ఫిబ్రవరి 17, 2026 | 6:30 PM. | 3వ అంతస్తు, సెంట్రల్ ఫిట్‌నెస్ స్టేషన్, దస్పల్లా హైదరాబాద్, రోడ్ నం. 37, CBI కాలనీ, జూబ్లీ హిల్స్, హైదరాబాద్, తెలంగాణ - 500033. |

MIRAE అసెట్ మ్యూచువల్ ఫండ్ (పెట్టుబడి నిర్వాహకుడు: మీఅత్మువ అసెట్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్. CIN - U65990MH2019PTC324625)
రిజిస్టర్డ్ & కార్పొరేట్ ఆఫీస్: 606, 6వ అంతస్తు, విండ్సర్ బిల్డింగ్, ఆఫ్ జూ రోడ్, కలినా, శాంటాక్రూజ్ (జు), ముంబై-400098.18002090777(టోల్ ఫ్రీ),customercare@miraeasset.comwww.miraeassetmf.co.in
మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు మార్కెట్ రిస్క్‌లకు లోబడి ఉంటాయి, స్కీమ్ సంబంధిత అన్ని పత్రాలను జాగ్రత్తగా చదవండి.

# మర్రిగూడలో యూరియా కొరత స్లాట్ బుకింగ్ కోసం వచ్చిన రైతులకు నిరాశ



**మర్రిగూడ, ఫిబ్రవరి 13 ప్రజాదర్బార్ :**

మర్రిగూడ మండల కేంద్రంలో యూరియా ఎరువు కొరత రైతులను తీవ్రంగా కలవరపెడుతోంది. పంటలు పెరుగుదల అత్యంత కీలక దశలో ఉన్నప్పటికీ సమయానికి యూరియా అందకపోవడం వల్ల రైతులు ఆందోళనలో ఉన్నారు. సీజన్ మధ్యలో సరఫరా లోపం ఏర్పడడం వ్యవసాయ వ్యవస్థపై ప్రశ్నలు రేకెత్తిస్తోంది.యూరియా కోసం స్లాట్ బుకింగ్ చేసుకోవడానికి కేంద్రానికి వచ్చిన పలువురు రైతులను "ఐడి రాలేదు, రేపు రండి" అంటూ అధికారులు వెనక్కి పంపినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.తెల్లవారుజామునే కేంద్రానికి చేరుకుని గంటల తరబడి వేచి చూసినా బుకింగ్ ప్రక్రియ ప్రారంభం కాకపోవడంతో రైతులు నిరాశతో వెనుదిరిగారు."ఇప్పుడే ఎరువు వేయాల్సిన సమయం.ఒక రోజు ఆలస్యం అయినా పంట దిగుబడిపై ప్రభావం పడుతుంది. మేము రోజూ తిరగలేము, ఖర్చులు పెరుగుతున్నాయి" అంటూ రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి సాగు చేస్తున్న రైతులకు ఇలాంటి పరిస్థితులు మరింత భారంగా మారుతున్నాయని వారు పేర్కొన్నారు.ఈ విషయమై వ్యవసాయ అధికారి (ఏఓ)ను సంప్రదించగా, "సరఫరా సంబంధిత ఐడి ఈరోజు వచ్చింది.రేపటినుంచి స్లాట్ బుకింగ్ ప్రారంభిస్తాం. సమస్య తాత్కాలికమే" అని తెలిపారు.అయితే పంటల సీజన్ నడుమ ఇలాంటి సమస్యలు తలెత్తడం పట్ల రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. యూరియా సరఫరాను వెంటనే సాధారణ స్థితికి తీసుకువచ్చి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

ఆంధ్ర ప్రదేశ్ టన్నరీస్ లిమిటెడ్
రిజిస్ట్రీ ఆఫీస్: లెదర్ కాంప్లెక్స్ ఏరియా, నెల్లిమెర్ల, విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్ 535217
CIN: L19110AP1974PLC001711,ఇమెయిల్: csaptl12@gmail.com,
టెల్ నెం. 022-24934923 ఫ్యాక్స్ నెం. 022-24934924 వెబ్‌సైట్: www.aptl.net.in
31-12-2025తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల ప్రకటన యొక్క సారాంశం

స్వతంత్ర ఫలితాలు (EPS మినహాయించి రూ. లక్షల్లో)

| (సీ.నం.) వివరాలు | త్రైమాసికం ముగిసింది | | | సంవత్సరం నుండి నేటి వరకు | | సంవత్సరం ముగిసింది |
|---|---|---|---|---|---|---|
| | 31-12-25 (ఆడిట్ చేయబడలేదు) | 30-9-25 (ఆడిట్ చేయబడలేదు) | 31-12 -24 (ఆడిట్ చేయబడలేదు) | 31-12-25 (ఆడిట్ చేయబడలేదు) | 31-12 -24 (ఆడిట్ చేయబడలేదు) | 31-03 -25 (ఆడిట్ చేయబడింది) |
| 1. కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం (నికరం) | 1.00 | 0.00 | 0.50 | 5.52 | 1.50 | 1.50 |
| 2 . పన్ను తర్వాత కాలానికి నికర లాభం/ (నష్టం) (అసాధారణ మరియు/లేదా అసాధారణ అంశాల తర్వాత) | (5.37) | (2.94) | (2.48) | (9.66) | (14.64) | (27.29) |
| 3 . ఈ కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం శిఆ కాలానికి లాభం/ (నష్టం) (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత)రి | (5.37) | (2.94) | (2.48) | (9.66) | (14.64) | (27.29) |
| 4 . చెల్లించిన ఈక్విటీ షేర్ మూలధనం-(ఒక్కొక్కటి రూ. 10/- ముఖ విలువ) | 220.84 | 220.84 | 220.84 | 220.84 | 220.84 | 220.84 |
| 5. మునుపటి సంవత్సరం ఆడిట్ చేయబడిన బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధంగా నిల్వలు (పునఃమూల్యాంకన రిజర్వ్ మినహా) | (1515.33) | (1515.96) | (1493.02) | (1515.33) | (1493.02) | (1505.67) |
| 6. ప్రతి షేరుకు ఆదాయాలు (ఒక్కొక్కటి రూ. 10/-) (కొనసాగింపు మరియు నిలిపివేయబడిన కార్యకలాపాల కోసం) | | | | | | |
| (ఎ) ప్రాథమిక | (0.24) | (0.13) | (0.11) | (0.44) | (0.66) | (1.24) |
| (బి) పలుచన చేయబడింది | | | | | | |

గమనిక:
1 పైన పేర్కొన్న ఫలితాన్ని ఆడిట్ కమిటీ సమీక్షించి, ఫిబ్రవరి 13, 2026న జరిగిన సమావేశంలో డైరెక్టర్ల బోర్డు ఆమోదించింది.
2 పైన పేర్కొన్నది SEBI (లిస్టింగ్ మరియు ఇతర బహిర్గత అవసరాలు) నిబంధనలు, 2015 యొక్క నిబంధన 33 ప్రకారం స్టాక్ ఎక్స్ఛేంజ్‌లకు దాఖలు చేసిన త్రైమాసికం యొక్క వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం. త్రైమాసికం యొక్క పూర్తి ఫార్మాట్ స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్‌లలో అందుబాటులో ఉంది. (www.bseindia.com)

బోర్డు ఆదేశం ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ టానరీస్ లిమిటెడ్
ఎస్‌డి/-నరసింహా రెడ్డి అక్కినేని
హోల్-టైమ్ డైరెక్టర్ మరియు జఖీూ
DIN నం. 09435476

స్థలం: ముంబై
తేదీ: ఫిబ్రవరి 13, 2026

# ఉచిత కంటి మరియు దంత వైద్య శిబిరం




**యాదాద్రి(తుర్కపల్లి) ఫిబ్రవరి 13 (ప్రజాదర్బార్)**
తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం కరుణ డెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం, ఎంఎస్ రెడ్డి కంటి హాస్పిటల్స్ లైన్స్ క్లబ్ ఆఫ్ మీర్పేట్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల విద్యార్థులకు 140 మంది విద్యార్థులకు దంత, కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తునికి లక్ష్మి రామ్ రెడ్డి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు బండారి సత్యం లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో కరుణ డెంటల్ హాస్పిటల్ డాక్టర్ అంబటి సునీత కరుణాసాగర్ ,సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య, ఉప సర్పంచ్ తాటికొండ నరసింహులు యాదవ్, ఉపాధ్యాయులు గీత ,శ్రీనివాస్, జరీనా భాను బేగం, బిక్కం సాహెబ్, కచ్చి గళ్ళ మల్లయ్య, వసంత, సిహెచ్ విజయ్ కుమార్, కంటి ఆస్పత్రి సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


**దక్షిణ మధ్య రైల్వే**
మమ్మల్ని అనుసరించండి @SCRailwayIndia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల యొక్క వివరాలను మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

**ఇ-టెండరు నెం. ఇఎల్ఎస్-బిజడ్ఎ-ఇటిఎన్-20-2025-26, తేది:11.02.2026** PUB/1932
భారత రాష్ట్రపతి తరఫున మరియు కొరకు దిగువ సంతకందారుచే దిగువ పని కొరకు **05.03.2026న 15.00 గం.ల** వరకు ఇ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.
**టెండరు నెం.:** బి/ఇ.221/టిఆర్ఎస్/ఆర్‌సి/569 ఇ-టెండరు నెం. ఇఎల్ఎస్-బిజడ్ఎ-ఇటిఎన్-20-2025-26, తేది: 11.02.2026 **పని పేరు:** ఇఎల్ఎస్/బిజడ్ఎ - హిటాచి టిఎంహెచ్ఎస్15250ఎ యొక్క విద్యుత్ మరమ్మతులు. **పూర్తి చేయు కాలం:** 24 నెలలు (రెండు సంవత్సరాలు) **టెండరు విలువ** (₹): 54,35,306.09, **ఇఎండి**(₹): 1,08,700/-, **టెండరు డాక్యుమెంట్ ధర**(₹): 0/-, **టెండరు ముగింపు తేదీ & సమయం:** 05.03.2026న 15.00 గం.లకు.
1) టెండరు షరతులు / పూర్తిగా పనిపేరు, పై పనుల కొరకు ఇదే స్వభావం, అర్హతా ప్రాతిపదిక మొదలగు వంటి ఇతర వివరాలు "www.ireps.gov.in" వద్ద వెబ్‌సైట్‌లో ప్రచురించబడిన టెండరు డాక్యుమెంట్లలో లభిస్తాయి.
2. ఏదేని టెండరు కొరకు ఏవేని మార్పులు/ సవరణ గమనించుటకు టెండరు ముగింపు తేదీకి ముందు వెబ్‌సైట్ "www.ireps.gov.in" దర్శించ వలసిందిగా భావి టెండరుదారులకు సలహా ఇవ్వబడుచున్నది.
3. సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, ట్రాక్షన్ రోలింగ్ స్టాక్, ఎలక్ట్రిక్ లోకో షెడ్, విజయవాడ వారి కార్యాలయములో ఉన్న నోటీసు బోర్డులో కూడా ఉంచబడిన టెండరు ప్రకటన చూడగలరు.
4. ఎలాంటి కారణం చూపకుండా టెండరు రద్దు చేయు హక్కు రైల్వేకు కలదు.
**సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (టిఆర్ఎస్) ఎలక్ట్రిక్ లోకో షెడ్, విజయవాడ**

**ఇ-టెండరు నెం. ఇఎల్ఎస్-బిజడ్ఎ-ఇటిఎన్-21-2025-26, తేది:11.02.2026** PUB/1933
భారత రాష్ట్రపతి తరఫున మరియు కొరకు దిగువ సంతకందారుచే దిగువ పని కొరకు **05.03.2026న 15.00 గం.ల** వరకు ఇ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.
**టెండరు నెం.:** బి/ఇ.221/టిఆర్ఎస్/ఆర్‌సి/570 ఇ-టెండరు నెం. ఇఎల్ఎస్-బిజడ్ఎ-ఇటిఎన్-21-2025-26, తేది: 11.02.2026 **పని పేరు:** ఇఎల్ఎస్/బిజడ్ఎ - హిటాచి టిఎం స్టార్టర్స్ యొక్క యాంత్రిక పునరుద్ధరణ (హెచ్ఎస్15250ఎ రకం). **పూర్తి చేయు కాలం:** 24 నెలలు (రెండు సంవత్సరాలు) **టెండరు విలువ** (₹): 69,60,080/-, **ఇఎండి**(₹): 1,39,200/-, **టెండరు డాక్యుమెంట్ ధర**(₹): 0/-, **టెండరు ముగింపు తేదీ & సమయం:** 05.03.2026న 15.00 గం.లకు.
1) టెండరు షరతులు / పూర్తిగా పనిపేరు, పై పనుల కొరకు ఇదే స్వభావం, అర్హతా ప్రాతిపదిక మొదలగు వంటి ఇతర వివరాలు "www.ireps.gov.in" వద్ద వెబ్‌సైట్‌లో ప్రచురించబడిన టెండరు డాక్యుమెంట్లలో లభిస్తాయి.
2. ఏదేని టెండరు కొరకు ఏవేని మార్పులు/ సవరణ గమనించుటకు టెండరు ముగింపు తేదీకి ముందు వెబ్‌సైట్ "www.ireps.gov.in" దర్శించ వలసిందిగా భావి టెండరుదారులకు సలహా ఇవ్వబడుచున్నది.
3. సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, ట్రాక్షన్ రోలింగ్ స్టాక్, ఎలక్ట్రిక్ లోకో షెడ్, విజయవాడ వారి కార్యాలయములో ఉన్న నోటీసు బోర్డులో కూడా ఉంచబడిన టెండరు ప్రకటన చూడగలరు.
4. ఎలాంటి కారణం చూపకుండా టెండరు రద్దు చేయు హక్కు రైల్వేకు కలదు.
**సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (టిఆర్ఎస్) ఎలక్ట్రిక్ లోకో షెడ్, విజయవాడ**

**టెండరు ప్రకటన** PUB/1936
భారత రాష్ట్రపతి తరఫున మరియు కొరకు సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్, సికింద్రాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు టెండర్ల యొక్క ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా దిగువ పనుల కొరకు బహిరంగ టెండర్లు ఆహ్వానిస్తున్నారు.
**1 టెండరు నెం. & తేది:** సి_ఎస్‌జి_36_591 తేది: 10.02.2026, ముగింపు తేది: 04.03.2026. **పని పేరు:** 1) ఇనుప ఖనిజం సైడింగ్ యొక్క దృష్ట్యా సిర్పూర్ టౌన్ స్టేషన్ వద్ద, బల్లాస్ట్ సైడింగ్స్ యొక్క రెండు నెంబర్లు మరియు యార్డు రీమోడలింగ్. ప్రతిపాదిత యార్డు ఆధునీకరణ యొక్క ఎస్ & టి ఏర్పాట్లు. ఐఆర్‌పిఎస్ఎం నెం. 11.05.16.25.3.54.015 ఆఫ్ 2025.26. 2) కెజడ్జె-బిపిక్యూ సెక్షన్ షంటింగ్ నెక్‌లో రాఘవాపురం (ఆర్‌జిపిఎం) స్టేషన్ యొక్క విస్తరణకు సంబంధించి ఎస్&టి ఏర్పాట్లు. (ఐఆర్‌పిఎస్ఎం 11.05.16.25. 3.54.001). **సుమారు విలువ (₹):** 4,79,77,342.18 **బిడ్ సెక్యూరిటీ ఇఎండి (₹):** 3,89,900/-.
తదుపరి వివరాల కొరకు వెబ్‌సైట్ www.ireps.gov.in దర్శించండి.
**సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్, కో-ఆర్డ్/సికింద్రాబాద్**

**టెండరు ప్రకటన నెం.:జి/ఇ.29/టిఆర్./టెండరు ప్రకటన/52/2025-26, తేది: 12.02.2026** PUB/1934
భారత రాష్ట్రపతి తరఫున మరియు కొరకు వ్యవహరిస్తున్న **సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ / ట్రాక్షన్ / గుంతకల్** వారు దిగువ పనుల కొరకు ఇ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.
**టెండరు నెం.:** జిటిఎల్ - టిఆర్‌డి - 29 - ఇటిఎన్ - 83 - 2025-26, **పని పేరు :** **ఎస్‌డబ్ల్యు I:-** గుంతకల్ డివిజన్ - హెచ్ఎక్స్-కెఎస్ఎల్‌పి సెక్షన్‌లో బహుళ స్ప్లైసెస్‌తో పాటినెడ్ కాటనరీ వైర్ పునఃస్థాపన. **ఎస్‌డబ్ల్యు II:-** గుంతకల్ డివిజన్ - జిటిఎల్ డివిజన్ యొక్క స్టేషన్లు / ఎస్‌పి / ఎస్ఎస్‌పి / టిఎస్ఎస్ వద్ద ప్రజా భద్రత పనులు. **సుమారు విలువ**(₹): 1,13,89,289/- **ఇఎండి** (₹): 2,07,000/-.
**టెండరు ముగింపు తేదీ & సమయం:** 05.03.2026న 15.00 గం.లకు.
**గమనిక:** 1. టెండరుదారులు ఉచితంగా www.ireps.gov.in నుండి టెండరు డాక్యుమెంట్‌ను డౌన్‌లోడ్ చేసుకొన వచ్చును.
టెండరు బిడ్డింగ్ మరియు ఇతర వివరాల కొరకు http://www.ireps.gov.in నకు లాగాన్ కండి. ఏదేని సవరణ ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడును.
**సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, ట్రాక్షన్, గుంతకల్**

**నెం.ఎన్‌డబ్ల్యు/148/డబ్ల్యుIII/టెండరు ప్రకటన/2025-26 తేది: 11.02.2026** PUB/1935
భారత రాష్ట్రపతి తరఫున మరియు కొరకు సీనియర్ డివిజనల్ ఇంజనీర్, కోఆర్డినేషన్, నాందేడ్, దక్షిణ మధ్య రైల్వే వారిచే దిగువ పనుల కొరకు ఇ-టెండర్లు ఆహ్వానించబడుచున్నవి.
1. **టెండరు నెం.** టి-202526-2-111 **అథారిటీ:** కో-ఆర్డ్ **పని వివరణ:** నాందేడ్ స్టేషన్ వద్ద కంకర లేని ట్రాక్ ఏర్పాటు చేయుట (130 కెఎంపిహెచ్ వరకు - రోడ్డు 2-720మీ వరకు వేగం కొరకు బిఎల్‌టి-ఐఎఫ్ఎస్ యొక్క కొత్త డిజైన్ యొక్క ట్రయల్). **టెండరు విలువ (₹)లలో:** 79012922.80, **బయానా సొమ్ము (₹)లలో:** 545100.00, **పూర్తిచేయు కాలం:** పన్నెండు నెలలు, **టెండరు ఫారం ధర (₹)లలో:** 0/-.
2. **టెండరు నెం.** టి-202526-3-112 **అథారిటీ:** కో-ఆర్డ్ **పని వివరణ:** ఎన్ఇడి డివిజన్: ఎంఎంఆర్ - ఎంయుఇ సెక్షన్: (03) మూడు నెలల మొబిలైజేషన్ కాల వ్యవధితో సహా పూర్తి చేయు కాలం ఇరవై నాలుగు (24) నెలలు కొరకు ఎడిఇఎన్/పిఎయుఎస్ పరిధిలో పింగ్లీ (పిఐజడ్) కంకర డిపో వద్ద 50మి.మీ.ల మందంగల గట్టి మరియు మన్నికైన యంత్రముచే నలగగొట్టబడిన రాతి కంకర సరఫరా మరియు పేర్పకం మరియు యంత్రాల ద్వారా హూపర్ / ట్రాఫిక్ బల్లాస్ట్ వ్యాగన్‌లోకి దానిని లోడ్ చేయుట. **టెండరు విలువ (₹)లలో:** 97079850.00, **బయానా సొమ్ము (₹)లలో:** 635400.00, **పూర్తిచేయు కాలం:** ఇరవై నాలుగు నెలలు, **టెండరు ఫారం ధర (₹)లలో:** 0/-.
3. **టెండరు నెం.** టి-202526-3-113 **అథారిటీ:** కో-ఆర్డ్ **పని వివరణ:** ఎన్ఇడి డివిజన్: ఎంఎంఆర్ - ఎంయుఇ సెక్షన్: (03) మూడు నెలల మొబిలైజేషన్ కాల వ్యవధితో సహా పూర్తి చేయు కాలం పన్నెండు (12) నెలలు కొరకు ఎడిఇఎన్/పిఎయుఎస్ పరిధిలో పర్భనీ (పిబిఎన్) కంకర డిపో వద్ద 50మి.మీ.ల మందంగల గట్టి మరియు మన్నికైన యంత్రముచే నలగగొట్టబడిన రాతి కంకర సరఫరా మరియు పేర్పకం మరియు యంత్రాల ద్వారా హూపర్ / ట్రాఫిక్ బల్లాస్ట్ వ్యాగన్‌లోకి దానిని లోడ్ చేయుట. **టెండరు విలువ (₹)లలో:** 43445271.76, **బయానా సొమ్ము (₹)లలో:** 367200.00 **పూర్తిచేయు కాలం:** పన్నెండు నెలలు, **టెండరు ఫారం ధర (₹)లలో:** 0/-.
**1. టెండరు నెం. టి-202526-2-111**
**ఇదే తరహా పని (50 లక్షలకు పైన వ్యయం కొరకు):** భారతీయ రైల్వేలు లేదా ప్రపంచ రైల్వే విధానాలు లేదా మెట్రో రైల్వే ప్రాజెక్టులలో కాని ప్యాసింజర్ రన్నింగ్ లైన్లపై కంకరలేని ట్రాక్ (బిఎల్‌టి) యొక్క నిర్మాణం కలిగిన ఏదేని సివిల్ ఇంజనీరింగ్ పని.
**2. టెండరు నెం. టి-202526-3-112 టి-202526-3-113**
**ఇదే తరహా పని (50 లక్షలకు పైన వ్యయం కొరకు):** "ఇ-1: i) యంత్రముచే నలగగొట్టబడిన గ్రేడెడ్ స్టోన్ అగ్రిగేట్స్ లేదా రైల్వే ట్రాక్ బల్లాస్ట్ యొక్క సరఫరా (లేదా) ii) సరళీకృతమైన లేదా దృఢమైన పేవ్‌మెంట్‌తో రోడ్డు నిర్మాణం లేదా గ్రాన్యూల్ సబ్‌బేస్ వేయుట (జిఎస్‌బి) (లేదా) iii) కాంక్రీట్‌లో పెద్ద వంతెనల యొక్క ఫౌండేషన్ మరియు ఉప నిర్మాణం లేదా సూపర్‌స్ట్రక్చర్ యొక్క నిర్మాణం కలిగిన జోనల్ నిర్వహణ పని మినహా ఏదేని సివిల్ ఇంజనీరింగ్ పని".
పై అన్ని టెండర్లు 09.03.2026న 15.00 గం.లకు ముగియును.
**A2454 సీనియర్ డిఇఎన్/కో-ఆర్డ్/నాందేడ్**
**తదుపరి టెండరు షరతులు/వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు దయచేసి వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించండి.**




# తుర్కపల్లి మండల నూతన సర్పంచులకు సన్మానం

**యాదాద్రి(తుర్కపల్లి) ఫిబ్రవరి 13 (ప్రజాదర్బార్)**
తుర్కపల్లి మండలంలో నూతనంగా గెలిచిన సర్పంచుల ఈసీఐఎల్ లోని కోరల్ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జ్ఞాపకతో పాటు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుర్కపల్లి మండలానికి అతి చేరువలో ఉన్న ఈసీఐఎల్ లోని 50 పడకల మహిళలు, పిల్లల కు అన్ని రకాల వైద్య సేవలు అందించే కోరన్ హాస్పిటల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోనాపురం సర్పంచ్ చాడ భాస్కర్ రెడ్డి, దయ్యం బండ తండా సర్పంచ్ వాకుడోత్ సుధాకర్ నాయక్ ,ఇబ్రహీంపురం సర్పంచ్ మన్నెపు రజిత, వేల్పు పల్లి సర్పంచ్ గుండా సైదులు పాల్గొన్నారు

# వార్డు ప్రజలకు రుణపడి ఉంటా.. విజేత స్వరూప మల్లేశం



**తాండూరు ఫిబ్రవరి 13 ( ప్రజా దర్బార్ )**
వార్డు ప్రజలకు సదా అందుబాటులో ఉండి నన్ను మెజార్టీతో గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటానని 27వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిగా విజయం సాధించిన స్వరూప మల్లేశం పేర్కొన్నారు. 27వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా తనకు కిట్ కేటాయించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కి సీనియర్ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో వార్డుని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నిలుపుతామని విజయం కోసం కృషిచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

# గెలిపించిన వార్డు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు

**- 4వ వార్డు కౌన్సిలర్ మెహరున్నిస్సా బేగం**



**తాండూరు, ఫిబ్రవరి 13 (ప్రజా దర్బార్)**
తనను ఆశీర్వదించి తనపై నమ్మకంతో గెలిపించిన వార్డు ప్రజలకు పేరుపేరున ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల గెలిచిన అనంతరం తనయుడు వసీం తో కలిసి ఎన్నికల అధికారుల చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. అనంతరం ఈ సందర్భంగా కౌన్సిలర్ తనయుడు వసీం మాట్లాడుతూ తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గెలిపించిన వార్డు ప్రజలకు సేవలు అందిస్తూ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. తన గెలుపుకు సహకరించి కృషిచేసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మరియు ఆర్బిఎల్ సీఈఓ శ్రీనివాసరెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రేమ ఎందుకు హింసిస్తోంది ?



- ప్రేమ.. అది ఎప్పుడు ఎక్కడ ఎలా ఉద్భవిస్తుందో తెలియదు
- ప్రేమకు కులం మతం ఆస్తి అంతస్తులు హోదాలతోటి అవసరం లేదు
- ప్రేమ గుడ్డిది మూగది అని ప్రేమకు వైకల్యాన్ని కూడా అంటగట్టారు
- ప్రేమ కోసం ప్రేమ పేరుతో జరిగే రాక్షసత్వాన్ని హింసను ఎందుకు వర్ణించ లేకపోయారు

నేటి సమాజంలో విరివిగా విహరిస్తున్న... నూతన ప్రేమికులల్లో ఆకర్షణ ఎంత...? నిజమైన ప్రేమ ఎంత...?

ప్రేమించిన వాడి కోసం కన్న తల్లిదండ్రులను వదులుకొని సర్వస్వం ప్రేమించిన వాడే అనుకోని వస్తే... వాడు ప్రేమ పెళ్లి చేసుకొని ఆ తర్వాత నువ్వు తక్కువ కులం నా స్టేటస్‌కు సరిపోవు అని అమ్మాయిని కాలు చేతులు నరికేసి మొండెం వేరు చేసి కడుపులో బిడ్డతో సహా ఒక ప్రేమికురాలిని కడతేర్చిన ప్రేమికుడు ఒకడైతే ప్రేమించి పెళ్లి చేసుకుందామని మాటిచ్చి కలిసి చదువుకొని ఉద్యోగం వచ్చినాక నా స్టేటస్ మారింది నాకు నువ్వు సరిపోవని మాట మార్చిన ప్రేమికుడి నుండి మోసపోయానని ఆ బాధను తట్టుకోలేక పట్టాలపై పరిగెత్తుకొచ్చే ట్రైన్‌కు ఎదురెళ్లిన హృదయం మరొకటి అయితే. ప్రేమించిన వాడిని పెళ్లి చేసుకొని కన్నవారికి దూరమై వాడే సర్వస్వంగా బ్రతుకుతున్న ఆమెకు తన ఇద్దరు పిల్లలకు తాగుడుకు బానిసై తమను నిర్లక్ష్యం చేసి మోసం చేస్తున్న భర్తతో బతకడం భారం కావడంతో కష్టాల్లో ఉన్నానని చెప్తే అక్కున చేర్చుకునే అన్న ఆదరించే కుటుంబం ఉన్న కానీ పిల్లలతో కన్నవారి ఇంటికి పోవడానికి మనసు ఒప్పుకోలేక ప్రేమించిన వాడిపై విరక్తి చెంది పిల్లలతో సహా ఆత్మహత్య చేసుకున్న ప్రియురాలు ఇంకొకరు అయితే.

ప్రేమించిన వాడి కోసం కన్న తల్లిదండ్రులు పెళ్లికి నిరాకరిస్తారని తనకు జీవితాన్ని ఇచ్చి పెంచి వాళ్ళ జీవితాన్ని అంత నిస్వార్థంగా పిల్లల కోసమే ధారబోసిన తల్లి తండ్రులను కొత్త కొత్త పద్ధతులు ఎంచుకొని చావులోనూ నూతన ట్రెండ్ ను క్రియేట్ చేసిన కూతురు మరొకరు. సంఘటన ఏదైనా కావచ్చు కారణం మాత్రం ప్రేమే అవుతుంది. రోజులు మారుతున్నాయి పరిస్థితులు మారుతున్నాయి అవధులు లేకుండా ప్రేమ కూడా విహరిస్తుంది. కాని దాని ముగింపు మాత్రమే విషాదకరంగా నిలుస్తుంది. అసలు ప్రేమ ఎందుకు హింసను కోరుకుంటుంది. హింసించే పద్ధతుల్లో ప్రేమికుల యొక్క మనసు ఎందుకు బలపడుతుంది. నిత్యం వారి చుట్టూ ఉండే సాహిత్యం పరిస్థితులు సినిమాలు సోషల్ మీడియ వేదికలు టీవీ సీరియల్స్ వాళ్ల మెదడులో హింసను మాత్రమే ఎందుకు ప్రేరేపిస్తున్నాయి.

కలిసి బ్రతకలేమనుకున్నప్పుడు ఒంటరిగా జీవితాన్ని నిలబెట్టి చూపించాలని ఎందుకు కోరుకోవడం లేదు..? కన్నవారిని చంపకుండా వారిని ఒప్పించి పెళ్లి చేసుకోకపోయినా చట్టబద్ధంగా అయినా పెళ్లి చేసుకొని దూరంగా ఉండి వాళ్ళ ఆశీర్వాదాలు పొందే రకంగా ఎందుకు ఆలోచించట్లేదు...? ఆత్మహత్య అయినా.... హత్య అయినా.... ప్రేమ కోసం హింస సరైన మార్గం కాదు కాకూడదు. ప్రేమలో త్యాగం ఉండాలి. ప్రేమలు ఆదర్శంగా ఉండాలి. అది సమాజానికి ఉపయోగపడేదిగా ఉండాలి. స్వార్థ ప్రయోజనాల కోసం ఒకరిని బలి తీసుకునేటటువంటి ప్రేమ ఎప్పటికి ప్రేమ అవ్వదు.

గొప్ప గొప్ప మహనీయులందరూ కూడా వాళ్ల జీవితాలను త్యాగం చేశారు. జీవిత భాగస్వాములకు ప్రేమను పంచారు. సమాజంలో మార్పు కోసం కలిసి నడిచారు. సమాజాన్ని ప్రేమించారు. సమాజంలో మార్పు కోసం వారి జీవితలను త్యాగం చేశారు. ఆస్తులు లేవని తమ హోదాకు సరైన వారు కారని చులకన చేసి ఆర్థిక అసమానతలకు దారితీస్తున్న అనేక సంఘటనలకు ప్రపంచంలో పేదరికం పోవాలని ఆర్థిక సమానత్వం రావాలని పరితపిస్తున్న హృదయాన్ని ప్రేమించిన కామ్రేడ్ జెన్నీ మార్క్స్ తన జీవిత భాగస్వామి కారల్ మార్క్స్ ప్రేమ నేటి సమాజానికి ఆదర్శంగా నిలవాలి.

సమాజంలో మార్పు స్త్రీ విద్య తోటే సాధ్యమవుతుందని భావించి అణగారిన వర్గాలకు చదువు నేర్పడానికి మొదటి ఉపాధ్యాయురాలుగా పయనమై సమాజంలో దురాచారాలను రూపుమాపడానికి అనేక అవమానాలను ఎదుర్కొని సావిత్రిబాయి పూలే తన జీవిత భాగస్వామి జ్యోతిరావు పూలే అతి చిన్న వయసులో పెళ్లి చేసుకున్న సమాజాన్ని ప్రేమించారు సమాజం కోసం ఒకరినొకరు అర్థం చేసుకున్నారు ఒకరిని ఒకరు ప్రేమించుకున్నారు. అనేక ప్రేమ పెళ్లిళ్లలో విషాద గాధల వెనుకల కుల సమస్య ప్రధానంగా ఉంటుంది తక్కువ కులం వారిని పెళ్లి చేసుకున్నారని వేధింపులు గాని కుల దురహంకారం హత్యలు నిత్యం చూస్తూనే ఉంటాము కుల సమస్య పరిష్కారం కావాలని సామాజిక అసమానతలు రూపుమాపాలని ఈ దేశంలో అనగరిణ వర్గాలకు మహిళలకు హక్కులు సంపాదించి పెట్టడం కోసం కృషి చేస్తున వేల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను అర్థం చేసుకొని తను శ్రమ చేస్తూ అంబేద్కర్‌ను ప్రేమతో రమాబాయి ఆయనకు తోడుగా ఉన్నారు .

చరిత్రపుటల్లోకి వెళితే ఇట్లాంటి ఆదర్శ ప్రేమలెన్నో మనకు కల్పిస్తాయి వాటిని ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలి ప్రేమలు కానీ హింసకు ప్రతిరూపాలుగా నిలవకూడదు హింసను ప్రోత్సహించకూడదు. హింసను రూపుమాపుదాం!

**ప్రేమను ప్రేమిద్దాం!!**




**వై. గీత మహేందర్**
వికారాబాద్.
సెల్ : 8639450138


# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**చింతకాని, ప్రజా దర్బార్ ఫిబ్రవరి 13(ప్రతినిధి)**
1986 ఎస్ఎస్సి బ్యాచ్ 40 వసంతాల మరుపురాని బాల్యం మరువలేనిది మన పాఠశాల జీవితం జడ్పీహెచ్ఎస్ పందిళ్ళపల్లి పాఠశాలలో చదువుకుని 40 సంవత్సరాలు గా ఎవరి పనుల్లో వారు ఉంటు శుక్రవారం లోటస్ ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అధ్యక్షులు రామనాథం, ఉపాధ్యక్షులు సురేందర్ రెడ్డి, కార్యదర్శి గురవయ్య, కోశాధికారి మంగారావు ఆధ్వర్యంలో మహిళా కార్యదర్శి లక్ష్మీనరసింహ, జ్యోతి ,కార్యవర్గ సభ్యులుగా కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి చేశారు ఈ సందర్భంగా గురువులు అయినా కృష్ణమాచార్యులు రావూరి వేద కుమారి మేడంని ఘనంగా సన్మానించి వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో బాల్య విద్యలో జరిగిన అనుభవాలను స్మృతుల్ని గుర్తు చేసుకుంటూ చక్కటి భావి జీవితంలో గురు ఆశీస్సులతో ఎదిగిన విధానాన్ని వివరిస్తూ విద్యార్థులు పంచుకున్న ఆత్మ అభిమాన సందేశాలని అందరికి ఆరోగ్యదాయకంగా సక్రమంగా నిర్వహించిన సందర్భం ఈ లోటస్ ఫంక్షన్ హాల్ లో జరిగింది .ఈ యొక్క 40 సంవత్సరాల తర్వాత మొట్టమొదటిసారిగా పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమయాన్ని నిర్వహించటం అనేది జీవిత మజిలీలో ఆరోగ్యానికి మజిలీగా భావించి వారు ఆయురారోగ్యాలు పెంచడానికి ఉపయోగపడే విధంగా గురువులు విద్యార్థుల్ని ఆశీర్వదించారు. చిన్ననాటి జ్ఞాపకాలని ఒకరు ఒకరు పంచుకొని పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సుదీర్ఘ ప్రాంతాల నుంచి విచ్చేసిన సత్యవతి , లక్ష్మీనరసింహా , డి జ్యోతి , సరస్వతి సౌరమ్మ , యానాదమ్మ , మహిళలు ఒకరినొకరు పలకరించుకున్నారు , ఈ ఆత్మీయ సమ్మేళనం పెట్టుకోవడానికి చిన్ననాటి విద్యాభ్యాసంలో జరిగిన కసుసుఖాలను నెమర వేసుకొని భవిష్యత్తు తరాలకి ఈ జీవితంలో ఎలా ఎదిగారో చెప్పి భవిష్యత్తు తరాలు కూడా విద్య పట్ల చక్కటి శ్రద్ధతో చదివి ముందుకెళ్లే విధంగా ఆత్మీయ సమ్మేళనం ఉపయోగపడాలని ఈ దశలోనే విద్యార్థుల కృషి పట్టుదల నూతన విద్యా విధానంలో విద్యార్థులందరూ అందుకొని ముందుకెళ్లి చక్కటి జీవితాన్ని అనుభవించాలని పూర్వ విద్యార్థులు కోరారు. 40 సంవత్సరాల తర్వాత ఒకసారి కలవటం వల్ల ఆరోగ్యరీత్యా మానసిక చైతన్యంలో ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని, పాఠశాల దశలో నేర్చుకున్న అనుభవాలు సుఖాలు అన్నిటిని పేరుపేరునా పంచుకోని ఆనందోత్సాహాలతో కేరింతలు కొట్టారు.

# విజయదుందిబి మోగించిన కాంగ్రెస్ పార్టీ

## ప్రజా పాలన విజయానికి ఇది సంకేతం కాదా?

## బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్, నూతి శ్రీకాంత్ గౌడ్



**హైదరాబాద్ ఫిబ్రవరి 13.**
తెలంగాణ పుర పోరులో రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, ఏడు కార్పోరేషన్లకు నిర్వహించిన ఎన్నికల్లో అత్యధిక స్థానాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించడం కాంగ్రెస్ విజయ దుందుభి మోగించడం ప్రజా పాలనకు సంకేతం కాదా అని ప్రశ్నించారు బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్. శుక్రవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఓటింగ్ సరళిని గమనిస్తే 80% పైగా స్థానాలు తమ పార్టీ ఆదిత్యం సాధించడం ఈ విజయం మా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఒక గిఫ్ట్ అని అన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలకు ఓటర్లు మరొకసారి పట్టం కట్టారని, ఇదే ఉత్సాహం ఊపుతో మార్చి నెలలో జరగనున్న జిల్లా పరిషత్ ఎన్నికల్లో కూడా కాంగ్రెసు పార్టీ విజయకేతనం ఎగరవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. దీనికంతటికీ ప్రజలు ఒక కారణమైతే క్రమశిక్షణ పట్టుదల గల కార్యకర్తలు ఆత్మాహుతి దళంగా పనిచేశారని వారందరికీ ముకుళిత హస్తాలతో అభినందనలు తెలియజేస్తున్నానని నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. ప్రభుత్వ నిర్ణయాలలో కనిపిస్తున్న వేగం, పరిపాలనలో పారదర్శకత, ప్రజలలో పార్టీ పట్ల విశ్వాసాన్ని మరింత పెంచాయని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు వంటి కార్యక్రమాలు ప్రజల్లోకి బలంగా వెళ్లాయని అన్నారు. మున్సిపాలిటీలలో మౌలిక వసతులు, రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు, పారిశుద్ధ్య వ్యవస్థ, మొదలైన వాటిపై ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఓటర్లలో సానుకూల భావనను కలిగించాయని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు చేసిన అసత్య ఆరోపణలను ప్రజలు నమ్మలేదని ఎన్నికల్లో కష్టపడి పని చేసిన పార్టీ శ్రేణులకు అభ్యర్థులకు ఈ సందర్భంగా తన ధన్యవాదాలు తెలిపారు.

**స్పష్టమైన ఆధిపత్యంతో ముందుకు కాంగ్రెస్**

స్పష్టమైన ఆధిక్యతతో కాంగ్రెస్ పార్టీ ముందుకు దూసుకు వెళ్లడం ప్రజలకు తమ పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమ, కార్యక్రమాలే కారణమని ఎవరు ఎన్ని "కారు" కూతలు కూసిన విజ్ఞులైన తెలంగాణ ప్రజలు "హస్తాన్ని" అక్కున చేర్చుకున్నారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలు మరో మూడు నాలుగు ఏళ్ల సమయం ఉండడంతో ఈ ఎన్నికల్లో విపక్ష పార్టీలు గెలిచినా అభివృద్ధి చేయలేవని అధికార పార్టీ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యమని పట్టణ, గ్రామీణ, ఓటర్లు నమ్మినట్లు ట్రెండ్స్ గుర్తు చేస్తున్నాయని నూతి శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు, ఇక భవిష్యత్తులో ఏ ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ విజయ పరంపర కొనసాగిస్తుందని ఈ సందర్భంగా అన్నారు.



# 18వ వార్డులో మోయిజ్ విజయం

## ఎంఐఎం అభ్యర్థిగా గెలిచిన ఒకే ఒక్కడు

**తాండూర్ ఫిబ్రవరి 13 (ప్రజాదర్బార్)**
తాండూర్ మున్సిపల్ ఎన్నికలలో అభ్యర్థిగా 18వ వార్డులో మోయిజ్ విజయం సాధించి ఒకే ఒక్కడిగా నిలిచాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన విజయానికి కృషిచేసిన కృషిచేసిన ఎంఐఎం పార్టీ నాయకులకు కార్యకర్తలకు వార్డు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందు బాటులో ఉండి సేవ చేస్తానని వార్డును దశలవారిగా అభివృద్ధి పథంలో నిలిపేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# హోటల్ భోజనం.. "వామ్మో" హోటల్ భోజనం

- నిల్వ ఉంచిన మాంసంతో వంటకాలు
- కొరవడిన ఫుడ్ ఇన్స్పెక్టర్ల తనిఖీలు
- లోపించిన మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షణ
- హోటళ్ల ముందే అడ్డగోలుగా వాహనాల పార్కింగ్





**కొత్తూరు, ఫిబ్రవరి 13 (ప్రజా దర్బార్):**

మూలిగే నక్క మీద తాటికాయా పడ్డ చందంగా మారింది భోజన ప్రియుల పరిస్థితి. కొత్తూరు జాతీయ రహదారిపై వెలసిన హోటళ్లలో భోజనం చేయాలంటేనే ప్రయాణికులు జంకుతున్నారు. అను నిత్యం వేల సంఖ్యలో ప్రయాణికులు ఈ ప్రాంతం మీదుగా ప్రయాణిస్తూ ఉంటారు. ఎవరు ఎక్కడకి వెలుతున్నారో తెలియదు. ఇదే ఆసరాగా చేసుకున్న హోటల్ వ్యాపారులు రంగురంగుల విద్యుత్ దీపాలు చక్కటి ప్రకటనలతో ప్రయాణికులను ఆకర్షిస్తున్నారు. జాతీయ రహదారి కావడంతో ప్రయాణికులు ఎక్కువగా ఈ హోటళ్ల లోకి వస్తుంటారు. తిరిగి మరల రారనే ధైర్యమో ఏమోగానీ నాసిరకపు వంటకాలు తయారు చేసి వండి పెడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. నిల్వ ఉంచిన మాంసంతో వంటకాలు చేస్తున్నారనే విమర్శలు లేకపోలేదు. దీంతో ప్రయాణికులు హోటల్ భోజనం "బాబోయ్" హోటల్ భోజనం అంటూ భయపడుతున్నారు. బీపీ, షుగర్ ఉన్న వ్యాధిగ్రస్తులు సకాలంలో హోటల్లలో టిఫిన్లు చేయకపోతే వారి ఆరోగ్యం మందగిస్తుంది. కానీ అవే టిఫిన్లు,భోజనాలు వారి ఆరోగ్యం పై తీవ్ర పరిణామం చూపి వారి ఆయుష్షుని హుష్ కాకి అనే అనే పరిస్థితులు నెలకొన్నాయి.



కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని పాత జాతీయ రహదారితోపాటు ప్రధాన రహదారిపై వందలకొద్ద హోటల్లు వెలిశాయి. ప్రధానంగా హోటల్లలో నిర్వాహకులు నాణ్యత, ప్రమాణాలు పాటించకపోవడం లేదనే అనే విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. అంతేకాకుండా నిలువ ఉంచిన మటన్, చికెన్ వండి పెడుతున్నారని విమర్శలు లేకపోలేదు. ఇటీవలే హైదరాబాదు లోని పెద్ద, పెద్ద హోటల్ లపై అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించి హోటళ్లను సీజ్ చేసి కేసులు నమోదు చేశారు. 1936 చట్టం కింద హోటల్ల పై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాల్సిన ఫుడ్ ఇన్స్పెక్టర్లు ,మున్సిపల్ కమిషనర్ అనుమతులు ఇచ్చిన వాటిని ఎందుకు తనిఖీలు చేయడం లేదని ప్రజలు బాహాటంగా చర్చించుకుంటున్నారు. మున్సిపాలిటీ పన్నులను వసూలు చేసే సిబ్బంది కనిపిస్తున్నారే కానీ హోటళ్లపై తనిఖీ చేసే అధికారులు కనిపించకపోవడం గమనార్హం.

**పుట్టగొడుగులుగా వెలసిన ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు**

కొత్తూరు పట్టణ కేంద్రంలో ఎక్కడ చూసినా హోటల్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, పానీ పూరి బండ్లు పుట్ట గొడుగులుగా వెలిశాయి. వాటికి అనుమతులు ఉన్నాయా లేదా సందేహాలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి. పానీ పూరి బండ్ల వద్ద పారిశుధ్యలో పించడంతో వాటిని తిన్న వారు రోగాల భారిన పడుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కసారి సెంటర్లలు హోటల్లోని కిచెన్ లలోకి వెళితే అసలు విషయం తెలుస్తుంది. హోటల్లో కచ్చితంగా మెను దానికి సంబంధించిన రేట్లు పొందుపరచాల్సిన అవసరం నిర్వాహకులకు ఉంటుంది. కానీ రోజుకో రేటు పెట్టి హెటల్ నిర్వాహకులు భోజనప్రియలను అడ్డంగా దోచుకుంటున్నారని విమర్శలు లేకపోలేదు. ఇకనైనా అధికారులు స్పందించి హోటళ్లపై నాణ్యత పరిణామాలు గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**హోటళ్ల ముందు అడ్డగోలుగా పార్కింగ్**

హోటల్ లో ముందు వాహనాలు నిలిపి ఉండడంతో ఉదయం పై చదువుల కోసం వెళ్లే విద్యార్థులకు కార్మికులకు, ఉద్యోగులకు తీవ్ర ఇబ్బంది ఏర్పడుతుంది. కొత్తూరు బైపాస్ దర్గా రోడ్డు నుంచి కొత్తూరు వై జంక్షన్ వరకు ఉన్న హోటల్లు ముందు ఈ తంతు కొనసాగుతుంది. ట్రాఫిక్ పోలీసులు ఉన్నారా అనే సందేహం ప్రజల్లో బహిరంగ వ్యక్తం అవుతుంది. ఇప్పటికైనా ఫుడ్ ఇన్స్పెక్టర్లు,స్థానిక మున్సిపల్ కమీషనర్, ట్రాఫిక్ పోలీసులు, స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కొత్తూరు మున్సిపాలిటీ, మండల ప్రజలు కోరుతున్నారు.

# అంగన్వాడీ కేంద్రానికి కుర్చీల అందజేత



**యాదాద్రి(తుర్కపల్లి) ఫిబ్రవరి 13 (ప్రజాదర్బార్)**

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రానికి అయిదవ వార్డు సభ్యులు ఎరుకల హరీష్ గౌడ్ విద్యార్థులకు కుర్చీలను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో చిన్నపిల్లలు కింద కూర్చోవడం ఇబ్బందిగా ఉందని గుర్తించి తన సొంత నిధులతో అంగన్వాడీ కేంద్రానికి కుర్చీలను అందజేసినట్టు తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో బ్లాక్ బోర్డును పోగుల ప్రశాంత్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొమ్మాట అనురాధ బాబు, గ్రామస్తులు నాగపురి రమేష్, కొక్కొండ రాము, తోడేటి వెంకటేష్, ఇటుక పల్లి భాస్కర్, గడ్డమీది మధు, అంగన్వాడీ టీచర్లు నారా భాగ్య ,పలుగుల సరిత, అంగన్వాడి పిల్లలు పాల్గొన్నారు

# అభాగ్యుల ఆశలపై నీళ్లు.. నూతన పింఛన్లకు నోచని మోక్షం!

## అటకెక్కిన దరఖాస్తులు.. ముగుస్తున్న 'సదరం' గడువు!

## నెక్కొండ మండలంలో పేదల నిరీక్షణ.. పాలకుల నిర్లక్ష్యంపై సర్వత్రా ఆగ్రహం!

**నెక్కొండ, (ప్రజాదర్బార్) ఫిబ్రవరి 13:**

నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపాల్సిన ఆసరా పథకం నీరుగారిపోతోంది. వృద్ధాప్యం మీదపడి, శారీరక వైకల్యంతో కుంగిపోతూ, తోడును కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న వేలాది మంది అభాగ్యులకు అందాల్సిన పింఛను అందక కన్నీరు మున్నీరవుతున్నారు. కొత్త ప్రభుత్వం కొలువుదీరి రెండు వసంతాలు పూర్తవుతున్నా, నూతన పింఛన్ల మంజూరుపై పాలకుల నుంచి ఉలుకూ పలుకూ లేదు. గడిచిన నాలుగు ఏళ్లుగా కొత్త పింఛన్ల ప్రక్రియ స్తంభించిపోవడంతో దరఖాస్తుదారులు మండల పరిషత్ కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న పాలకులు ఈ విషయంలో కనీస చొరవ చూపకపోవడం పట్ల లబ్ధిదారుల్లో తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది.

**పంచాయతీల్లో దరఖాస్తుల గుట్టలు.. నిరీక్షణలో రెండు వేల మంది**

నెక్కొండ మండల వ్యాప్తంగా ఉన్న 39 గ్రామ పంచాయతీల్లో పింఛను దరఖాస్తులు గుట్టలుగా పేరుకుపోయాయి. సర్పంచుల పదవీకాలం ముగిసిన తర్వాత ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామ కార్యదర్శులు అనేక దరఖాస్తులను స్వీకరించారు. 57 ఏళ్లు నిండిన వృద్ధులు, భర్తను కోల్పోయిన మహిళలు, దివ్యాంగులు ఎంతో ఆశతో తమ వివరాలను అందజేశారు. గణాంకాల ప్రకారం ప్రతి గ్రామంలో సగటున 50 నుంచి 60 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, మండల వ్యాప్తంగా సుమారు రెండు వేల మంది నిరుపేదలు పింఛను భాగ్యం కోసం కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు ఉన్న అర్హులందరికీ పింఛను అందజేస్తామని చెబుతున్నా, ఆచరణలో మాత్రం అడుగు ముందుకు పడటం లేదు.

**దివ్యాంగుల గుండెల్లో ఆందోళన.. కాలం చెల్లుతున్న ధ్రువీకరణలు**

దివ్యాంగుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. శరీర వైకల్యం శాతాన్ని బట్టి ప్రభుత్వం జారీ చేసే 'సదరం' ధ్రువీకరణ పత్రాలకు నిర్ణీత గడువు ఉంటుంది. గడిచిన నాలుగేళ్లుగా పింఛను మంజూరు కాకపోవడంతో, గతంలో కష్టపడి పొందిన ధ్రువీకరణ పత్రాల గడువు ముగిసిపోతోంది. ప్రభుత్వం స్పందించి పింఛన్లు ఇవ్వకపోతే, మళ్లీ ఆసుపత్రుల చుట్టూ తిరిగి కొత్త పత్రాలు పొందడం తమవల్ల కాదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "ధ్రువీకరణ పత్రం చేతికి వచ్చింది కానీ, పింఛను డబ్బులు మాత్రం చేరడం లేదు" అని వారు వాపోతున్నారు.

**పేదల గోడు పట్టించుకునే వారెవరు?**



దారిద్ర్య రేఖకు దిగువన ఉండి, ఎటువంటి జీవనాధారం లేని వృద్ధులకు, దివ్యాంగులకు పింఛను ఒక్కటే కొండంత అండ. అటువంటి పథకం అమలులో జాప్యం జరగడం పేదల పాలిట శాపంగా మారింది. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, ఆగిపోయిన పింఛన్ల ప్రక్రియను పునరుద్ధరించాలని, అర్హులైన వారందరికీ తక్షణమే ఆర్థిక భరోసా కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### సారమ్మ గోడు.. వితంతు పింఛనులో తలెత్తిన చిక్కులు



నాగారం గ్రామానికి చెందిన తాళ్లపల్లి సారమ్మ (65) వ్యథ వింటే ఎవరికైనా కళ్లు చెమరుస్తాయి. భర్త కట్టయ్య మరణించి నాలుగు ఏళు దాటుతున్నా ఆమెకు పింఛను అందడం లేదు. "మా భర్తకు గౌడ సంఘం ద్వారా పింఛను వచ్చేది.. ఆయన మరణానంతరం నాకు ఆ ఆసరా లేకుండా పోయింది" అని ఆమె కన్నీరు పెట్టుకుంది. సాధారణంగా వృద్ధాప్య పింఛను పొందే భర్త మరణిస్తే ఆ పింఛను భార్యకు బదిలీ అవుతుంది. కానీ గౌడ సంఘం ద్వారా పింఛను పొందే వారి భార్యలకు ఈ వెసులుబాటు కల్పించకపోవడంపై ఆ సంఘం సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. భర్తను కోల్పోయిన ప్రతి మహిళకు ప్రభుత్వం తక్షణమే పింఛను మంజూరు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

### అంతర్జాల అడ్డంకులు.. ఎప్పుడు తెరుచుకుంటుందో జాలస్థలి?



కొత్త పింఛన్ల అంశంపై మండల పరిషత్ అభివృద్ధి అధికారి యాసం లావణ్య వివరణ ఇస్తూ.. ప్రస్తుతం పింఛన్ల నమోదుకు సంబంధించిన అంతర్జాల వేదిక (సైట్) మూసివేసి ఉందని తెలిపారు. ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే, ఆ వేదిక అందుబాటులోకి రాగానే గ్రామ కార్యదర్శుల ద్వారా సమాచారం అందిస్తామని చెప్పారు. భర్త చనిపోయిన మహిళలు తమ దరఖాస్తు పత్రంతో పాటు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, మరణ ధ్రువీకరణ పత్రం సమర్పించి రెవెన్యూ తనిఖీ అధికారి, గ్రామ కార్యదర్శి సంతకాలతో కార్యాలయానికి రావాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛను అందుతుందని ఆమె స్పష్టం చేశారు.

# గడ్డపోతారం మున్సిపాలిటీలో బీఆర్ఎస్ విజయం

## - జిన్నారంలో హంగ్ పరిస్థితి

**జిన్నారం, ఫిబ్రవరి 13 (ప్రజాదర్బార్):**

పటాన్ చెరు నియోజక వర్గంలో మున్సిపల్ ఎన్నికల ఫలితాలు ఆసక్తికరంగా మారాయి. గడ్డపోతారం మున్సిపాలిటీలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) స్పష్టమైన ఆధిక్యాన్ని సాధించగా, జిన్నారం మున్సిపాలిటీలో హంగ్ పరిస్థితి నెలకొంది.

గడ్డపోతారం మున్సిపాలిటీలో మొత్తం 18 వార్డులు ఉండగా, అందులో 14 వార్డులను బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ (కాంగ్రెస్) 3 వార్డుల్లో విజయం సాధించగా, ఒక వార్డులో స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు. దీంతో గడ్డపోతారం మున్సిపాలిటీలో బీఆర్ఎస్ స్పష్టమైన మెజారిటీతో పాలకవర్గాన్ని ఏర్పాటు చేయనుంది.

ఇక జిన్నారం మున్సిపాలిటీలో మొత్తం 20 వార్డులు ఉండగా, ఏ ఒక్క పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాలేదు. బీఆర్ఎస్ 8 వార్డుల్లో గెలుపొందగా, కాంగ్రెస్ 6 వార్డుల్లో విజయాన్ని నమోదు చేసుకుంది. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) 4 వార్డులు సాధించగా, ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. ఈ ఫలితాలతో జిన్నారం మున్సిపాలిటీలో హంగ్ పరిస్థితి ఏర్పడింది. తదుపరి పాలకవర్గ ఏర్పాటుకు రాజకీయ చర్చలు, మద్దతులపై ఆసక్తి నెలకొంది.



**జిన్నారం మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన 20 వార్డుల అభ్యర్థుల వివరాలు:**

1వ వార్డు కాంగ్రెస్ మన్నే మానస
2వ వార్డు బీజేపీ ప్రతాప్ రెడ్డి
3వ వార్డు బిఆర్ఎస్ శంకరప్ప
4 వ వార్డు బీజేపీ స్వప్న రాజేందర్ రెడ్డి
5వ వార్డు ఇండిపెండెంట్ శిల్ప నాగరాజు
6వ వార్డు బిఆర్ఎస్ జనార్దన్
7వ వార్డు కాంగ్రెస్ వడ్డే కృష్ణ
8వ వార్డు కాంగ్రెస్ వడ్డే లక్ష్మి కృష్ణ
9వ వార్డు ఇండిపెండెంట్ లావణ్య
10వ వార్డు బిఆర్ఎస్ ప్రమోద
11వ వార్డు బిఆర్ఎస్ బి. కృష్ణ
12వ వార్డు కాంగ్రెస్ ప్రవీణ్ నాయక్
13వ వార్డు కాంగ్రెస్ పార్వతాలు యాదవ్
14వ వార్డు బీజేపీ కుమారస్వామి
15వ వార్డు బిఆర్ఎస్ ప్రభాకర్ రెడ్డి
16వ వార్డు బిఆర్ఎస్ పరమేశ్వర్ రెడ్డి
17వ వార్డు బిఆర్ఎస్ బత్తుల మహేష్
18వ వార్డు కాంగ్రెస్ ఎర్రపల్లి దిన
19 వ వార్డు బీజేపీ బేగరి వెంకటేష్
20 వ వార్డు బిఆర్ఎస్ అధి గీతా రమేష్

**గడ్డపోతారం మున్సిపాలిటీలో 18 వార్డుల అభ్యర్థుల వివరాలు;**

1వ వార్డు: బాలుగారి మాధవి శ్రీనివాస్ (కాంగ్రెస్)
2వ వార్డు: భాగ్యలక్ష్మి కొండకళ్ల (బీఆర్ఎస్)
3వ వార్డు: మద్దూరి పెంటేష్ (బీఆర్ఎస్) --
4వ వార్డు: మద్దూరి కార్తీక్ (బీఆర్ఎస్)
5వ వార్డు: గద్దె సుష్మ గణేష్ (బీఆర్ఎస్)
6వ వార్డు: స్వప్న కుమార్ యాదవ్ (బీఆర్ఎస్)
7వ వార్డు: వాహబ్ కాజిపల్లి (కాంగ్రెస్)
8వ వార్డు: అరికెల సంధ్య సురేష్ (బీఆర్ఎస్)
9వ వార్డు: ఆకుల మమత నవీన్ (బీఆర్ఎస్)
10వ వార్డు: లక్ష్మగౌని మహేందర్ గౌడ్ (బీఆర్ఎస్)
11వ వార్డు: జలగారి మల్లేశం (బీఆర్ఎస్)
12వ వార్డు: ఠాకూర్ స్వాతి గణేష్ సింగ్ (బీఆర్ఎస్)
13వ వార్డు: కూతడి నవీన్ (బీఆర్ఎస్)
14వ వార్డు: నిరుడి ప్రభావతి శ్రీనివాస్ (బీఆర్ఎస్)
15వ వార్డు: ఇంద్రసేన (కాంగ్రెస్)
16వ వార్డు: ఎర్రోళ్ల అశోక్ (బీఆర్ఎస్)
17వ వార్డు: కుమ్మరి కృష్ణ (బీఆర్ఎస్)
18వ వార్డు: పోతారం సతీష్ (ఇండిపెండెంట్ ).

# కొచ్చిలో 70వ ఫిల్మ్‌ఫేర్ సౌత్ సందడి -నామినేషన్లలో దక్షిణాది తారల పోటీ




**హైదరాబాద్, ఫిబ్రవరి 13 (ప్రజా దర్బార్) :**

ప్రతిష్టాత్మక 70వ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ సౌత్కు నామినేషన్లు ప్రకటించడంతో దక్షిణాది సినీ వర్గాల్లో ఉత్సాహం నెలకొంది. కేరళ టూరిజం భాగస్వామ్యంతో ఫిబ్రవరి 21న కొచ్చిలోని అడ్లక్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్లో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. 2024లో విడుదలైన మలయాళం, కన్నడ, తమిళం, తెలుగు చిత్రాలకు సంబంధించిన ఉత్తమ ప్రతిభకు గాను ఈ అవార్డులు అందజేయనున్నారు. మలయాళంలో ఆడుజీవితం 8 నామినేషన్లతో ముందంజలో ఉండగా, కన్నడలో కృష్ణం ప్రణయ సఖి, తమిళంలో అమరన్ 10 నామినేషన్లు అగ్రగాములుగా నిలిచాయి. తెలుగులో పుష్ప-2 ది రూల్, లక్కీ భాస్కర్, హనుమాన్ చిత్రాలు తలా 7 నామినేషన్లతో పోటీని మరింత రసవత్తరంగా మార్చాయి. మలయాళ విభాగంలో ఆట్టం, ఆవేశం, బ్రమయుగం, మంజుమ్మెల్ బాయ్స్, ప్రేమలు, ఉల్లం వంటి చిత్రాలు ఉత్తమ చిత్రంగా పోటీలో ఉన్నాయి. ఉత్తమ నటుడి విభాగంలో మమ్ముట్టి, ఫహద్ ఫాసిల్, పృథ్వీరాజ్ వంటి దిగ్గజాలు నిలిచారు. కన్నడలో భీమ, బ్లింక్, బఘీరా చిత్రాలు ప్రధాన పోటీలో ఉండగా, శివరాజ్కుమార్, సుదీప్, దునియా విజయ్ ఉత్తమ నటుడి విభాగంలో నామినేషన్లు సాధించారు. తమిళంలో విక్రమ్, ధనుష్, విజయ్ సేతుపతి, శివ కార్తికేయన్ తదితరులు పోటీలో ఉండటం విశేషం. తెలుగు విభాగంలో ఉత్తమ చిత్రంగా కల్కి 2898 ఏడి, 35 చిన్న కథ కాదు, కమిటీ కుర్రోలు కూడా పోటీలో నిలిచాయి. ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్, జూ.ఎన్టీఆర్, నాని, దుల్కర్ సల్మాన్ తదితరులు నామినేషన్లు పొందారు. ఉత్తమ నటి విభాగంలో రష్మిక మందన్న, నివేతా థామస్, అనుపమ పరమేశ్వరన్, మీనాక్షి చౌదరి వంటి నటీమణులు చోటు దక్కించుకున్నారు. కల్కి 2898 ఏడి చిత్రానికి అమితాబ్ బచ్చన్ సహాయ నటుడిగా నామినేషన్ పొందడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దక్షిణాది సినీ ప్రతిభకు ఇది మరో మహత్తర వేదికగా నిలవనుంది.

# పేరేపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారుల గృహప్రవేశం



**వైరా/కారేపల్లి ప్రజాదర్బార్ ఫిబ్రవరి 13**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇంటి పథకంలో భాగంగా సింగరేణి మండలంలోని పేరేపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ బాణోత్ పద్మావతి వీరభధ్ర, ఉప సర్పంచ్ మల్లెల పావని నాగరేశ్వర్ రావు లు, పప్పుల శ్రీను - జ్యోతిల నూతన గృహ ప్రవేశం ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ఇంటి నిర్మాణం పూర్తి చేసి గృహప్రవేశం చేసిన పప్పుల జ్యోతి ఇల్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కి రాష్ట్ర ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు అనేది వారి జీవితకాల కోరిక మాత్రమే కాదు, ఆత్మగౌరవానికి ప్రతీక కూడా. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ దశల వారీగా ఇళ్లు మంజూరు చేస్తోంది. నిర్మాణ దశలో లబ్ధిదారులకు రూ.5 లక్షలు ఎటువంటి దళారి వ్యవస్థ లేకుండా గ్రీన్ ఛానెల్ ద్వారా నేరుగా జమ అవుతున్నాయి," అని తెలిపారు. పేదల చిరకాల కోరిక నెరవేర్చడంలో ప్రభుత్వం పెద్దన్న పాత్ర పోషించడం ఎంతో ఆనందకరమని, ఎమ్మెల్యే రాందాస్ నాయక్ నాయకత్వంలో ప్రాంతంలో అభివృద్ధి కొనసాగుతోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కి పప్పుల శ్రీను-జ్యోతి దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బానోత్ వీరభద్రు మధ్యాహ్నపు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టారు



**నిజాంసాగర్ (జుక్కల్) ఫిబ్రవరి 13, ప్రజాదర్బార్:**

ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టి కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అన్నారు. శుక్రవారం బిచ్కుంద మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మున్సిపాలిటీ ఎన్నికల కౌంటింగ్ నిర్వహించారు. ఈ ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 10 మంది కౌన్సిలర్ అభ్యర్థులు విజయం సాధించడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పదిమంది కౌన్సిలర్ అభ్యర్థులను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, ఎమ్మెల్యే అభినందించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల గుండెల్లో ఉందని తెలిపారు. పేదల సంక్షేమం అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల సంక్షేమ ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పిట్లం బిచ్కుంద,మద్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు చీకోటి మనోజ్ కుమార్,దొడ్ల కవితా ప్రభాకర్ రెడ్డి,ఐయిల్వర్ సౌజన్య రమేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటరాంరెడ్డి,గోపాల్ రెడ్డి, రమేష్ దేశాయ్ గజానంద్ దేశాయ్, సాయిలు, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి సొసైటీలకు కలెక్టర్ ఐటీడీఏ పీఓ న్యాయం చేయాలి

**-ఆదివాసి సేన జిల్లా కార్యదర్శి పోలేబోయిన ఆదినారాయణ**



**మంగపేట, ఫిబ్రవరి 13( ప్రజాదర్బార్):**

ములుగు జిల్లా మంగపేట మండలంలోని చుంచుపల్లి గిరిజన సొసైటీలకు 2024-25, ఆర్థిక సంవత్సరానికి ఇసుక లావా దేవీలను శుక్రవారం నిర్వహించారు. వాటికి సంబంధించిన బిల్లులు హైదరాబాద్ టీజీఎండిసి అధికారులకు ఆదివాసి ఆర్గనైజేషన్ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆదివాసీ సేన జిల్లా కార్యదర్శి పోలే బోయిన ఆదినారాయణ ప్రకటించారు. గురువారం ఆదినారాయణ విలేకరులతో మాట్లాడుతూ ఆర్.టి.ఐ 2005 సంవత్సరశీ చట్టం ద్వారా దరఖాస్తు పెట్టుకోగా చుంచుపల్లి ఆదివాసీ సొసైటీలకు టీజీ ఎండిసి హైదరాబాద్ అధికారులు చుంచుపల్లి ఆదివాసీ సొసైటీలకు ఇవ్వవలసిందిగా తెలియపరిచారన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో ఉన్నతాధికారులు స్పందించి చుంచుపల్లి ఆదివాసీ సొసైటీ కుటుంబాలకు తగు న్యాయం చేయాలని ఆదినారాయణ కోరారు.

ఐదో వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థి ఘన విజయం

తాండూర్ ఫిబ్రవరి 11( ప్రజా దర్బార్) పట్టణంలోని ఐదవ వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థి జీనత్ సాజిద్ బేగం ఘన విజయం సాధించారు. దీంతో అదే వార్డు నుండి మాజీ వైస్ చైర్మన్ సయ్యద్ సాజిద్ అలీ మూడోసారి హ్యాట్రిక్ విజయాన్ని సాధించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఆశించి రాకపోవడంతో ఇండిపెండెంట్ అభ్యర్థిగా అయిదో వార్డులో బ్యాట్ గుర్తు పై పోటీ చేశారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలుపొందడంతో ఏ పార్టీకి మద్దతు తెలుపుతారు అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఈ సందర్భంగా గెలుపొందిన జీనత్ బేగం మాట్లాడుతూ తన గెలుపు కోసం కృషి చేసిన వార్డు యువకులకు శ్రేయోభిలాషులకు కాలనీవాసులకు ధన్యవాదాలు



# ఆమనగల్ మున్సిపాలిటీ 8 కౌన్సిలర్లు గులాబీమయం

**ఆమనగల్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం**

**టిఆర్ఎస్ నాయకులు ఉప్పల వెంకటేష్ పాపిశెట్టి రాము పత్యనాయక్**



**ఆమనగల్ ప్రతినిధి, ఫిబ్రవరి 13 ప్రజా దర్బార్**

ప్రతిష్టాత్మకంగా ఆమనగల్ పట్టణాన్ని మున్సిపాలిటీని ఏలినటువంటి నాయకులకు ఆమనగల్ మున్సిపాలిటీ మార్పు తేవాలని ప్రజల ఆకాంక్ష ప్రజా చైతన్యం ఆమనగల్ పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆశా భవాని వ్యక్తం చేశారు. అదేవిధంగా ఆమనగల్ మున్సిపాలిటీలో అనేక సమస్యలు ఉన్నావని ప్రభుత్వం నుంచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులతో కాకుండా ఉప్పల టస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు బీద వారికి చేయూతనిస్తామని వారు తెలిపారు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అభివృద్ధి లక్ష్యంగా ఆమనగల్లు సామాజిక కార్యకర్త లైన్స్ క్లబ్ నాయకులు పాపిశెట్టి రామకృష్ణ గత 20 సంవత్సరాల నుండి ఎన్నో సేవా కార్యక్రమాలు తనదైశైలిలోయువకులకు బీద ప్రజలకు సేవలు చేసిన ఆమనగల్లు పట్టణ ప్రజలు తన వ్యక్తిగత మంచితనంతోనే పార్టీలకు అతీతంగా ప్రజలు పట్టణ అభివృద్ధి కొరకు పాటుపడతామని ప్రజలు సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు

# శాతవాహన ఫార్మసీ కళాశాలకు పుస్తకాల వితరణ



**కరీంనగర్, ఫిబ్రవరి 13 (ప్రజాదర్బార్):**

శాతవాహన విశ్వవిద్యాలయ యల్ యం డి క్యాంపస్ లో గల ఫార్మసీ కళాశాలకు మెట్ పల్లి వాస్తవ్యులు, మాజీ జడ్పీటీసీ కాటిపల్లి రాధా శ్రీనివాస్ రెడ్డి తన కుమారుడు శ్రీకర్ రెడ్డి జ్ఞాపకార్థం 25000 రూపాయల విలువైన పుస్తకాలను బహుకరించారు. పేద విద్యార్థులకు, పోటీ ప్రపంచంలో నెగ్గెందుకు, బీ ఫార్మసీ విద్యార్థులకు జీప్యాట్ పరీక్షలో ప్రతిభ చూపెందుకు ఎంతగానో ఉపయోగపడుతాయని విభాగాధిపతి క్రాంతి రాజు తెలుపుతూ పుస్తకాలను బహుకరించిన తన స్నేహితుడికి ధన్యవాదములు తెలిపారు. పుస్తకాలు బహుకరించిన దాతను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య యు ఉమేష్ కుమార్ అభినందిస్తూ విశ్వవిద్యాలయ గ్రంథాలయానికి ఈ పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయని అలాగే విద్యావంతులు, మేధావులు విద్యార్థులకు పుస్తకాలు బహుకరించడానికి ముందుకు రావడం ఎంతో అభినందించాల్సిన విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డీ టూ వీసి డా హరికాంత్, కళాశాల ప్రిన్సిపాల్ డా కే శ్రీశైలం, సహాయ రిజిస్ట్రార్లు వై కిషోర్, పి ప్రసాద్, సూపరింటెండెంట్ ఆర్ భీమయ్య, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




**మునిపల్లి, ఫిబ్రవరి 13 ( ప్రజాదర్బార్ )**

మునిపల్లి మండల పరిధిలోని కంకోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ మీడియంలో పదవ తరగతి విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించి అన్ని సబ్జెక్టులను చాలా చక్కగా బోధిస్తూ వారి ప్రతిభను కనబరిచారు. బోధనలో చక్కటి నైపుణ్యం ప్రదర్శించిన పిల్లలకు హెచ్ఎం మాధురి మేడం బహుమతులను అందించడం జరిగింది. ప్రధానోపాధ్యాయురాలుగా నాజ్రీన్, డిఓగా మరియా తబస్సుమ్, ఎంఈఓగా ఆఫీఫా నుజా హత్ బాధ్యతలు నిర్వహించారు. ఉపాధ్యాయులుగా తహ తబస్సుమ్, తహ తహసీన్, మాదిహ, రేష్మ, తరన్నుమ్, ఆశ్ర, అతీఫా తహరీన్ మొదలైనవారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధురి ,ఉపాధ్యాయులు ఉమేష్, అజారుద్దీన్, రాములు,రఫత్ జమీల,ఫిరోజ్ యాస్మిన్, నసీమ్ బేగం, మహమ్మది అంజుమ్, ఎక్రానౌరీన్, సి ఆర్ పి శ్రావణి విద్యార్థులను ప్రోత్సహిస్తూ సహాయ సహకారాలు అందించారు.

# పార్టీలు వేరైనా తల్లి కొడుకులిద్దరూ కౌన్సిలర్లే

**ప్రజా దర్బార్/ తిరుమలగిరి ఫిబ్రవరి 13**



సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపాలిటీ ఎన్నికల్లో అరుదైన సంఘటన చోటు చేసుకుంది. వివరాలకు వెళితే తిరుమలగిరి మున్సిపాలిటీలో బత్తుల శకుంతల బి ఆర్ఎస్ పార్టీ నుండి నాలుగో వార్డ్ నుండి పోటీ చేసి విజయం సాధించగా, కుమారుడు బత్తుల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నుండి ఏడో వార్డు నుండి పోటీ చేసి విజయం సాధించారు.దీంతో ఒకే ఇంటి నుండి తల్లి కొడుకులు ఇద్దరు గెలవడంతో తిరుమలగిరి మండల వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. అలాగే వారిద్దరూ గెలవడంతో వారి వారి వార్డులలో సంబరాలు జరుపుకుంటున్న పార్టీ శ్రేణులు, కార్యకర్తలు.

# చరిత్రలో నిలిచిపోనున్న జూపల్లి రాజకీయ వ్యూహం



**ఎమ్మెల్యే జారే సహకారంతో మున్సిపాలిటీ పీఠం కైవసం**

**క్రమశిక్షణ కలిగిన జూపల్లి సైన్యంతో ప్రతిపక్షాల కుట్రలు భగ్నం**

**అశ్వారావుపేట మున్సిపాలిటీలో 22 వార్డులకు గాను 17స్థానాలతో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం**

**రెండున్నర దశాబ్దాలుగా ఓటమి ఎరుగని రాజకీయ వ్యూహకర్త జూపల్లికి మరో ఘన విజయం.**

**అశ్వారావుపేట, ఫిబ్రవరి 13 ప్రజాదర్బార్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీలో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయంతో అశ్వారావుపేట రాజకీయ చరిత్రలో మరో కీలక అధ్యాయం గా చెప్పుకోవచ్చు.ఎన్నో అడ్డంకులు, వ్యక్తిగత ఆరోపణలు, అంతర్గత విభేదాలు, ప్రతిపక్షాల కుట్రలు ఇవన్నీ మధ్య కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని నమోదు చేయడం వెనుక ఒకే పేరు వినిపిస్తోంది అదే ఓటమి ఎరుగని రాజకీయ వ్యూహకర్తగా పేరు ఉన్న జూపల్లి రమేష్ బాబు.22 వార్డులకు గాను 17 స్థానాలను కైవసం చేసుకోగ బారాస 2 స్థానాల్లో,బీజేపీ ఒక స్థానంలో ,స్వతంత్రులు 2 స్థానాల్లో గెలిచారు. కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజార్టీతో 17 స్థానాల్లో విజయం సాధించి మున్సిపాలిటీ పీఠాన్ని అధిరోహించటం వలన స్థానిక రాజకీయ సమీకరణాలను పూర్తిగా మారిపోయాయి.ఇది సాధారణ విజయం మాత్రం కానే కాదు అని రాజకీయ పరిజ్ఞానం ఉన్న ప్రతి ఒక్కరూ ఒప్పుకోవాల్సిందే!

**వ్యక్తిగత ఆరోపణల వర్షం... కానీ ఎక్కడ కూడా తడపడని వ్యూహం**

ఎన్నికల ముందు నుంచే ప్రతిపక్షాలు వ్యక్తిగత ఆరోపణలతో జిల్లా కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్ బాబు నీ టార్గెట్ చేస్తూ విమర్శిస్తూనే ప్రచారాన్ని వేడెక్కించాయి. సోషల్ మీడియా నుంచి వీధి సభల వరకు విమర్శల మోత మోగింది. కానీ వాటిని ఎదుర్కొనేందుకు జూపల్లి శిబిరం ఎంచుకున్న మార్గం మాత్రం ఒకటే గతంలో మనమేం చేసాం రానున్న రోజుల్లో ఏమి చేస్తాం అనే నినాదంతో అభివృద్ధి మంత్రం మాత్రమే వివరిస్తూ ప్రతిపక్షాల విమర్శలకు క్రమశిక్షణతో కూడిన ప్రశాంత వాతావరణంలో కార్యకర్తలు మెలిగిన తీరు, అనవసర ప్రతిస్పందనలు కాకుండా, క్రమశిక్షణతో కూడిన కేడర్ మేనేజ్మెంట్, వార్డు వారీగా ఓటర్ల విశ్లేషణ, బూత్ స్థాయిలో బలపరిచిన నెట్వర్క్ తో జూపల్లి వ్యూహమే విజయానికి బాటలు అని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.

**ఎమ్మెల్యే జారే సహకారం – వ్యూహానికి మరింత బలం**

ఈ విజయానికి ఎమ్మెల్యే జారే అందించిన సహకారం అంతా ఇంత కాదు నోటిఫికేషన్ వచ్చిన నాటినుండి మున్సిపాలిటీ పరిధిలోని తిష్ట వేసుకుని కూర్చున్నారు. ప్రతి గడపగడపకు స్వయంగా ఆయన వెళ్లి ప్రచారం చేసిన తీరు ఓటర్లను విశేషంగా ఆకర్షించింది. ఒకవైపు జూపల్లి రమేష్ బాబు, మరోవైపు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ వేరువేరుగా నిర్వహించిన ప్రచారం అమోఘం. వీరు ఇరువురు మున్సిపాలిటీలోని వెళ్ళని ఇంటి గడప లేదు,కలవని ఓటర్ లేరు అని అనటంలో ఎటువంటి సందేహం లేదు. ఇద్దరూ ప్రతిరోజు ఉదయం 6 గంటలకే ప్రచారం నిర్వహిస్తూ మధ్యాహ్న సమయంలో కార్యకర్తలతో వేరువేరుగా సమావేశాలు నిర్వహిస్తూ రచించిన రాజకీయ వ్యూహం గెలుపుకి అత్యంత కీలకమైంది. స్థానిక స్థాయిలో ఏర్పడే అసంతృప్తులను సమయానికి పరిష్కరించడం, అసమ్మతి వర్గాలను ఒకే వేదికపైకి తేవడం, అభ్యర్థుల ఎంపికలో సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకోవడం వంటి నిర్ణయాలు పార్టీ గెలుపు కు బాగా మేలు చేశాయి. ఎమ్మెల్యే జారే మరియు జూపల్లి సమన్వయం అశ్వారావుపేటలో కాంగ్రెస్కు బలమైన రాజకీయ అస్త్రంగా మారింది.

**క్రమశిక్షణతో నిలిచిన "జూపల్లి సైన్యం"**

ఈ ఎన్నికలలో మరో విశేషం కాంగ్రెస్ కార్యకర్తల క్రమశిక్షణ. వ్యక్తిగత విభేదాలను పక్కనబెట్టి, "విజయ లక్ష్యం" అనే నినాదంతో పని చేసిన కేడర్ ప్రతిపక్షాల వ్యూహాలను భగ్నం చేసింది.బూత్ కమిటీల పునర్వ్యవస్థీకరణ, మహిళా ఓటర్లపై ప్రత్యేక దృష్టి, యువతలో సానుకూల ప్రచారం ఇవన్నీ కాంగ్రెస్ పార్టీకి ఓట్లుగా మారాయి.

**రెండున్నర దశాబ్దాలుగా అపజయం ఎరుగని వ్యూహకర్త**

రెండున్నర దశాబ్దాలుగా స్థానిక రాజకీయాల్లో ఓటమి ఎరుగని వ్యూహకర్తగా జూపల్లి రమేష్ బాబు మరోసారి తన సామర్థ్యాన్ని నిరూపించుకున్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా,నిత్యం స్థానికంగా అందుబాటులో ఉండటం ఎటువంటి పరిస్థితుల్లో అయినా ఫోన్ చేస్తే స్పందించడం వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం ప్రజలతో అనుసంధానం కొనసాగించడం ఆయన ప్రత్యేకతగా చెప్పాలి.ప్రతిపక్షాలు పది మంది స్టార్ లీడర్స్ లాంటి స్థానిక నాయకులతో ప్రచారం నిర్వహించిన ఎన్ని అబండాలు వేసినా, నిరాధారణ ఆరోపణలు చేసినా, ఎక్కడా కూడా ప్రతిపక్షాలను విమర్శించకుండా ఎమ్మెల్యే జారేతో తాను ఒక్కడే ఎన్నికల ప్రచారాన్ని భుజస్కందాలపై వేసుకొని అభివృద్ధిని మాత్రమే వివరిస్తూ వెళ్లిన తీరు ప్రజలకు బాగా ఆకట్టుకుంది.అందుకే చివరికి ఓటరు తీర్పు మాత్రం ఆయనకు మద్దతుగా నిలిచింది. ఈ విజయం ఆయన రాజకీయ వ్యూహం, క్రమశిక్షణ, సమన్వయం కలయిక తో జూపల్లి రమేష్ బాబు మరోసారి స్థానిక రాజకీయాల్లో తనదైన రాజకీయ ముద్ర వేసుకొని ఎదురులేని నేతగా చరిత్రలో నిలిచిపోయారు అని చెప్పటంలో ఎటువంటి అనుమానం లేదు.

# ఇ.పట్నం గడ్డ.. బిఆర్ఎస్ అడ్డా...!

**బిఆర్ఎస్ 13, కాంగ్రెస్ 8, బిజెపి 2, స్వతంత్ర 1. చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను కైవసం చేసుకొనున్న బిఆర్ఎస్**

**ప్రజాదర్బార్, ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 13:**

మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో భాగంగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ శేరిగూడలోని శ్రీ ఇందు కళాశాలలో ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఎన్నికల లెక్కింపు ప్రక్రియ శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి ప్రారంభం కాగా, ఎన్నికల లెక్కింపును రెండు రౌండ్స్ గా విభజించి లెక్కించారు. మొదటి రౌండ్ లో 1వ వార్డు నుంచి 12 వరకు, రెండవ రౌండ్ లో 13 వార్డు నుంచి 24 వార్డు గా ఫలితాలు లెక్కించారు. అధికార కాంగ్రెస్ (8), బిఆర్ఎస్(13) మధ్య నువ్వా నేనా అంటూ హోరాహోరి పోరు సాగింది.

బిజెపి (2), కాంగ్రెస్ రెబల్ (స్వతంత్ర) (1) విజయం సాధించాయి. కాగా వార్డుల వారీగా మొదటి రౌండ్ ఫలితాలు ఇలా ఉన్నాయి 1వ వార్డు (బిజెపి) ముత్యాల శ్యామల భాస్కర్, 2వ వార్డు (కాంగ్రెస్) నీళ్ల






భాను బాబు, 3వ వార్డు స్వతంత్ర అభ్యర్థి (కాంగ్రెస్ రెబల్ ) దాసరి మురళి, 4వ వార్డు (బిఆర్ఎస్) కొండ్రు ప్రవీణ్ కుమార్, 5వ వార్డు (బిఆర్ఎస్) జెర్కొని మమత రాజు, 6వ వార్డు (కాంగ్రెస్) అమినా బేగం గౌస్, 7వ వార్డు (బిఆర్ఎస్) టేకుల సుదర్శన్ రెడ్డి, 8వ వార్డు (కాంగ్రెస్) వర్త్య రాందాస్ నాయక్, 9వ వార్డు (కాంగ్రెస్) దారు రాఘవేందర్ రావు, 10వ వార్డు (కాంగ్రెస్) దొంతారామని భార్గవి రాజు ముదిరాజ్, 11వ వార్డు (బిఆర్ఎస్) కొండ్రు శ్రీలత రాంబాబు, 12వ వార్డు (బిఆర్ఎస్) కొండిగారి త్రిలోక్, 13వ వార్డు (కాంగ్రెస్) ఇందూరి శ్రీనివాస్, 14వ వార్డు (కాంగ్రెస్) ఎదుల విజయలక్ష్మి, 15వ వార్డు (బిఆర్ఎస్) క్యామ శంకర్, 16వ వార్డు ఆల్వాల్ జ్యోతి వెంకట్ రెడ్డి, 17వ వార్డు (బిఆర్ఎస్) మడుపు లక్ష్మమ్మ, 18వ వార్డు (బిజెపి) సిద్ధం భానుప్రియ, 19వ వార్డు (బిఆర్ఎస్) ఆకుల యాదగిరి, 20వ వార్డు (బిఆర్ఎస్) మంద జయమ్మ మహేష్, 21వ వార్డు (బిఆర్ఎస్) చిలుకల బుగ్గరాములు, 22వ వార్డు (కాంగ్రెస్) కప్పరి స్రవంతి చందు, 23వ వార్డు నీలం శ్వేతా భాను, 24వ వార్డు (బిఆర్ఎస్) గూడూరు గిరీష్ ఇబ్రహీంపట్నంలో విజయం సాధించారు.

చైర్మన్ వైస్ చైర్మన్ బిఆర్ఎస్ కైవసం.. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ జయకేతనం ఎగురవేసి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను కైవసం చేసుకొనున్నారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి తన తండ్రికి తగ్గ తనయుడిగా మరోసారి తన సత్తాను చాటుకున్నారు. ఇబ్రహీంపట్నం గడ్డపై మరోసారి గులాబీ జెండా ఎగరనుందని చెప్పకనే చెప్పారు. కాంగ్రెస్ పార్టీపై ఉన్న వ్యతిరేకత ఈ ఫలితాల ద్వారా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ప్రజలు తమ తీర్పును స్పష్టంగా తెలియజేశారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ ఆర్థిక సహాయం అందజేత

**ఎల్హెచ్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాణావత్ శంకర్ నాయక్**



**వెల్దండ, ఫిబ్రవరి 13 (ప్రజాదర్బార్) :**

మండల పరిధిలోని మల్లయ్య గుండు తండాకు చెందిన మాజీ ఉప సర్పంచ్ రాత్లావత్ గోపాల్ అనారోగ్యంతో ఇటీ వల మరణించారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు,లంబాడి హక్కుల పో రాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నాయ కుడు బాణావత్ బాణావత్ శంకర్ నాయక్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.3 వేల రూపాయ లు అందజేశారు.ఈ కార్యక్రమంలో చెదురుపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ దస్సింగ్ నాయక్ పోచమ్మ గడ్డ తండా సర్పంచ్ మణిపాల్ నాయ క్ ఉబల గట్టు తండ సర్పంచ్ కేసీయా నాయక్ మాజీ సర్పంచ్ సాజీయా నాయక్.ఉపసర్పంచ్ వెంకట్రామ్ లక్ష్మణ్ నాయక్ సేవ్య నాయక్.తది తరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీలో భారీ చేరికలు

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన నందనం దివాకర్**



**ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి,13**

రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి రంగారెడ్డి నగర్ లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రంగా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యువత భారతీయ జనతా పార్టీలో చేరారు అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సికింద్రాబాద్ మహంకాళి జిల్లా ఇన్చార్జ్ నందనం దివాకర్ పాల్గొన్నారు అనంతరం బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పనులను ప్రతి ఒక్కరికి వివరించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో, డివిజన్ అధ్యక్షులు బుర్ర మణికంఠ, శ్యామ్, నారాయణ గౌడ్, నర్సింగ్ రావు, రామానుజ, తదితరులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్ట ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటా..

**జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్**



**ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి, 13**

మీ ఆశీస్సులతోనే హ్యాట్రిక్ (యాక్టీవ్) కార్పొరేటర్గా 15 సంవత్సరాలు రాజకీయంగా సేవలందించా.. మా తల్లిదండ్రులు కొలుకుల (బండి) సత్యనారాయణ కొలుకుల లక్ష్మి గార్లు నాకు జన్మనిస్తే.. జగద్గిరిగుట్ట డివిజన్ పురప్రజలు రాజకీయంగా నాకు పునర్జన్మని ఇచ్చారు. మీ ఆశీస్సులతోనే మూడు పర్యాయాలు హ్యాట్రిక్ కార్పొరేటర్గా గెలిపించినందుకు పాదాభివందనాలు తెలియజేసుకుంటూ.. రాజకీయంగా విశిష్ట సేవలందించడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. శ్రీ వెంకటేశ్వర స్వామి,శివయ్య దీవెనలతో జగద్గిరిగుట్ట ప్రజల కుటుంబ సభ్యుడిగా మెదిలే గొప్ప భాగ్యం నాకు కలిగింది.. రాజకీయంగా ఎన్నో సవాళ్లు, ఆటుపోట్ల ఎదుర్కొంటూ మన డివిజన్ ప్రజలే నా బలం..బలగం..అంటూ నేటి వరకు ముందుకు సాగాను.. భవిష్యత్తులో కూడా మీకు సేవలు చేయాలనే దృఢ సంకల్పంతో,మీ ఆదరాభిమానాలతో ముందుకు రావాలని అనుకుంటున్నాను.. మరో మారు.. మీ ఆశీస్సులు కోరే.. మీ సేవకుడు కొలుకుల జగన్.

# ఇందిరమ్మ బిల్లులు రాకుండా అడ్డుకుంటున్న మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ పంచాయతీ సెక్రెటరీ

**ఆమనగల్ ప్రతినిధి ఫిబ్రవరి 13 ప్రజా దర్బార్**

ఆమనగల్ మండలంలోని ప్రత్యేక క్లస్టర్ ఎంపికైనటువంటి ఆమనగల మండలంలోని పోలపల్లి గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైనను మంజూరైన ఇండ్లు స్లాబులు పూర్తిచేసుకుని సిద్ధంగా ఉన్న నేపథ్యంలో ఇందిరమ్మ అధికారులు ఇందిరమ్మ ఇంజనీర్ శాలిని ఎట్ఎ ఇంజనీర్ శైలజ అభివృద్ధి అధికారిని కుసుమ మాధురి పూర్తి అయినటువంటి ఇండ్లకు బిల్లులు చెల్లించకుండా ఆ గ్రామంలోఉన్నటువంటి మాజీ ప్రజా ప్రతినిధుల మాటలు విని బీదవారికి బిల్లులు చెల్లించకుండా జాప్యం చేస్తున్నారని సర్పంచ్ ఒగ్గు వెంకటయ్య గ్రామ ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ దారెడ్డి లక్ష్మీ. కృష్ణారెడ్డి దేవేందర్ ఒగ్గు బలరాం భగవాన్ రెడ్డి వెంకటయ్య బాలకృష్ణ జంగయ్య శేఖర్ గౌడ్ జంగయ్య మాధవి ఒగ్గు యాదయ్య ఒరుకుప్పల కృష్ణయ్య బాలకృష్ణయ్య సుభాషిని ఇందిరమ్మ బిల్లులు రానివారు సంబంధిత చర్య తీసుకొని తక్షణమే ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని సంబంధిత అధికారులకు వినతి పత్రం అందజేశారు . సంబంధిత ఎండిఓ గారిని వివరణ అడగడానికి ఫోన్ చేయగా ఫోను లిఫ్ట్ చేయలేదు.



### రైతులు,కూలీలకు

# భద్రతా చర్యలపై శిక్షణ



**ముత్తారం,ఫిబ్రవరి13(ప్రజాదర్బార్)**

మండలంలోని కేశనపల్లి గ్రామంలో ఆర్ఎ ప్రాజెక్టు ఆధ్వర్యంలో శుక్రవారం రైతులు,కూలీలకు భద్రతా చర్యలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్ ఏ ప్రాజెక్టు ఫీల్డ్ ఆఫీసర్ ఎస్.రాజశేఖర్ మాట్లాడుతూ కూలీల ఆరోగ్యం భద్రత అత్యంత ముఖ్యమని తెలిపారు.రైతులు తమ వద్ద పనిచేస్తున్న కూలీల వివరాలు,జీతభత్యాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని సూచించారు.అలాగే రైతులు మరియు కూలీలు తప్పనిసరిగా వ్యక్తిగత భద్రతా పరికరాలు (గ్లౌజు) ధరించాలని,ఫస్ట్ ఎయిడ్ కిట్‌ను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు.పురుగుమందుల ఖాళీ డబ్బాలను విచ్ఛిన్నం చేసి సురక్షితంగా నిర్వహించాలన్నారు.ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతుందని రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెగడ తిరుమల--కుమార్,ఉప సర్పంచ్ సింగనవేన సదయ్య,గ్రామ రైతులు,కూలీలు తదితరులు పాల్గొన్నారు.

### 15న సంత్ సేవాలాల్

# జయంతి వేడుకలు నిర్వహించాలి



**నిజాంసాగర్ (జుక్కల్) ఫిబ్రవరి 13, ప్రజాదర్బార్:**

ఈనెల15వ తేదీ ఆదివారం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని మహమ్మద్ నగర్ మండల ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం అధ్యక్షులు రామావత్ గోపిసింగ్ అన్నారు.శుక్రవారం మహమ్మద్ నగర్ మండల కేంద్రంలో బంజారా నాయకులతో కలిసి మాట్లాడారు. శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి సందర్భంగా ప్రతి తండాల్లో జగదంబ, సేవాలాల్ మహారాజ్ మందిరంలో భోగ్ భండార్ కార్యక్రమం ఘనంగా జరుపుకోవాలని గిరిజనులకు సూచించారు.మహమ్మద్ నగర్ మండల కేంద్రంలో 11.30 గంటలకు భోగ్ భండార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని,ఈ కార్యక్రమాన్ని బంజారా నాయకులు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు లోక్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల సమస్యల

# పరిష్కారమే నా ప్రధాన లక్ష్యం

**బి.ఆర్.ఎస్.ఎల్. పి. విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద..**

**ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్,ఫిబ్రవరి, 13**

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బి.ఆర్.ఎస్.ఎల్. పి . విప్. కె.పీ. వివేకానంద్ నిత్యం తన నివాసంలో నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి వచ్చిన వివిధ సమస్యలు, వినతులను స్వీకరించారు.

ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. నీరు, రహదారులు, పారిశుధ్యం, విద్యుత్, పింఛన్లు, తదితర అంశాలపై వచ్చిన ఫిర్యాదులను శ్రద్ధగా విని, సంబంధిత అధికారులకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే, నియోజకవర్గ ప్రజలు తమ కుటుంబ, సామాజిక, ధార్మిక మరియు వివిధ శుభకార్యాల ఆహ్వాన పత్రాలను ఎమ్మెల్యే కి అందజేశారు. వాటిని సంతోషంగా స్వీకరించిన ఎమ్మెల్యే , వీలైనంత వరకు కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలతో కలిసి ఉంటానని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, సంక్షేమ సంఘాల సభ్యులు, అభిమానులు మరియు ప్రజలు పాల్గొన్నారు.



# శివపార్వతుల కళ్యాణం చూద్దాం రారండి

**నేడు నుంచి 14,15,16**

**మూడు రోజులు పాటు ఉత్సవాలు**

**అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 13 (ప్రజాదర్బార్)**

మృత్యుంజయ ఆలయంగా ప్రసిద్ధి చెందిన అన్నపురెడ్డిపల్లి కేంద్రంలోని శ్రీభ్రమరాంబ శ్రీమల్లికార్జునస్వామి ఆలయం మహా శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైంది. ఈరోజు నుంచి అనగా 14,15,16 మూడ్రోజులపాటు జాతర జరుగనుంది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచే కాకుండా ఖమ్మం, ఏపీలోని పలు జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకోనున్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ మేనేజరు పీవీ రమణ, ఛైర్మన్ మల్లెల నరసింహారావు తెలిపారు. ఆర్టీసీ సహకారంతో కొత్తగూడెం, సత్తుపల్లి డిపోల నుంచి ప్రత్యేక బస్సు సర్వీసులు నడపనున్నారు. చారిత్రక ఆలయం పచ్చని పైర్ల మధ్య, చుట్టూ కొండలతో ప్రకృతి రమణీయతను సంతరించుకున్న ఈ శివాలయం కాకతీయుల కాలం నాటిది అని నానుడి.



అతి పురాతన శిథిలమైన ఈ ఆలయాన్ని 2006లో పునః నిర్మించారు. సుమారు రూ.1.5 కోట్లతో 108 శివలింగాలతో కూడిన పెద్ద శివలింగాకారంలో నిర్మించారు. కల్యాణ మండపం, పుష్కరిణి, నవగ్రహాలను ఏర్పాటు చేశారు. ఎత్తైన శివపార్వతుల విగ్రహం, పంచరుషులతో కూడిన దక్షిణామూర్తి విగ్రహాలు, మహా మృత్యుంజయస్వామి, భక్త కన్నప్ప, అభయాంజనేయస్వామి విగ్రహాలు, నందీశ్వరుడి విగ్రహం కనువిందు చేస్తున్నాయి.

**15న శివపార్వతుల కళ్యాణం**

ఉత్సవాల్లో భాగంగా మొదటిరోజు మంగళ తోరణాలంకరణ, యాగశాల ప్రవేశం, గణపతి పూజ, ధ్వజారోహణం, ప్రత్యేక అర్చనలు, అభి షేకాలు నిర్వహిస్తారు. ఫిబ్రవరి 15న మహాశి వరాత్రి పురస్కరించుకొని గ్రామోత్సవం, ఎదుర్కోలు ఉత్సవం, రాత్రి 10 గంటల సమయంలో శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తారు. ఆఖరిరోజు సోమవారం ప్రత్యేక హోమాలు, పూర్ణాహుతి, ధ్వజ అవరోహణం, త్రిశూల స్నానం, రథోత్సవం, పర్యంకోత్సవంతో ఉత్సవాలు ముగియనున్నాయి.

# హుస్నాబాద్ మున్సిపాలిటీ హస్తగతం

**భారీ మెజార్టీ 16వార్డులు సాధించిన కాంగ్రెస్..**

**4 వార్డులకే పరిమితమైన బిఆర్ఎస్**

**ఖాతా తెరవని బిజెపి..!**

**ప్రభావం చూపని స్వతంత్ర అభ్యర్థులు..!**




**హుస్నాబాద్ ఫిబ్రవరి 14 ప్రజాదర్బార్**

హుస్నాబాద్ మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ జయభేరి మోగించింది మొత్తం 20 వార్డులకు గాను జరిగిన ఎన్నికలలో 16 వార్డులలో విజయం సాధించి మున్సిపల్ ఛైర్మన్ పీఠాన్ని కాంగ్రెస్ ఖాతాలో వేసుకుంది స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో ఈ విజయం సాధ్యమైంది ప్రతిపక్ష పార్టీ అయినా టిఆర్ఎస్ నాలుగు వార్డులలో గెలిచి స్వల్ప స్థానాలకే పరిమితమైంది ఇక బిజెపి ఖాతా కూడా తెరవలేదు ఈ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులు ప్రభావం చూపలేకపోయారు మొత్తానికి ‘ గత రెండు సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధే కాంగ్రెస్ విజయానికి కారణమైంది.హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థుల వివరాలు కాంగ్రెస్ వరుసగా ఒకటవ వార్డు నుండి చెన్నబోయిన అనూష,రెండవ వార్డు బూరుగు లత,మూడవ వార్డు కొండా రజిత నాలుగవ వార్డు పిల్లి తిరుపతి ఐదవ వార్డు బొలిశెట్టి రాజు, ఆరవ వార్డు భూక్య సంపత్ నాయక్ ఏడవ వార్డు చిత్తారి పద్మ ఎనిమిదో వార్డు కాశపోయిన సరిత కాంగ్రెస్ అభ్యర్థులుగా గెలుపొందారు. 9వ వార్డు నుండి గడిపే సంపత్ కుమార్ బిఆర్ఎస్, పదవ వార్డు సావుల మంజుల కాంగ్రెస్, 11 వ వార్డు పూదరి వరప్రసాద్ కాంగ్రెస్, 12వ వార్డు కేశవని రమేష్ కాంగ్రెస్, 13వ వార్డు బొల్లి శ్రీనివాస్ బిఆర్ఎస్, 14 వ వార్డు దండి లక్ష్మి కాంగ్రెస్, 15 అవార్డు ఆకుల రజిత కాంగ్రెస్, 16 అవార్డు వైద్యం కిరణ్ కాంగ్రెస్, 17వ వార్డు గాదేపాక రవీందర్ బిఆర్ఎస్, 18 వ వార్డు వాలసుప్రజ బిఆర్ఎస్, 19వ వార్డు బత్తుల స్వరూప కాంగ్రెస్, 20 వార్డు గోపగోని శోభన్ బాబు కాంగ్రెస్ గెలుపొందారు.గెలుపొందిన అభ్యర్థులకు రిటర్నింగ్ అధికారులు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.

**హుస్నాబాద్ మున్సిపల్ ఛైర్మన్ రేసులో దండి లక్ష్మి..?**



హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించడంతో మున్సిపల్ పీఠం ఎవరికి వరుస్తుందని కాంగ్రెస్ అధిష్టానం డైలామా లో పడింది.కాంగ్రెస్ సీనియర్ నేత జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ కేడం లింగమూర్తి 17 వ వార్డులో ఓటమి పాలు కావడంతో ఎస్సీ జనరల్ కు కేటాయించిన మున్సిపల్ పీఠం నుండి కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి 14వ వార్డు నుంచి గెలిచిన దండి లక్ష్మిని ఛైర్మన్ గా నియమిస్తుందా అనే ధోరణిలో కాంగ్రెస్ పార్టీ యోచిస్తున్నట్లు సమాచారం..? ఏది ఏమైనప్పటికీ కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి లోబడి ఛైర్మన్ ఎన్నిక జరుగుతుందని పార్టీ వర్గాలు తెలిపాయి ఇదంతా ఈ నెల 16న ఛైర్మన్ వైస్ ఛైర్మన్ ఎవరన్నది తేలిపోనుంది.

### ఆమనగల్ మున్సిపాలిటీలో

# తెలంగాణ రాష్ట్ర సమితికి మెజారిటీ

**15 వార్డులకు గాను.**

**భారత భారతీయ జనతా పార్టీ.6**

**తెలంగాణ రాష్ట్ర సమితికి 8.**

**కాంగ్రెస్ 1 సీటు కైవసం**

**ఆమనగల్ ప్రతినిధి ఫిబ్రవరి 13 ప్రజా దర్బార్**

ఆమనగల్ మున్సిపాలిటీలో ఎంతో ప్రతిష్టకరమైనటువంటి మున్సిపల్ ఎన్నికలు భారత రాష్ట్ర సమితి భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎంతో రసవత్తరంగా ఎన్నికల ప్రచారాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని పరిపాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ పథకాలు అమలు చేయడం జరిగినదని ప్రజలు మమ్ములను గెలిపించినట్లయితే ఆమనగల్ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా ఎలాంటి సమస్యలు లేకుండా తీర్చి దిద్దుతామని ఎమ్మెల్యే నాయకత్వంలో ఆమనగల్ పట్టణ ప్రజలకు అభయమిచ్చారు ఈ అభ్యర్థులను ఎంపిక చేయడం సరైన నాయకత్వ అభ్యర్థులు ప్రజలకు అనుకూలంగా లేకపోవడం కార్యకర్తల మనోభావాలను నాయకులు అర్థం చేసుకోకపోవడం అసంతృప్తితో లో కార్యకర్తలు ఉండడం హడావుడే తప్ప ఆలోచనలేని కార్యక్రమాలు చేయడం వలన ప్రజలు పదవ వార్డులో అనిత శ్రీనివాస్ రెడ్డికి కౌన్సిలర్గా దీవించడం జరిగినది. భారతీయ జనతా పార్టీ పట్టణాన్ని 30 సంవత్సరాలగా వేలినటువంటి నాయకులు అన్ని రంగాల్లో పట్టణాన్ని



అభివృద్ధి చేశామనే ప్రజల ప్రజలకు అనుకూలంగా పనులు చేశామని భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రజల మన్నలను పొందారు కానీ ప్రజలు మాత్రం ఆరు కౌన్సిలర్ సీట్లకే కైవశం చేయడం జరిగినది కానీ టిఆర్ఎస్ నాయకులు పార్టీలకు అతీతంగా లైన్స్ క్లబ్ సేవకులు సమాజసేవకులు పాపిశెట్టి రామకృష్ణ టిఆర్ఎస్ పార్టీ బలంతో కాకుండా తన వ్యక్తిగత పరిచయాలతో సేవా కార్యక్రమాలు ముందుంచి తనదైన ప్రజల ముందుకు వెళ్లిన నేపథ్యంలో టిఆర్ఎస్ పార్టీకి 8 సీట్లు కైవసం చేసుకోవడం జరిగినది కావున 16వ తేదీన ఛైర్మన్ వైస్ ఛైర్మన్ కౌన్సిలర్లు ప్రమాణస్వీకారం మరియు కోఆప్షన్ సభ్యుల ఎన్నికలు నిర్వహించడం జరుగుతున్నది అప్పుడు వారి అభివృద్ధి ఎలా ఉందో తెలుసుకోవాల్సిన అవసరం పట్టణ ప్రజలు వేచి చూడాల్సిందే.

# మొక్కల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**సర్పంచ్ దున్నా శ్రీనివాస్**

**నడిగూడెం ప్రజా దర్బార్ న్యూస్**

మొక్కల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ వహించి నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు పెంచాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలోని నర్సరీలో మొక్కల పెంపకంకు సంబంధించిన పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కలు పెంపకంలో జాగ్రత్తలు పాటించి, వేసవికాలం దృష్ట్యా నర్సరీలో నాటిన మొక్కలకు ఉదయం సాయంత్రం వాటర్ స్ప్రే చేసి, ప్రతి మొక్కను సంరక్షించాలని వన సేవకురాలు లక్ష్మికి సూచించారు.ప్రతి ఒక్కరు తమ ఇళ్లలో చెట్లను నాటి పర్యావరణ సమతుల్యాన్ని కాపాడాలని కోరారు.



### 18వ వార్డు ఓటర్లతో విజయానందాన్ని

# పంచుకుంటున్న తిరుమల శెట్టి వెంకన్న బాబు

**123 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం**

**అశ్వారావుపేట ఫిబ్రవరి 13 ప్రజాదర్బార్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగించింది. మొత్తం 22 సీట్లకు గాను 17 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించగా 18 వ వార్డు అభ్యర్థి వెంకన్న బాబు 123 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. గెలిచిన అనంతరం వార్డు ప్రజలతో తన ఆనందాన్ని పంచుకున్నారు ఈ సందర్భంగా ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి వారికి ఓటు వేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు మీకు ఇచ్చిన వాగ్దానాలను అన్నిటిని తూచా తప్పకుండా నెరవేరుస్తాను అని ఎల్లప్పుడూ మీ వెంటే ఉంటాను అని మీకు అందుబాటులో ఉండి మీ సమస్యలను పరిష్కరిస్తాను అని “ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను అని 8వ వార్డును అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తాను అని తాగునీరు, రోడ్లు, కాలువలు వంటి ప్రాథమిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తాను” అని తెలిపారు. ఈ క్రమంలో వార్డు ప్రజలు కౌన్సిలర్ వెంకన్న బాబుకు పూలమాలతో సత్కరించి తినిబండరాలు తినిపించి ఇంకా ఎలాంటి విజయాలు ఎన్నో సాధించాలి అని కోరుకుంటున్నాము అన్నారు.తన వెంట బంధువులు, స్నేహితులు కాంగ్రెస్ కార్యకర్తలు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





### సరస్వతి దేవి ఆలయంలో

# ఘనంగా మూలా నక్షత్రం పూజలు

**జగిత్యాల, ఫిబ్రవరి13, (ప్రజాదర్బార్)**

జగిత్యాల పట్టణ సమీపంలోని నూకపెల్లి సరస్వతి నగర్ లో కొలువై ఉన్న చదువు తల్లి శ్రీ జ్ఞాన ధ్యాన విజ్ఞాన సరస్వతి దేవాలయం లో అమ్మవారి జన్మ నక్షత్రం అయిన మూల నక్షత్రం సందర్భంగా ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు ఈ పూజల్లో భాగంగా ఉదయం అమ్మవారికి సుప్రభాత సేవ చేశారు తదుపరి అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు తరువాత విచ్చేసినటు వంటి భక్తులకు దర్శనమిచ్చారు తదుపరి తీర్థ ప్రసాద వితరణ చేశారు తదుపరి ఉదయం 9 గంటలకు సరస్వతి హోమం నిర్వహించారు ఈ కార్యక్రమంలలో చిన్నపిల్లలకు అక్షరాభ్యాసంలు ఘనంగా నిర్వహించారు మద్యాహన్నం 12 గంలకు విచ్చేసినటువంటి భక్తులకు ఆలయ కమిటీ వారిచే మహా ప్రసాదంగా అన్న ప్రసాద వితరణ చేశారు 400 పైగా భక్తులు ఈ అన్న ప్రసాదాన్ని స్వీకరించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆలయ సెక్రటరీ బండారి వేణుగోపాల్ రావు,ఏలిమిళ్ల సత్తయ్య ,గంప రాములు, బోనగిరి సురేష్ కుమార్, చకినం ప్రసాద్, కృష్ణారావు, బాపురెడ్డి, దశరథం ,శ్రీలత భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# కల్వకుర్తి మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం



**కల్వకుర్తి ఫిబ్రవరి 13( ప్రజాదర్బార్ )**

కల్వకుర్తి పట్టణ ప్రజలు మున్సిపల్ ఎన్నికలలో అధికార కాంగ్రెస్ పార్టీకి చెయ్యెత్తి జై కొట్టారు. అధికార కాంగ్రెస్ పార్టీ 22 వార్డులలో 13 వార్డులలో విజయ ఢంకా మోగించింది. గట్టి పోటీ ఇస్తుందనుకున్న బిఆర్ఎస్ పార్టీ కేవలం 3 స్థానాలకే పరిమితం కాగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు 5 స్థానాల్లో విజయం సాధించగా, స్వతంత్ర అభ్యర్థి 1 స్థానంలో గెలుపొందారు . 1,2,11,12,13 వార్డులలో బిజెపి అభ్యర్థులు విజయం సాధించగా 3, 14,19 వార్డులలో బిఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించారు. అధికార కాంగ్రెస్ పార్టీ 4,5,6,7,9, 10,15,16,17,18,20,21,22, వార్డులలో విజయం సాధించగా 8 ఎనిమిదవ వార్డులో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి, ఇండిపెండెంట్ అభ్యర్థి లలిత గణేష్ యాదవ్ విజయం సాధించారు. 1 వ వార్డు నుంచి బిజెపి అభ్యర్థి వరికుప్పల శ్రీరాములు, 2వ వార్డు నుండి బిజెపి అభ్యర్థి రేణుక, 3వ వార్డు నుండి బిఆర్ఎస్ అభ్యర్థి రాము, 4వ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థి హుమ్లి, 5వ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థి కరుణాకర్ రెడ్డి, 6వ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థి రేణుక, 7వ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థి బృంగి రత్నమాల, 8వ వార్డు నుండి స్వతంత్ర అభ్యర్థి కోడెల లలిత, 9వ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థి చిత్తారి ఎల్లమ్మ, 10వ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థి షేక్ ఎజాజ్, 11వ వార్డు నుండి బిజెపి అభ్యర్థి రామకృష్ణ, 12వ వార్డు నుండి బిజెపి అభ్యర్థి గుర్రాల జ్యోతి రాంభూపాల్ రెడ్డి, 13వ వార్డు నుండి బీజేపీ అభ్యర్థి బోడ నరసింహ, 14వ వార్డు నుండి టిఆర్ఎస్ అభ్యర్థి భావండ్ల మంజుల మధు, 15వ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థి కుడుముల అస్మిత చంద్రకాంత్ రెడ్డి, 16వ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థి పసుల లలిత, 17వ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థి శానవాజ్ ఖాన్, 18 వ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థి నజియా మక్బూల్, 19వ వార్డు నుండి ఎం.డి. షాహెద్, 20 వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థి చిమ్ముల లలితా శ్రీకాంత్ రెడ్డి, 21 వ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థి మబ్బు రామరాజు, 22వ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థి రాజేష్ గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీ నుండి ఛైర్మన్ అభ్యర్థి బృంగి రత్నమాల 7వ వార్డులో విజయం సాధించగా, బిఆర్ఎస్ ఛైర్మన్ అభ్యర్థి పోటీలో ఉన్న ఎడ్మ రాధిక పదవ 16 వ వార్డులో పరాజయం పాలయ్యారు. బిజెపి ఛైర్మన్ అభ్యర్థి గుర్రాల జ్యోతి 12వ వార్డులో విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ ఛైర్మన్ అభ్యర్థి బృంగి రత్నమాల భర్త, కాంగ్రెస్ నాయకులు బృంగి ఆనంద్ కుమార్ 13వ వార్డులో పోటీ చేయగా బిజెపి అభ్యర్థి బోడ నరసింహ చేతిలో ఓటమి చవిచూశారు. 10 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీ కల్వకుర్తి మున్సిపాలిటీని హస్తగతం చేసుకోవడంతో కాంగ్రెస్ శ్రేణులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.

### ఆరో వార్డు కౌన్సిలర్‌గా గెలిచిన

# భూక్య సంపత్ నాయక్..!

**అభినందించిన ఆల్ ఇండియా**

**బంజారా సేవా సంఘం**

**జిల్లా అధ్యక్షులు ధరావత్ తిరుపతి నాయక్**



**హుస్నాబాద్ ఫిబ్రవరి 14 ప్రజా దర్బార్**

కాంగ్రెస్ పార్టీ గిరిజన నాయకుడు హుస్నాబాద్ మున్సిపల్ సాధారణ ఎన్నికల్లో ఆరవ వార్డు నుంచి గెలుపొందిన భూక్య సంపత్ నాయక్ ను ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు గిరిజన నాయకులు దారావతు తిరుపతి నాయక్ మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు.ఈ సందర్భంగా గిరిజన నాయకుడిగా మంచి పేరు సంపాదించుకున్న సంపత్ నాయక్ ఆరవ వార్డులో గెలుపొందడం హర్షించదగ్గ విషయమనిఆయన అన్నారు అనంతరం కౌన్సిలర్ గా గెలుపొందిన సంపత్ నాయక్ మాట్లాడుతూ ఆరవ వార్డు అభివృద్ధికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటానని,నన్ను నమ్ముకుని గెలిపించిన వార్డు సబ్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని వార్డు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని రాష్ట్ర మంత్రి స్థానిక ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

వల్లాపురంలో ప్రకృతి వ్యవసాయంపై

# అవగాహన ర్యాలీ



**నడిగూడెం ప్రజా దర్బార్ న్యూస్**

నడిగూడెం మండలం వల్లాపురం లో నడిగూడెం కు చెందిన కిసాన్ సేవా రత్న, ప్రకృతి వ్యవసాయ ప్రచారకర్త డాక్టర్ మొలుగూరి గోపయ్య (గోపి ) ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం-మనందరి భాద్యత, నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యం, పంట ఆరోగ్యమే మన ఆరోగ్యం, జీవామృతం నేలకు అమృతం, ఆవు మూత్రం పేడతో తెగుళ్ల నివారణ, లాంటి నినాదాలతో గ్రామంలోని వీధుల్లో తిరుగుతూ వినూత్నంగా ప్రచారం చేశారు. అనంతరం వచ్చే వానాకాలం నుండి ఒక అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ కేశగాని సరిత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వనం సత్యనారాయణ, రైతులు బజ్జూరి వీరారెడ్డి, బజ్జూరి అచ్చిరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీకరుణలత, మధుసూదన్ రెడ్డి, నాగరాజు, శ్రీలక్ష్మి, సుబ్బారావు, శంకర్, రాజశేఖర్, అంగన్వాడీ కార్యకర్తలు గోవిందమ్మ, మైభూబీ, ఆశ కార్యకర్తలు ప్రమీల, నసీమ, సుశీల, విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్యాపేట మున్సిపల్ పీఠం

# కాంగ్రెస్ పార్టీ కైవసం



**సూర్యాపేట, ప్రజాదర్బార్:**

సూర్యాపేట మున్సిపల్ ఎలక్షన్ లో సూర్యాపేట పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పెద్ద పీఠ వేయడం జరిగింది. ఈ ఎన్నికలలో శుక్రవారం వెల్లడించింన ఫలితాలలో 48 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ 31, బిఆర్ఎస్ పార్టీ 11, బిజెపి పార్టీ 1, ఇండిపెండెంట్ 5 వార్డులు కైవసం చేసుకోవడం జరిగింది.

**సూర్యాపేట మున్సిపాలిటీ వార్డుల వారీగా వివరాలు :**

1వ వార్డు: బాణోత్ సైదులు నాయక్ (కాంగ్రెస్) 2వ వార్డు: తన్వీర్ హుస్సేన్ (కాంగ్రెస్), 3వ వార్డు: పడిదల సైదులు (బీఆర్ఎస్), 4వ వార్డు: భూక్యా జ్యోతి (బీఆర్ఎస్), 5వ వార్డు: ధరావత్ విజయ (బీఆర్ఎస్), 6వ వార్డు: చిలుముల సునీల్ రెడ్డి (కాంగ్రెస్), 7వ వార్డు:ఈద ప్రవీణ్ (బీఆర్ఎస్), 8వ వార్డు: పోతారాజు ఇందు శ్రీ (బీఆర్ఎస్), 9వ వార్డు: బండారు మంగమ్మ (కాంగ్రెస్), 10వ వార్డు: వెంకటి శేఖర్ రెడ్డి (కాంగ్రెస్), 11వ వార్డు:యెలుగురి ఇందిర (స్వతంత్ర), 12వ వార్డు: కోడి నాగరాజు (కాంగ్రెస్), 13వ వార్డు: భూక్యా కౌసల్య (కాంగ్రెస్), 14వ వార్డు: గాలి సాయి (బీఆర్ఎస్), 15వ వార్డు: పిల్లల భవాని రమేష్ (కాంగ్రెస్), 16వ వార్డు: షేక్ జహీర్ (కాంగ్రెస్), 17వ వార్డు: బైరాబోయిన శ్రీదేవి (కాంగ్రెస్), 18వ వార్డు: డా' వూర రాంమూర్తి (కాంగ్రెస్), 19వ వార్డు:పిడమర్తి కీర్తి (బీజేపీ), 20వ వార్డు: చెంచాల మణిలత శ్రీనివాస్ (కాంగ్రెస్), 21వ వార్డు: బోలాగని వీణ (కాంగ్రెస్), 22వ వార్డు: ఎల్గురి అలివేలు చంటిబాబు (కాంగ్రెస్), 23వ వార్డు: రెబల్ శ్రీను లక్ష్మి (కాంగ్రెస్), 24వ వార్డు: మన్నెం అరుణ మల్లేష్ (స్వతంత్ర), 25వ వార్డు: కోడి శిరీష శివ (స్వతంత్ర), 26వ వార్డు: పోలగాని మాధవి కృష్ణ (కాంగ్రెస్), 27వ వార్డు: చిలువేరు లక్ష్మి కాంతమ్మ (స్వతంత్ర), 28వ వార్డు: సంద్ర విజయ్ కుమార్ (కాంగ్రెస్), 29వ వార్డు: రాపర్తి భవాని (కాంగ్రెస్), 30వ వార్డు: నామ అరుణ (కాంగ్రెస్), 31వ వార్డు: కొండపల్లి దిలీప్ రెడ్డి (కాంగ్రెస్), 32వ వార్డు: కుంభం రాజేందర్ (కాంగ్రెస్), 33వ వార్డు: నాగుల వాసు (కాంగ్రెస్), 34వ వార్డు: తాహెర్ బిన్ మన్సూర్ (బీఆర్ఎస్), 35వ వార్డు: జ్యోతి శ్రీవిద్య (కాంగ్రెస్), 36వ వార్డు: షేక్ మంన్సూర్ బీ (కాంగ్రెస్), 37వ వార్డు: బైరు శైలేందర్ (కాంగ్రెస్), 38వ వార్డు: గుండూరి రమేష్ (స్వతంత్ర), 39వ వార్డు: దంతాల సాయిప్రియ (బీఆర్ఎస్), 40వ వార్డు: కొనతం రాజేష్ రెడ్డి(కాంగ్రెస్), 41వ వార్డు: ఎండీ షఫీఉల్లా (కాంగ్రెస్), 42వ వార్డు: అంగిరేకుల నాగార్జున (బీఆర్ఎస్), 43వ వార్డు: బత్తుల ఝాన్సీ రమేష్ (బీఆర్ఎస్), 44 వ వార్డు: గుణగంటి హేమ (కాంగ్రెస్), 45వ వార్డు: గుండూరి పావని (బీఆర్ఎస్), 46వ వార్డు: మొరిశెట్టి నివేదిత (కాంగ్రెస్), 47వ వార్డు: కుమ్మరికుంట్ల వేణు (కాంగ్రెస్), 48వ వార్డు: వెలుగు వెంకన్న (కాంగ్రెస్).

## ఉమా చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఏర్పాట్లు

**అల్వాల్, ఫిబ్రవరి 13 (ప్రజాదర్బార్):**

అల్వాల్ పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ ఉమా చంద్రమౌళీశ్వర స్వామి దేవాలయంలో ఈ 12 వ తేదీ నుండి 16 వ తేదీ వరకు మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాటు చేశామని నిర్వాహకులు పెద్ది శ్రీధర్ శర్మ తెలిపారు. శుక్రవారం ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కుంకుమార్చన రుద్ర హోమము జరిపారు. శనివారం 11 గంటలకు శ్రీ ఉమా చంద్రమౌళీశ్వర స్వామి వారి కళ్యాణం ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని తరించగలరని నిర్వాహకులు వెల్లడించారు.



# గెరిల్లా వీరుడికి ఘన నివాళి

-యువతలో జోష్ పెంచిన కార్యక్రమం

-శివాజీ జయజయధ్వానాలతో మారుమోగిన ఉత్తరాస్‌పల్లి గ్రామం

-అంబత్రేయ పీఠాధిపతి శ్రీ శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి

-శౌర్యం, స్వాభిమానం ప్రతీకకు ఉత్తరాస్‌పల్లిలో చిరస్మరణీయ ఘట్టం

-ఆధ్యాత్మికవేత్త భాస్కర యోగి

-ధర్మరక్షకుడు ఛత్రపతి శివాజీ

శివాజీ స్ఫూర్తితో యువతకు పిలుపు

ఆధ్యాత్మిక - రాజకీయ ప్రముఖుల సమక్షంలో శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ



**కొందుర్గు ఫిబ్రవరి 13(ప్రజాదర్బార్):-**

కొందుర్గు మండలం ఉత్తరాస్‌పల్లి గ్రామంలో హిందూ హృదయ సామ్రాట్, గెరిల్లా యుద్ధతంత్రంలో విదేశీయులకు ముచ్చెమటలు పట్టించిన మహా మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. శివాజీ జయజయధ్వానాలతో ఊరు మారుమ్రోగింది. యువత త్రివర్ణ పతాకాలు, కాషాయ జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించి కార్యక్రమ ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమానికి అంబత్రేయ క్షేత్రం పీఠాధిపతి శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి ముఖ్య అతిథిగా హాజరై శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా స్వామిజీ మాట్లాడుతూ… "దేశభక్తి, ధర్మరక్షణ, పరాక్రమం అంటే శివాజీ మహారాజ్. ఆయన జీవితం ప్రతి భారతీయునికి ఆదర్శం. యువత ఆయన స్ఫూర్తితో నడిస్తే దేశం శక్తివంతమవుతుంది" అని పేర్కొన్నారు. ఆధ్యాత్మికవేత్త భాస్కరయోగి మాట్లాడుతూ… శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, పరిపాలనా దక్షత, ప్రజల పట్ల చూపిన ప్రేమ అనన్యసామాన్యమని కొనియాడారు. గెరిల్లా యుద్ధతంత్రంలో ఆయన చూపిన ప్రతిభ ప్రపంచానికి మార్గదర్శకమైందన్నారు. హిందూ సంస్కృతి పరిరక్షణలో ఆయన పాత్ర చిరస్మరణీయమని వివరించారు. అలాగే శివాజీ మహారాజ్ మహత్తర వ్యక్తిత్వం వెనుక ఆయన తల్లి జిజాబాయి పాత్ర అత్యంత గొప్పదని పేర్కొన్నారు. జిజాబాయి చిన్ననాటి నుంచే శివాజీ మహారాజ్‌లో దేశభక్తి, ధర్మనిష్ఠ, నాయకత్వ లక్షణాలను పెంపొందించారని తెలిపారు. తల్లి ఇచ్చిన సంస్కారాలు మరియు విలువలే శివాజీ మహారాజ్‌ను గొప్ప చక్రవర్తిగా తీర్చిదిద్దాయని అన్నారు. భారతీయ సాంప్రదాయాలు, సంస్కృతి, ధర్మ పరిరక్షణలో తల్లుల పాత్ర ఎంతో కీలకమని ఈ సందర్భంగా వివరించారు.

కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. శివాజీ మహారాజ్ స్ఫూర్తితో సమాజ సేవలో ముందుండాలని, గ్రామాభివృద్ధి కోసం యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశభక్తి, ధర్మనిబద్ధత కలిగిన నాయకత్వం అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ హైందవ సామ్రాజ్య స్థాపకుడిగా భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. విదేశీ దండయాత్రలను ధైర్యంగా ఎదుర్కొని హిందూ ధర్మాన్ని రక్షించిన మహనీయుడిగా ఆయన నిలిచారని తెలిపారు. శివాజీ మహారాజ్ వీరత్వం, ధర్మ పరిరక్షణ, దేశభక్తి భావాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

అందే బాబయ్య, భూపాల చారి, పురుషోత్తం రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ… శివాజీ మహారాజ్ త్యాగస్ఫూర్తి, స్వాభిమాన భావం తరతరాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు. మోహన్ రావు, గోపాల్ రావు, మాణిక్య రెడ్డి, అంజిరెడ్డి, గ్రామ సర్పంచ్ గీత ఆనంద్ కుమార్, అశోక్, తమ్మల రాజు, మన్నే మల్లేష్, బోయ రాజు, రామరాజు, పొట్ట రామచంద్రయ్య, సత్యం, శివ కుమార్, గ్రామస్థులు, మహిళలు, యువకులు, కొందుర్గు మండలం నుంచి వివిధ గ్రామాల సర్పంచ్ లు, చుట్టుపక్కల గ్రామాల్లో నుండి హిందూ బంధువులు, శివ స్వాములు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విగ్రహ ఆవిష్కరణ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, శివతాండవ నృత్యాలు, దేశభక్తి గీతాలతో సభ ఉత్సాహభరితంగా సాగింది. గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఉత్తరాస్‌పల్లిలో శివాజీ విగ్రహ స్థాపనతో యువతలో దేశభక్తి చైతన్యం మరింత పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. మొత్తానికి ఉత్తరాస్‌పల్లి గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మికత -- దేశభక్తి సమ్మేళనంగా నిలిచింది. శివాజీ మహారాజ్ ఆశయాలు సాకారం చేయాలనే సంకల్పంతో గ్రామస్థులు ముందుకు సాగుతామని ప్రతిజ్ఞ చేశారు.

## తెలంగాణలో మ్రోగుతున్న

# ప్రమాద ఘంటికలు

యువతలో పెరుగుతున్న కార్డియాక్ మరణాలు

రెగ్యులర్ వ్యాయామం తప్పనిసరి అంటున్న వైద్యులు

ప్రతి పది మందిలో నలుగురికి గుండె పోటు ముప్పు

**కొత్తూరు, ఫిబ్రవరి 13 (ప్రజా దర్బార్):**

తెలంగాణలో ప్రజల జీవనశైలి విధానాల వల్ల వ్యాధులు విజృంభిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఆరోగ్య గణాంకాలను చూస్తే మనం ఎంత డేంజర్ జోన్ లో ఉన్నామో ఇట్టే తెలిసే పరిస్థితి కనిపిస్తుంది. ప్రతి పది మందిలో నలుగురికి గుండెపోటు ముప్పు పొంచి ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇక మరణాల్లో 42 శాతం గుండె సంబంధిత వ్యాధులే స్మోకింగ్, డ్రింకింగ్, జంక్ ఫుడ్ వల్ల యువతలో గుండె జబ్బుల ముప్పు పెరుగుతున్నవి. పని ఒత్తిడి నిద్రలేమి లాంటి సమస్యలు కారణాలే అంటున్నారు వైద్యులు. అయితే ఇటీవల కాలంలో వయస్సుతో సంబంధం లేకుండా గుండె సంబంధిత వ్యాధులు ప్రజల ప్రాణాలను బలి తీసుకుంటుండడం ఆందోళన కలిగిస్తుంది. ఒకప్పుడు వృద్ధులకు మాత్రమే పరిమితమైన గుండె జబ్బులు ఇప్పుడు పిల్లలు, యువత, మధ్య వయస్సులోనూ కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో గుండె సంబంధిత వ్యాధుల వల్ల సంభవిస్తున్న మరణాల రేటు గణనీయంగా పెరిగినట్లు కేంద్ర ప్రభుత్వం తాజా నివేదిక వెల్లడించింది. వైద్యపరంగా ధ్రువీకరించిన మరణాలు దాదాపు 42 శాతం గుండె రక్త ప్రసరణ సంబంధిత వ్యాధుల వల్లే సంభవిస్తున్నాయని కేంద్ర ప్రభుత్వం నివేదిక స్పష్టం చేసింది. గుండె పోటు, అధిక రక్తపోటు, పక్షవాతం లాంటి సమస్యలతోనే ప్రాణాలు కోల్పోతున్నారని నివేదిక చెబుతున్నది. ఇది రిజిస్ట్రర్ జనరల్ ఇండియా (ఆర్జిఐ) తాజాగా విడుదల చేసిన మెడికల్ సర్టిఫికేషన్ ఆఫ్ కాజ్ ఆఫ్ డెత్ (ఎంసిసిడి) 2023 నివేదిక ప్రకారం ఆసుపత్రుల్లో లేదా వైద్య పర్యవేక్షణలో మరణించిన ప్రతి 100 మందిలో 42 మంది గుండె సంబంధిత వ్యాధితులతో మృతి చెందుతున్నారు. జాతీయస్థాయిలో ఈ రేటు 30 నుంచి 36 శాతం మధ్య ఉండగా తెలంగాణలో ఇది మరింత ఎక్కువగా నమోదు కావడం వైద్య వర్గాలను విస్మయానికి గురిచేస్తుంది.



-యువతలో పెరుగుతున్న కార్డియాక్ మరణాలు.

నివేదికలో మలోక కీలక అంశం ఏమిటంటే గతంలో 60 ఏళ్లు దాటిన వారిలో ఎక్కువగా కనిపించే గుండె వ్యాధులు ఇప్పుడు 30 నుంచి 40 ఏళ్ల వయసులో గల వారిలో రాపిడ్ గా పెరుగుతున్నాయి. ముఖ్యంగా పురుషుల్లో మరణాల అధికంగా నమోదవుతున్నట్లు నివేదిక సూచిస్తుంది.

-మరణాల ధ్రువీకరణలో 12వ స్థానం.

2023 సంవత్సరంలో తెలంగాణలో 2లక్షల40వేలు మరణాలు నమోదయ్యాయి. వీటిలో కేవలం 92వేల 68 కేసులు (38. 4) శాతం మాత్రమే వైద్య పరంగా ధ్రువీకరించారు. మరణాల ధ్రువీకరణల రేటులో గోవా రాష్ట్రంలో 100 శాతం మరణాలు ధ్రువీకరణ జరుగుతున్నది. మహారాష్ట్ర 42.4 శాతం ధ్రువీకరణ జరుగుతుండగా తెలంగాణలో 38.4 శాతం మాత్రమే జరుగుతోంది. మరణాల ధ్రువీకరణలు మహారాష్ట్ర రెండవ స్థానంలో ఉండగా తెలంగాణ 12వ స్థానంలో నిలిచింది. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి వద్ద మరణాలు సంభవించడం వైద్య పర్యవేక్షణ లేకపోవడం ఇందుకు కారణమని ఆరోగ్య వర్గాలు చెబుతున్నాయి. వాస్తవానికి ఇంకా ఎక్కువగా మరణాలు ఉండే అవకాశం ఉందని అభిప్రాయాలు కూడా వ్యక్తం అవుతున్నాయి.

**-క్యాన్సర్ విషయంలో కొంత ఊరట**

వైద్య ధ్రువీకరణల మరణాల్లో క్యాన్సర్ వాటా తెలంగాణలో కేవలం 1.5 శాతం మాత్రమే నమోదయింది. ఇది ఇతర పెద్ద రాష్ట్రాలతో పోలిస్తే తక్కువే అయినప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ పూర్తిస్థాయిలో జరగకపోవడం వల్ల కేసులు బయటపడడం లేదని వైద్యులు చెబుతున్నారు. గుండె జబ్బుల తర్వాత స్థానంలో శ్వాసకోశ వ్యాధులు నిలిచాయి. వీటివల్ల 7. 2 శాతం మంది మృతి చెందుతున్నట్లు నివేదిక పేర్కొంది. అలాగే ఒకటి నుంచి 4 ఏళ్ల చిన్నారులు నిమోనియా, ఆస్తమా లాంటి వ్యాధులు తీవ్రమైన ముప్పుగా మారుతున్నాయని వెల్లడించింది. రాష్ట్రంలో 19.4శాతం మరణాలకు స్పష్టమైన కారణం నమోదు కాకపోవడం మరో ఆందోళనకర అంశంగా నివేదిక పేర్కొంది.

**-మన చేతుల్లోనే మన ఆరోగ్యం**

ప్రస్తుతం జీవనశైలి మార్పులే గుండె జబ్బుల పెరుగుదలకు ప్రధాన కారణమని నివేదిక స్పష్టం చేసిన నేపథ్యంలో జీవనశైలిలో మార్పులు చేసుకోకపోతే భవిష్యత్తులో ఈ మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ ప్రమాదం వారి నుండి తప్పించుకోవడం మీ చేతుల్లోనే ఉంది జీవనశైలి మార్పులు మీ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. అవి ఏమిటంటే రెగ్యులర్గా వ్యాయామం చేయడం ఒత్తిడిని తగ్గించే ఆరోగ్యకరమైన అలవాట్లు పెంచుకోవడంపై దృష్టి సారించాలి. స్నేహితులు బంధువులతో టచ్ లో ఉండటం అనవసర విషయాల్లో తలదూర్చకపోవడం, పొగతాగడం, మద్యపానం తగ్గించడం, తక్కువ కొవ్వు, తక్కువ ఉప్పును వాడాలి. అలాగే రక్తపోటు, చక్కెర కొలెస్ట్రాల్ పరీక్షలు క్రమం తప్పకుండా చేయించుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

**- గుండె జబ్బులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు.**

ప్రతి మనిషి రక్తపోటు క్రమం తప్పకుండా చెక్ చేయించుకోవాలి. బిపి 120, 80 దగ్గర ఉండాలి. 140, 90 పైగా ఉంటే జాగ్రత్తపడాలి. ఆహారం మీద నియంత్రణ పాటించాలి. ఆయిల్ తక్కువ తీసుకోవాలి. ఫాస్ట్ ఫుడ్, ఫ్రై ఐటమ్స్, తగ్గించాలి. పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాల్సి ఉంటుంది. రాగి, బార్లీ, ఓట్స్, గోధుమ వంటి ఫైబర్ ఆహారం తీసుకోవాలి. రోజు కనీసం 30 నిమిషాలు నడక సాగించాలి.

**-గుండె సమస్య సంకేతాలు**

గుండె బరువు నొప్పి ఎడమ చేతికి, మెడకు దవడకు నొప్పి ఆకస్మిక శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది చెమటలు తల తిప్పడం అపస్మారక స్థితికి చేరుకోవడం ఉంటుంది. గుండెపోటు వచ్చినప్పుడు సెకండ్లు, నిమిషాలు చాలా ముఖ్యమైనవి ఎవరికి జరిగిన ఈ సూచనలు ప్రాణాలు కాపాడగలవు. గుండె పోటు వచ్చినప్పుడు వెంటనే చేయాల్సిన మొదటిది వెంటనే అంబులెన్స్ కి కాల్ చేయండి. తానే డ్రైవింగ్ చేయొద్దు, సమయం వృధా చేయవద్దు. వారిని ప్రశాంతంగా కూర్చోబెట్టండి పడుకోబెట్టిన బాగానే ఉన్నా ఒక్కసారిగా లేవని ఇవ్వరాదు. బిగువైన బట్టలను సడలించాలి. చొక్కా బటన్లు ఏదైనా టైటుగా ఉంటే విడదీయాలి. ఆస్పరిన్ (150, 300) టాబ్లెట్లు మింగించాలి. ఇలా చేయడం వలన రక్త ప్రసారణ లో గడ్డలు తగ్గడానికి సహాయపడుతుంది. శ్వాస తీసుకోవడం కష్టమై ఉంటే నెమ్మదిగా దీర్ఘ శ్వాసలు చేయమని బండి నడిపించుకుంటూ ఆస్పత్రికి వెళ్లడం పానిక్ అవడం చేయడం వల్ల మరింత యిబ్బంది కారణంగా మా రవచ్చు.చివరికి ప్రాణనష్టం సంబవించవచ్చు. కొన్ని సూచనలు, జాగ్రత్తలు పాటిస్తే సరి.




## చిట్యాల మున్సిపాలిటీలో హస్తం హవా



**చిట్యాల ఫిబ్రవరి 13 (ప్రజాదర్బార్)**

చిట్యాల మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికలలో అధికార కాంగ్రెస్ పార్టీ అఖండ విజయాన్ని నమోదు చేసింది.శుక్రవారం వెలువడిన ఎన్నికల ఫలితాల్లో మున్సిపాలిటీలో మొత్తం 12 వార్డులకు 9 కాంగ్రెస్,2 బిఆర్ఎస్,01 ఇండిపెండెంట్ లు విజయం సాధించారు.కాంగ్రెస్ పార్టీ నుండి 3వ వార్డు అభ్యర్థి గాలి యాదమ్మ లింగయ్య,4వ వార్డు కోనేటి ఎల్లయ్య,5వ వార్డు గుండెబోయిన శ్రీ లక్ష్మి సైదులు,6వ వార్డు జెరిపోతుల సత్యనారాయణ,7వ వార్డ్ దేశపాక లత రాజేష్,8వ వార్డు కుక్కల మోహన్,09వ వార్డు ఏర్పుల పరమేష్,11వ వార్డు మునగాల సందీపా రాంరెడ్డి,12వ వార్డు పందిరి గీత రమేష్ లు విజయం సాధించగా 1వ వార్డులో స్వతంత్ర్య అభ్యర్థి ట్రాన్స్ జెండర్ కావేరి అలియాస్ నాగిళ్ల సుధాకర్,2వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి షబానా,10వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నిమ్మనగోటి శ్రీనివాస్ లు విజయం సాధించారు.అధికార కాంగ్రెస్ పార్టీ తొమ్మిది స్థానంలో విజయం సాధించడంతో చైర్మన్ గా కాంగ్రెస్ అభ్యర్థి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులకు ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని నాయకులు కార్యకర్తలు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

అల్వాల్ బాలికల పాఠశాలలో

# వైజ్ఞానిక ప్రదర్శన



**అల్వాల్, ఫిబ్రవరి 13 (ప్రజాదర్బార్):**

అల్వాల్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్ ఫెయిర్) నిర్వహించారు. కార్యక్రమం అగస్త్య ఫౌండేషన్ మరియు భారతి ఫౌండేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేయడం జరిగిందని హెచ్ఎం శకుంతల దేవి తెలిపారు. అన్ని రకాల జీవాలు, సజీవంగా మేక గుండె, ఊపిరితిత్తులు, మెదడు, కాలేయం వంటి ప్రదర్శనలు ఉంచారు. ఈ కార్యక్రమంలో స్కూలు విద్యార్థులు సైన్స్ ఉపాధ్యాయులు సునీత, హారతి, మేరీ, కవిత, తదితరులు పాల్గొన్నారు.

## సిద్దేశ్వర స్వామి దేవస్థానంలో మహా శివరాత్రి మహోత్సవాలు

**జహీరాబాద్ ఫిబ్రవరి 13 (ప్రజాదర్బార్)**

పట్టణ పురపాలక పరిధిలో అల్గోల్ రోడ్ శ్రీ సిద్దేశ్వర స్వామి దేవస్థానం మహా శివరాత్రి మహోత్సవం పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం సందర్భంగా సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవాలకు భక్తుల రాకపోకలు భారీగా ఉ ండనున్నాయి. ఫిబ్రవరి 14, శనివారం శిఖర పూజా, ధ్వజారోహణం, మహా గణపతి పూజ, పుణ్యవచనం, గోమాత పూజ, కుంకుమార్చన, శివస్వాముల మహా వడి పూజ, ఇరుముడి కార్యక్రమం నిర్వహించనున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయనున్నారు. ఫిబ్రవరి 15, ఆదివారం మహా శివరాత్రి: సర్వేశ్వరునికి రుద్రాభిషేకం నిర్వహించ బడుతుంది. సమస్త గ్రహదోష నివారణకు, శీఘ్ర మనోవాంఛ ఫలసిద్ధికి, ఐశ్వర్యాల కోసం అఘోర పాశుపత సహిత రుద్రహోమం జరుగుతుంది. సాయంత్రం సుధీర్ ఈవెంట్స్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో భక్తి గీతాలు, మహిళల కోసం దాండియా కోలాట కార్యక్రమం నిర్వహించనున్నారు. లింగోద్భవ సమయంలో స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం భజన కార్యక్రమం జరుగుతుంది.



ఫిబ్రవరి 16 సోమవారం ఉదయం స్వామి, అమ్మవార్లకు పంచామృతాభిషేకం, పల్లకి సేవ, అనంతరం పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. భక్తులకు అన్న మహాప్రసాదం వితరణ చేయనున్నారు. మహా శివరాత్రి మహోత్సవాల సందర్భంగా భక్తుల కోసం విస్తృత స్థాయిలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి శివ రుద్రప్ప తెలిపారు.

మున్సిపల్ ఎన్నికలలో

# బిఆర్ఎస్ పార్టీ ప్రభంజనం

**అలంపూర్ నియోజకవర్గం ఫిబ్రవరి 13 ప్రజా దర్బార్:**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సారథ్యం లో.. నాడు అమలుపరచిన సంక్షేమ పథకాలనే ప్రచార ఆయుధాలుగా మలచుకున్న బిఆర్ఎస్వి జిల్లా ఇంచార్జి కుర్వ పల్లయ్య,ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి,ఎమ్మెల్యే విజయుడు,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు నాగర్ దొడ్డి వెంకట్రాములు నేత్రుత్వం లో అనునిత్యం అయిజ ప్రజలకు, ఓటర్లకు చేరువగా వుంటూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకై అహర్నిశలు కృషి చేసిన కుర్వ పల్లయ్య శ్రమ అజరామం.బిఆర్ఎస్ పార్టీ తరపున గెలుపొందిన నూతన కౌన్సిలర్లకు,అయిజ పట్టణం ప్రజలకు బి ఆర్ ఎస్ వి జిల్లా ఇన్చార్జి కురువ పల్లయ్య.. శుభాకాంక్షలు, కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఘనంగా ఆంగ్ల భాష దినోత్సవం




**దండేపల్లి, ఫిబ్రవరి 13(ప్రజా దర్బార్) :** దండేపల్లి మండలం గుడిరేవు, తాళ్ళపేట, మామిడిపల్లి ఉన్నత పాఠశాలలో భారత కోకిలగా ప్రసిద్ధి చెందిన సరోజినీ నాయుడు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సేవలందిస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులు, తోటి ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ సరోజినీ నాయుడు భారత స్వాతంత్ర్య సమరయోధురాలు, గొప్ప కవయిత్రి, మహిళా సాధికారతకు ప్రతీకగా నిలిచిన మహనీయురాలని పేర్కొన్నారు. ఆమె ఆశయాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోని వారి భవిష్యత్తును మరింత గొప్పగా తీర్చిదిద్దు కోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆంగ్ల ఉపాధ్యాయుల సేవలను ప్రశంసిస్తూ వారికి శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆంగ్ల భాషా దినోత్సవం



**మహాదేవపూర్, ప్రజాదర్బార్ ఫిబ్రవరి 13**

ఆంగ్ల భాషలో అద్భుతమైన రచనలు చేసి దేశంలో ప్రసిద్ధ కవయిత్రిగా పేరు పొందిన భారత కోకిల దివంగత సరోజినీ నాయుడు జయంతిని పురస్కరించుకొని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మహాదేవపూర్ లో ఆంగ్ల భాషా దినోత్సవం జరిపారు. ఆమెరాసిన బ్యాంగిల్ సెల్లర్స్, పల్లకిన బీరర్స్ లాంటి కవిత్వం లోని పోయెట్రీ వినిపించి, నాటికలు, డ్యాన్సెస్, స్పీచెస్, క్విజ్ పోటీ, స్పెల్లింగ్ కంపిటేషన్ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఆంగ్లభాష అవసరాన్ని, దాని ప్రాముఖ్యతను వివరించారు. అభివృద్ధికి సూచిక ఆంగ్లమని ఈరోజు ప్రపంచం ఎదుగుదలలో ఆంగ్లభాష పాత్ర ఎనలేనిదని ఉపాధ్యాయులు మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్ అధ్యక్షత వహించారు. ఆంగ్ల ఉపాధ్యాయినులైన అనిత, కవిత ఆధ్వర్యంలో ఈ ఆంగ్లబాషా దినోత్సవం జరిగింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రాజయ్య, దేవేందర్రెడ్డి, లచ్చయ్య, అనిల్, షాజహా, సమ్మయ్య, కిరణ్, కోటేశ్వర్లు, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆంగ్ల భాషా దినోత్సవం




**కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి 13(ప్రజాదర్బార్):** మండలంలోని తారుపల్లి ఉన్నత పాఠశాలలో స్వర్గీయ సరోజినీ నాయుడు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఆంగ్లభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తయారుచేసిన బోధనాభ్యాసన సామాగ్రి ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఏ.శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంలో ఆంగ్ల ఉపాధ్యాయుడు కూరపాటి సత్య ప్రకాష్ రావు కృతకృత్యు లయ్యారని, తాను ఏ పాఠశాలలో పనిచేసినప్పటికీ.. విద్యార్థులకు సులభతరంగా అర్ధమయ్యే రీతిలో తాను కూడా బోధనోభ్యాస సామాగ్రి తయారు చేస్తూ...పిల్లల్లో కూడా జిజ్ఞాస కలిగించి విద్యాభివృద్ధికి తోడ్పడుతున్నాడని కొనియాడారు. ఈ సందర్భంగా క్విజ్ కార్యక్రమంలో ప్రథమంగా నిలిచిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం ఎన్.రమాదేవి, ఎన్.ఆ గయ్య, డి.ఎల్లయ్య, కే.సత్య ప్రకాష్ రావు, జి. రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ కార్పొరేషన్ కాంగ్రెస్ దే

**నల్లగొండ పిబ్రవరి 13 (ప్రజాదర్బార్)**

నల్లగొండ కార్పొరేషన్ లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాలను కైవసం చేసుకుని చైర్మన్ పీఠాన్ని చేజిక్కించుకునేందుకు మార్గం సుగమం చేసుకుంది. మున్సిపాలిటీగా ఉన్న నల్లగొండను ఇవ్వలే ప్రభుత్వం కార్పొరేషన్ గా ఏర్పాటు చేయడంతో 48 స్థానాలకు జరిగిన కార్పొరేటర్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ 27 స్థానాలు గెలుచుకుని చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుంది. కాగా బిఆర్ఎస్ 09, బీజేపీ 04, ఫార్వర్డ్ బ్లాక్ 04, ఎంఐఎం 02, స్వతంత్రు లు 02 స్థానాలలో గెలుపొందారు. ఈ సందర్భంగా రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ నల్లగొండ కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే కాకుండా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మున్సిపాల్టీల్లో సత్తా చాటామని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి పరంపర కొనసాగుతుందని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ ఆదరించిన రాష్ట్ర ప్రజలకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కార ఎజెండాగా మా పాలన కొనసాగుతుందనీ ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టేలా ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తామన్నారు.




# యాదాద్రి జిల్లాలో హస్తం హవా..

-ఆరు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీదే మెజార్టీ

-నరాలు తెగే ఉత్కంఠకు తెర

-పుర ఎన్నికల లెక్కింపు పూర్తి





**యాదాద్రి భువనగిరి ప్రజాదర్బార్ ఫిబ్రవరి 13**

జిల్లాలో మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ముగిసింది. ఆరు మున్సిపాలిటీలలో బ్యాలెట్ పద్ధతిలో ఎన్నిక జరిగింది. మొత్తంగా 1,30,192 మంది ఓటర్లు ఉండగా అందులో 1,13,398 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ఉదయం 8 గంటలకు ప్రారంభమైన సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది. ఈ ఫలితాలను జిల్లా ఎన్నికల అధికారులు విడుదల చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని మున్సిపల్ ఎన్నికల్లో హస్తం పార్టీ హవా కొనసాగింది. ఇప్పటికే జిల్లాల్లోని ఆరు మున్సిపాలిటీల్లో అత్యధిక స్థానాలను కాంగ్రెస్ సొంతం చేసుకుంది. అందులో ఐదు మున్సిపల్ పీఠాలన్నింటినీ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. భువనగిరి, యాదగిరి గుట్ట, ఆలేరు, మోత్కూరు, చౌటుప్పల్, పోచంపల్లిలో అత్యధిక వార్డులు హస్తం పార్టీ గెలుచుకుంది. . ఇక యాద్రాది భువనగిరి జిల్లా పరిధిలో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది.

భువనగిరి ఖిల్లా పై కాంగ్రెస్ జెండా భువనగిరి మున్సిపాలిటీలో మొత్తం 35 స్థానాల్లో కాంగ్రెస్ 22 స్థానాలు దక్కించుకుని మెజారిటీ సాధించింది. బీఆర్ఎస్ 4, బీజెపి 4, స్వతంత్ర అభ్యర్థులు 5 గురు గెలుపొందారు. దీంతో భువనగిరిలో కాంగ్రెస్ పాలక బాధ్యతలు చేపట్టనుంది. అయితే భువనగిరి 8 వ వార్డుకు చెందిన స్వతంత్ర అభ్యర్థి గెలిచిన గంటలోపే స్థానిక భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు..

**మోత్కూరులో కాంగ్రెస్ మోత**

మోత్కూరు మున్సిపాలిటీ చూస్తే కాంగ్రెస్ పార్టీ మోత మోగించింది. మోత్కూరు మున్సిపాలిటీలో మొత్తం 12 స్థానాల్లో కాంగ్రెస్ 8 స్థానాలు దక్కించుకుని మెజారిటీ సాధించింది. బీఆర్ఎస్ 3, ఒక స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు. దీంతో మోత్కూరులో కాంగ్రెస్ పాలన ఖాయం అయ్యింది.

**యాదగిరిగుట్ట నర్సన్న ఇలాకాలో హస్తం హవా**

అదే జిల్లాలోని యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో కూడా కాంగ్రెస్ విజయపతాకం ఎగురవేసింది. మొత్తం 12 స్థానాల్లో కాంగ్రెస్ 8 స్థానాలు గెలుచుకుంది. బీజేపీ 2, బీఆర్ఎస్ 1, సీపీఐ 1 స్థానం దక్కించుకున్నాయి. పూర్తి మెజారిటీతో కాంగ్రెస్ ఇక్కడ మున్సిపాలిటీని కైవసం చేసుకుంది.

**ఆలేరు హస్తగతం**

ఆలేరులో సరిలేరు మాకెవ్వరు అంటూ హస్తం పార్టీ గెలిచింది. ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 12 వార్డులు కాగా అందులో కాంగ్రెస్ 7 స్థానాలు గెలుచుకుంది. బీఆర్ఎస్ 3 స్థానాలు సాధించగా, బిజెపి 2 స్థానాలకే పరిమితమయ్యింది. దీంతో ఆలేరు సంస్థానం హస్తాగతం అయ్యింది.

**చౌటుప్పల్లో కాంగ్రెస్ సైరన్**

ఇక చౌటుప్పల్ మున్సిపాలిటీ విషయాని కొస్తే ఇక్కడ కాంగ్రెస్ కదనాన ముందుకు సాగి విజయాన్ని అందుకుంది. మున్సిపాలిటీ పరిధిలోని 20 స్థానాలు కాగా అందులో కాంగ్రెస్ ఒక వార్డు ఏకగ్రీవం అయ్యింది. దీంతో మొత్తంగా 13 స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. ఇక బీఆర్ఎస్ పార్టీ విషయానికి వస్తే ఇక్కడ 3 స్థానాలు సాధించగా, బీజేపి పార్టీ కూడా 3 స్థానాలను సాధించగా, సిపిఎం పార్టీ 1 స్థానాన్ని గెలుచుకుంది. దీంతో చౌటుప్పల్ సామ్రాజ్యం కాంగ్రెస్ వశం అయింది.

**పోచంపల్లిలో పట్టు ఎవరిది**

ఇదిలా ఉండగా పోచంపల్లి మున్సిపాలిటీలో హంగ్ పరిస్థితి ఏర్పడింది. మొత్తం 13 వార్డుల ఫలితాలు ప్రకటించగా ఏ ఒక్క పార్టీకి పూర్తి మెజారిటీ రాలేదు. కాంగ్రెస్ 6 స్థానాలు గెలుచుకుని సింగిల్ లార్జెస్ట్ పార్టీగా నిలిచింది. బీఆర్ఎస్ 5, బీజేపి 1 స్థానాలు సాధించగా, ఒక స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించారు. దీంతో పాలక మండలి ఏర్పాటు కోసం రాజకీయ సమీకరణాలు కీలకంగా మారాయి. స్వతంత్ర సభ్యుడి మద్దతు ఎవరికి వస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. ఇక్కడ మాత్రం ఎవరిది పీఠం అనేది చెప్పలేం అన్నట్టు ఉంది కాంగ్రెస్ కైవసం చేసుకోవాలంటే ఇంకోకరి మద్దతు అవసరం అది ఇండిపెండెంట్ అభ్యర్థి మద్దతు ప్రకటిస్తే కాంగ్రెస్ పోచంపల్లిలో పాగా వేస్తుంది. అలాగే ఇంకొక సందేహం కూడా వ్యక్తం అవుతుంది బీఆర్ఎస్, బీజెపి, స్వతంత్ర అభ్యర్థి ఒక్కటై పుర పీఠాన్ని దక్కించుకుంటారా అనేది వెయ్యి డాలర్ల ప్రశ్నగా మిగిలింది. ఈ చిక్కుముడి వీడాలంటే 16 వ తేదీ దాగా ఆగాల్సిందే.

**శభాష్ పోలీస్**

జిల్లాలో ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ శుక్రవారం ప్రశాంతంగా ముగిసింది. కౌంటింగ్ జరిగిన భువనగిరి మండలం అనాజిపురం పరిధిలో గల దివ్యబాల విద్యాలయం పరిధిలో పటిష్ట భద్రత, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పరిసర ప్రాంతాల్లో ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగలేదు. కౌంటింగ్ కేంద్రాలకు వచ్చే సిబ్బంది, అభ్యర్థులు, ఏజెంట్లు తమ గుర్తింపు పత్రాలను చూపించనిదే పోలీసులు లోపలికి అనుమతించలేదు. ఎక్కడా అల్లర్లు గానీ, హింసాత్మక ఘటనలు కానీ చోటుచేసుకోలేదని, శాంతిభద్రతలు అదుపుతప్పలేదంటూ ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్ ప్రకటించారు. కౌంటింగ్ ప్రక్రియ జరిగే ఉదయం ఎనిమిది గంటల నుంచి ట్రాఫిక్ సిఐ మధుసూదన్ రెడ్డి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు. ట్రాఫిక్ పోలీసులకు ఎప్పటికప్పుడు సూచనలు ఇస్తూ ఎక్కడా వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా రూట్ మ్యాప్ సిద్ధం చేసి సఫలం అయ్యారు.



## ప్లే స్కూల్ వార్షికోత్సవానికి

# హాజరైన ఎమ్మెల్యే




**అల్వాల్, ఫిబ్రవరి 13 (ప్రజాదర్బార్) :** అల్వాల్ పట్టణ పరిధి టెలికం కాలనీలోని ప్లే ప్యాలెస్ ప్లే స్కూల్లో గురువారం రాత్రి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే మెమెంటోలు అందజేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ప్రశాంత్, వెన్నెల, నాయకులు అనిల్, కిషోర్ గౌడ్, శ్రీనివాస్, డోలి, రమేష్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మామ బంపర్ ఆఫర్తో... అల్లుడి విజయం

### 13వ వార్డులో సురేష్ నాయక్ విజయం



**తాండూర్ ఫిబ్రవరి 11 (ప్రజా దర్బార్)** మామ బంపర్ ఆఫర్ ప్రకటించడంతో అల్లుడు విజయం సాధించిన సంఘటన పట్టణంలోని 13వ వార్డులో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే 13వ వార్డు నుంచి మామ మాజీ ఏఎంసీ చైర్మన్ విట్టల్ నాయక్ వార్డులో తన అల్లుని గెలిపిస్తే తన ఫంక్షన్ హాల్ ల 50% రాయితీ తన హాస్పిటల్లో 50% రాయితీ ప్రకటించడంతో వార్డు ప్రజలు బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపారు. తన సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి పై సురేష్ నాయక్ 63 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా గెలుపొందిన సురేష్ నాయక్ మాట్లాడుతూ వార్డు ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి సేవ చేస్తానని తెలిపారు. గెలుపు కోసం కృషిచేసిన మామ విట్టల్ నాయక్ మరియు మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. వార్డు ప్రజలకు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలకు తనను నమ్మి టికెట్ కేటాయించిన మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## మహా శివరాత్రికి

# ముస్తాబు అవుతున్న శైవక్షేత్రాలు



**కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి 13(ప్రజాదర్బార్):** మహాశివరాత్రి కి శైవక్షేత్రాలు ముస్తాబు అవుతున్నాయి. మండల కేంద్రంలోని పాండవగుట్ట సమీపంలో గల శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలతో పాటు శ్రీరాంపూర్ లోని భవాని సహిత శ్రీ సిద్దేశ్వరాలయం, పందిల్ల, గంగారం, తారుపల్లి, మంగపేట, కూనారం, మొట్లపల్లి, కిష్టంపేట, మల్యాల, పెగడపల్లి, మీర్జంపేట, వెన్నంపల్లి, మహాశివరాత్రి మహోత్స వాలకు శైవక్షేత్రాలు ముస్తాబు అవుతున్నాయి. 15న ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు గణపతి పూజతో ప్రారంభమై గౌరీ పూజ రక్షబంధనం, స్వస్తి పుణ్యాహ వచనం ఆలయ అంకురార్పణ, పతాక పూజ స్వామి వారికి పంచామృతాలతో అభిషేకాలు, లక్ష బిల్వర్చన, భవాని శ్రీ సిద్దేశ్వర (పార్వతీ పరమేశ్వరుల) కళ్యాణ మహోత్సవం పురవీధుల్లో శోభాయాత్ర, శ్రీ భద్రకాళి వీర భద్రస్వామి ఆరాధన, సుంకు పట్టుట, రాత్రి 11-55 గంటలకు లింగోత్సవ సమయంలో స్వామి వారికి అభిషేకాలు నిషి పూజలు ఉంటా యన్నారు. 16 ఉదయం 5 గంటలకు అగ్నిగుండాలు అనంతరం అన్నపూజ, ఆశీర్వచనం, తీర్థప్రసాద వితరణ, ఉదయం 11 గంటలకు అన్నప్రా ప్రసాద విచారణ ఉంటుం దన్నారు. భక్తులు ఈ ఉత్సవాల్లో పాల్గొనాలని వివిధ గ్రామాల ఆలయాల అర్చకులు తెలిపారు, శిదీక్ష సేవా సమితి, ఆలయల అభివృద్ధి కమిటీలు సంయుక్త ప్రకటనలో కోరారు.



## లారీ వస్తే "దుమ్ము దుమారమే"

# అన్న ప్రజాదర్బార్ కథనానికి స్పందన






లారీ వస్తే దుమ్ము దుమారమే

పంకెన క్వారీ వాటర్ ట్యాంకర్ పడకేసిందా?

అయితే అందుబాటులో మరొకటి ఉండాల్సిందేనా?

ధూళి సమస్యతో ప్రజలు సతమతం

రోడ్డును ఎక్కువ సార్లు నీటితో తడపాలని కోరుకుంటున్న ప్రజలు

(పలిమెల ఫిబ్రవరి 12 ప్రజాదర్బార్) జయశంకర్ భూపాలపల్లి జిల్లా, పలిమెల మండలం పంకెన గ్రామం లో రోడ్లపై దుమ్మును అరికట్టడానికి నీటిని చల్లకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదురుకొంటున్నారు. ధూళి సమస్యతో గ్రామ ప్రజలు సతమతం అవుతున్నారు. ఇదు వరకు రోజుకు ఒకటి లేదా రెండు సార్లు కొట్టేవారు. అయినప్పటికీ నిన్న కొట్టకపోవడంతో గ్రామ ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారు. అదేవిధంగా లారీ వెనుక వచ్చే చిన్న వాహనాలు కళ్ళలో దుమ్ము పడుతుందని అదేవిధంగా ఆక్సిడెంట్ జరిగే అవకాశాలు ఉన్నాయని వాహనాదారులు అంటున్నారు. పంకెన గ్రామ పాలకవర్గం దీనిపై వెంటనే స్పందించి యధావిధిగా రోజుకు నాలుగు నుండి ఐదు సార్లు రోడ్లపై దుమ్మును అరికట్టడానికి క్వారీ యజమాన్యంతో మాట్లాడి యధావిధిగా వాటర్ ట్యాంకర్ నడిచేలా చూస్తే బాగుండు అని, కొన్ని అనివార్య కారణాల వాళ్ళు వాటర్ ట్యాంకర్ పనిచేయక పోతే మరొకటి కూడా అందుబాటులో ఉంచి రోడ్డును తడిపి, దుమ్ము ఇండ్ల పైకి రాకుండా చూడాలని ప్రజలు అనుకుంటున్నారు.

ప్రజాదర్బార్ ఎఫెక్ట్..

**(పలిమెల ఫిబ్రవరి 13 ప్రజాదర్బార్)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం పంకెన గ్రామంలో ఇసుక క్వారీ నడుస్తున్న క్రమంలో గ్రామం మధ్యలో నుండి నిత్యం లారీలు వెళ్తుంటాయి. రోడ్డును నీటితో తడుపుతే తప్ప గ్రామ ప్రజలు దుమ్మును భరించలేని పరిస్థితి, అలాంటి సందర్భంలో వెనుక నుండి వచ్చే వాహనదారులకు చాలా ఇబ్బంది ఏర్పడి, ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. రోడ్డును నీటితో తడపని సందర్భంలో ప్రజా దర్బార్ పత్రికలో వచ్చిన " లారీ వస్తే దుమ్ము దుమారమే అన్న "కథనానికి స్పందించి రోడ్డును నీటితో తడుపుతున్నారు. స్పందించిన పాలక వర్గానికి, క్వారీ నిర్వాహకులకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. క్వారీ నడిచిన ప్రతిరోజు రోడ్డును నీటితో తడపాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.



## నియోజకవర్గంలోని ఐదు మున్సిపాలిటీల్లో

# విజయడంఖా మోగించిన టిఆర్ఎస్

**ఇస్నాపూర్ చైర్మన్ పదవి అయోమయం**



**పటాన్ చెరు, ఫిబ్రవరి 13, (ప్రజాదర్బార్):** మున్సిపాలిటీలకు జరిగిన ఎన్నికల్లో పటాన్ చెరు నియోజకవర్గంలోని ఐదు మున్సిపాలిటీలలో బిఆర్ఎస్ పార్టీ విజయడంకా మోగించింది. చిన్న కంజుల గ్రామ పరిధిలో శుక్రవారం జరిగిన ఎన్నికల కౌంటింగ్ లో... ఇంద్రేశం మున్సిపాలిటీలో 18 వార్డులకు గాను 9 బిఆర్ఎస్ దక్కించుకోగా, కాంగ్రెస్ ఆరు స్థానాలకు పరిమితమైంది, బిజెపి 2, ఒక స్వతంత్ర అభ్యర్థి గెలిచాడు. ఇస్నాపూర్ మున్సిపాలిటీలో 26 వార్డులు ఉండగా 12 బిఆర్ఎస్ స్థానాలు గెలుచుకోగా, కాంగ్రెస్ పార్టీ పది స్థానాలు గెలిస్తే, స్వతంత్ర అభ్యర్థులు మొత్తం నలుగురు ఎన్నికల బరిలో విజయం సాధించారు. పది మంది కౌన్సిలర్ అభ్యర్థులే గెలిచినప్పటికీ నలుగురు స్వతంత్ర అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుడు క్యాంపుకు తరలించినట్లు సమాచారం అందుతోంది. బిఆర్ఎస్ పార్టీకి వెనుకంజులో ఉన్న కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పీఠం అందుకోవడానికి ఎంతో వ్యూహాత్మకంగా రచనలు దిద్దుతున్నట్టు రాజకీయ వర్గాలు చెప్పుకొస్తున్నాయి. ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు ఏమాహేమీలైన మాజీ ప్రజాప్రతినిధులు ఓటమి పాలయ్యారు. దాంతో చైర్మన్ పీఠానికి కొంత పోటీ తగ్గినట్లయింది. చైర్మన్ పదవి బరిలో ఉన్న నీలం మధు భార్య కవిత తన సమీప అభ్యర్థిపై 631 భారీ మెజారిటీతో గెలుపొందడం విశేషం. ఇంద్రేశం మున్సిపాలిటీలో వికర్ సెక్షన్ కాలనీ వార్డు కౌన్సిలర్ గా గెలవడానికి అంతిరెడ్డిగారి అంతిరెడ్డి తన 30 సంవత్సరాల అనుభవాన్ని రంగరించి ఎంతో కష్టం మీద గెలుపొందారు.

# వికారాబాద్ జిల్లాలో కాంగ్రెస్ క్లీన్ స్వీప్

**బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పారు**

**మెజార్టీ స్థానాలతో బల్దియాపై కాంగ్రెస్ జెండా**

**మాజీ ఎమ్మెల్యే కు నార్కోటిక్ టెస్టులు చేయాలి.**

**డిసిసి అధ్యక్షులు ధారాసింగ్**



**తాండూర్ ఫిబ్రవరి 13 (ప్రజా దర్బార్)** వికారాబాద్ జిల్లాలో వికారాబాద్ తాండూర్, పరిగి కొడంగల్ లలో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాలను సాధించి విజయ డంకా మోగించిందని అన్నారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మా ఎమ్మెల్యే మీడియా పాయింట్ వద్దకు వెళ్లి మాట్లాడారని దానికి మాజీ ఎమ్మెల్యే ఆరోపణ చేయడం సరికాదని మాజీ ఎమ్మెల్యే రౌడీలా వ్యవహరించారని అన్నారు. గుండాలను వెంబడి తీసుకు వచ్చి హంగామా సృష్టించారని మా ఎమ్మెల్యే వెంబడి వచ్చిన వారికి మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి వెంబడి వచ్చిన వారికి పోలీస్ శాఖ వారు నార్కోటిక్ టెస్టులు చేయించాలని అన్నారు. ఎవరు డ్రగ్స్ గంజాయ్ వాడారో తెలుస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను నచ్చి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అన్నారు. పోలీసుల అనుమతితోనే మీడియా పాయింట్ వద్దకు వెళ్లామని వారికి అనుమతి ఇస్తే వెళ్లకుండా హంగామా సృష్టించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే రౌడీ గుండాలా వివరించారని ఎమ్మెల్యే కారుకు అడ్డంగా వచ్చేందుకు ప్రయత్నించారని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ పెట్టిన బిక్ష వల్లే రోహిత్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యారని దుయ్యబట్టారు. డాక్టర్ సంపత్ వల్లే బీఆర్ఎస్ కు ఆమాత్రం సీట్లు వచ్చాయని అన్నారు. డ్రగ్స్ తాగి ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మెజార్టీ సీట్లను మేమే గెలిచామని మున్సిపల్ ఎన్నికలలో ప్రజలు టిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పారని రానున్న ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఇదే విజయమని భీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ రవి గౌడ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ మురళి గౌడ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమల్, రాష్ట్ర నాయకులు కరణం పురుషోత్తమరావు, నాయకులు వడ్డే శ్రీనివాస్, పెద్దెముల్ మహిళా కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు శోభారాణి , మహిళా నాయకురాలు మాధవి, సుమిత్ర పాల్గొన్నారు.

## హాట్రిక్ కౌన్సిలర్‌గా నీరజ బాల్ రెడ్డి

**భారీ మెజార్టీతో గెలుపు**



**తాండూరు, ఫిబ్రవరి 13( ప్రజాదర్బార్)**

తాండూరు మున్సిపల్ ఎన్నికల్లో 12వ వార్డు నుండి నీరజ బాల్ రెడ్డి గెలిచి హ్యాట్రిక్ కొట్టారు. పట్టణంలోని సాయిపూర్ 12వ వార్డు నుంచి పట్లోళ్ల నీరజాబాల్ రెడ్డి ఘన విజయం సాధించారు. వెలువడిన ఫలితాలలో పట్లోళ్ల నీరజాబాల్ రెడ్డి బీజేపీ అభ్యర్థి రజనీకాంత్ పై ఘన విజయం సాధించారు. ఓట్ల లెక్కింపులో నీరజాబాల్ రెడ్డి బీజేపీపై 424 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా విజేత నీరజ రెడ్డి మాట్లాడుతూ తన విజయం కోసం కృషిచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో గెలిపించిన వార్డు ప్రజలకు సదా అందుబాటులో ఉండి సేవ చేస్తానని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నిలుపుతామని పేర్కొన్నారు.

## 11 గ్రామపంచాయతీల వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం

**మండల అభివృద్ధి అధికారి ప్రణీత**

**వనపర్తి ప్రతినిధి**
**13 ఫిబ్రవరి ( ప్రజా దర్బార్ )**



పెద్దమందడి మండల పరిధిలోని 11 గ్రామపంచాయతీలకు మొదటి విడతగా నూతనంగా ఎన్నుకోబడిన వార్డు సభ్యులకు శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి ప్రణీత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం వార్డు సభ్యులు కీలకమని పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన కోసం శిక్షణ తరగతులను సోమవారం16.02.2026 నుండి 20.02.2026 వరకు రైతు వేదిక మనగిల్ల నందు సమయం:- ఉ. 10.00 గం,, ల నుండి సా,, 5.00 గం,, ల వరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి సభ్యులు సమయానికి హాజరుకావాలని తెలుపుతూ మొదటి విడతగా అల్వాల, అమ్మపల్లి, బుగ్గ పల్లి తాండ, చిన్న మందడి, మోజర్ల దొడగుంటపల్లి, గట్ల ఖానాపూర్, జగత్ పల్లి, మద్దిగట్ల, మనిగిల్ల,పెద్దమందడి గ్రామాలలో వార్డు సభ్యులు 106 సభ్యులకు మొదటి విడత శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయబడినది వార్డ్ సభ్యులందరూ హాజరు కాగలరని ఆమె కోరారు.

## 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బాదం రమేష్ ఘన విజయం

**నాగర్ కర్నూల్, 13 ఫిబ్రవరి (ప్రజా దర్బార్)**



మున్సిపాలిటీ ఎన్నికల్లో 8 వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బాదం రమేష్ విజయం సాధించారు ఎన్నికైన సందర్భంగా బాదం రమేష్ మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి లతో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు అభినందనలు తెలుపుతున్నాను అలాగే నా గెలుపు కోసం కష్టపడ్డ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ నన్ను నమ్ముకుని ఓట్లు వేసిన ఓటర్లకు నేను రుణపడి ఉంటానని ఇక నుండి మన వార్డు అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తానని అన్నారు. వార్డులో ఉన్న ప్రజల శ్రేయస్సు కొరకు అహర్నిశలు కష్టపడి పనిచేస్తానని ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా వారి వెన్నంటి వుండి కాపాడతానని ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయడానికి చేయూత నివ్వడం తన బాధ్యతగా బావించి వార్డు ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. నన్ను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని గెలుపొందిన అనంత అలివేలు అన్నారు.

## వాలీబాల్ పోటీల్లో ద్వితీయ స్థానంలో పెంచికల్ పేట్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

**పెంచికల్ పేట్, ఫిబ్రవరి 13(ప్రజాదర్బార్ ):**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న సీఎం కప్ పోటీల్లో పెంచికలపేట మండలంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థులు వాలీబాల్ పోటీలలో ద్వితీయ స్థానంలో విజయం సాధించడం జరిగిందని పిడి నాగరాణి తెలిపారు . ఈ సందర్భంగా వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ నిర్మల, మండల విద్యాధికారి రమేష్ బాబు, ఎంపీడీవో ఆల్బర్ట్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయనిర్మల మాట్లాడుతూ మా పాఠశాలలోని విద్యార్థులు ఈ పోటీలో గెలుపొందడం వలన మండలానికి పాఠశాలకు చాలా గర్వకారణమని తెలిపారు.



## కల్లూరు మున్సిపాలిటీ

# కైవసం చేసుకున్న కాంగ్రెస్

**మంత్రి పొంగులేటి సొంత ఇలాగ అవడం ఈ ఎన్నిక ప్రత్యేకత**



**ప్రజాదర్బార్ కల్లూరు జనవరి 11:**

కల్లూరు మున్సిపాలిటీ నూతనంగా ఏర్పడటంతో తొలిసారిగా మున్సిపాలిటీ ఎన్నికలు జరగడాన్ని అధికార పార్టీకి అనుకూలంగా మార్చుకోవడానికి మంత్రి పొంగులేటి తన మార్కును చూపించుకోవడానికి ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తోటి మంత్రులు, తుమ్మల, బట్టిల సూచనలకు అనుగుణంగా స్థానిక ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానందులతో కలిసి స్వతహాగా ఈ ఎన్నిక ప్రక్రియను కొనసాగించి 20 వార్డులకు గాను 12 వార్డులను కాంగ్రెస్ కైవసం చేసుకుని మున్సిపాలిటీ చైర్మన్ పీఠాన్ని దక్కించుకున్నారు. ఎన్నికలు భాగంగా తానే ప్రజలకు ఈ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూనే ప్రత్యేకించి ఈ మున్సిపాలిటీ తన ప్రాణంగా చూసుకుంటానని అభివృద్ధి చేస్తానని హామీలతో ఈ విజయాన్ని సొంతం చేసుకోవడం విశేషం.

ఈ విజయంతో కాంగ్రెస్ శ్రేణుల్లో అభిమానులు ప్రజల్లో అధికార పార్టీ కనుగుణంగా రావడం ప్రజల్లో మరికొంత ఆనంద ఉత్సవాలు రేకెత్తింపజేశాయి అని ప్రజలు చర్చించుకుంటున్నారు టిఆర్ఎస్ పార్టీకి ఏడువార్లు రాగా ఒక స్వతంత్ర అభ్యర్థి గెలవడం కూడా జరిగింది. చైర్మన్ పీఠం ఎవరిని వరించనున్నదో ఒకింత ఆలోచనలు ఉన్న ఆశావాహులు. 1వ వార్డు జిల్లెల్ల స్వాతి కాంగ్రెస్ 92 ఓట్ల మెజారిటీ, 2వ వార్డు బీరవెల్లి మాధవరావు కాంగ్రెస్ పార్టీ 157 ఓట్లు మెజారిటీ, 3వ వార్డు దాసరి సుధారాణి కాంగ్రెస్ 8 ఓట్లు మెజార్టీ4వ వార్డు భూక్య రాంబాయి కాంగ్రెస్ పార్టీ 115 ఓట్లు మెజారిటీ, 5వ వార్డు శీలం కోటేశ్వరి కాంగ్రెస్ పార్టీ 252 ఓట్ల మెజారిటీ, 6వ వార్డు భానోత్ మారోని కాంగ్రెస్ పార్టీ 246 ఓట్ల మెజారిటీ, 7వ వార్డు ధరావత్ మోహన్ కాంగ్రెస్ పార్టీ 4 ఓట్లు మెజారిటీ
10వ వార్డు పెద్ద పోయిన లక్ష్మీనరసింహారావు కాంగ్రెస్ పార్టీ 42 ఓట్లు మెజారిటీ, 11వ వార్డు కిట్టం శెట్టి లక్ష్మి కాంగ్రెస్ పార్టీ 51 ఓట్లు మెజారిటీ, 15వ వార్డు యాస నాగమణి కాంగ్రెస్ పార్టీ 76 ఓట్లు మెజారిటీ, 19వ వార్డు కంభంపాటి రాధా కాంగ్రెస్ పార్టీ 119 ఓట్లు మెజారిటీ, 20వ గుండ్ల పుల్లారావు కాంగ్రెస్ పార్టీ 32 ఓట్లు మెజారిటీ లతో మున్సిపాలిటీ కైవసం చేసుకున్నారు. టిఆర్ఎస్ అభ్యర్థులు ఏడుగురు గెలుపొందగా 8వ వార్డు లక్కినేని రఘు బిఆర్ఎస్ పార్టీ 96 ఓట్ల మెజారిటీ, 9వ వార్డు కళ్యాణపు నవ్య బిఆర్ఎస్ పార్టీ 41 ఓట్లు మెజారిట, 12 వ వార్డు ఎండి ఇస్మాయిల్ బిఆర్ఎస్ పార్టీ 99 ఓట్లు మెజారిటీ, 13వ వార్డు దార్ల చిన్న లక్ష్మి బి ఆర్ ఎస్ పార్టీ 52 ఓట్లు మెజారిటీ, 14వ వార్డు సయ్యద్ రేష్మా బిఆర్ఎస్ పార్టీ 181 ఓట్ల మెజారిటీ, 17 వ వార్డు కనపర్తి శ్యామల బిఆర్ఎస్ పార్టీ 24 ఓట్ల మెజారిటీ, 18వ వార్డు పెడకంటి కృష్ణయ్య (రామకృష్ణ) బిఆర్ఎస్ పార్టీ 77 కోట్ల మెజారిటీలతో విజయం సాధించారు. అలాగే ఉత్కంఠ భరితంగా సాగిన 16వ వార్డు లో స్వతంత్ర అభ్యర్థిగా ( కాంగ్రెస్ రెబల్) ఉబ్బన రాంబాబు స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగి త్రిముఖ పోటీలో 62 ఓట్లు మెజారిటీతో గెలవడం విశేషం. ఈ గెలుపుతో అధికార పార్టీ నాయకుల్లో ,కార్యకర్తల్లో, అభిమానుల్లో, ఆనందానికి హద్దులు లేకుండా సంబరాలు చేసుకున్నారు.

## బిచ్కుంద మున్సిపాలిటీ ఎన్నికల్లో

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం



**నిజాంసాగర్ (జుక్కల్) ఫిబ్రవరి 13, ప్రజాదర్బార్:**

బిచ్కుంద మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో మొత్తం 12 వార్డులకు గాను 10 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించడంతో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పదిమంది కౌన్సిలర్ అభ్యర్థులు విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు స్వీట్లు పంచుకొని గెలుపు సంబురాలు చేసుకున్నారు. అనంతరం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ను పూల మాలతో ఘనంగా సత్కరించారు. తర్వాత ఎమ్మెల్యే మాట్లాడుతూ బిచ్కుంద మున్సిపాలిటీ ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించినందుకు ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రజలు ఇచ్చిన ఈ గెలుపుతో అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. 1వ వార్డులో నిరుపేద కుటుంబానికి చెందిన, సాధారణ కార్యకర్త గోనె గంగారాం భార్య గోనె హన్మవ్వ గెలుపు అత్యంత సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మున్సిపాలిటీలో సీసీ రోడ్లు,డ్రైనేజీలు, త్రాగునీరు,విద్యుత్ పాటు అన్ని మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని, ప్రజలకు హామీ ఇచ్చినట్లుగా బిచ్కుందను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని చెప్పారు.



## కామారెడ్డి జిల్లా కేంద్రంలో

# ప్రశాంతంగా కౌంటింగ్ ప్రక్రియ

**మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా**

**జిల్లా కలెక్టర్**



**కామారెడ్డి జిల్లా ప్రజాదర్బార్ ప్రతినిధి ఫిబ్రవరి 13**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో మున్సిపల్ పరిధిలోని 49 వార్డులలో ప్రముఖ వివిధ పార్టీలు కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీ బి ఆర్ఎస్ పార్టీ మరియు ఇండిపెండెంట్ కామారెడ్డి జిల్లాలో గత సంవత్సరాల నుంచి మున్సిపల్ ఎలక్షన్లు యధావిధిగా నడుస్తున్న ఆరు సంవత్సరాల నుంచి 2026.13వ తారీకు రోజున జరిగిన మున్సిపల్ ఎలక్షన్లో అంతా అయోమయంలో జరిగాయి ఎవరు ఏ పార్టీకి సరైన నమ్మకప్రతి ఒక్కరి ఓటర్ను మభ్యపెట్టి ప్రాధేయపడ్డ ప్రముఖ పార్టీలు అందరి మాటలు విన్న కామారెడ్డి జిల్లా ప్రజలు ఇంటింటి ప్రచారం జోరుగా సాగింది కామారెడ్డి దేవునిపల్లి కామారెడ్డి పాత పట్టణంలో ఏ పార్టీకి రాణి పూర్తి మెజార్టీ పై ఆలోచనలో పడ్డారు. ఇది ఏమైనా కామారెడ్డి టౌన్ ప్రజలు 49 వార్డులలో కాంగ్రెస్. బిజెపి. బి ఆర్ ఎస్ ఇతర పార్టీలు పార్టీలు విస్తృత ప్రచారంలో భాగంగా 13వ తారీకు ఓటు హక్కును వినియోగించుకున్న ఎగ్జిట్ పోల్ ప్రకారము ఓటు హక్కును వినియోగించుకున్న ప్రజలు ఓటు హక్కును ప్రజల తీర్పు ప్రకారము ఏ పార్టీకి ఎయ్యాలని ఆలోచనలను ఓటు హక్కును ప్రజలు ఉంచుకున్నారు. కామారెడ్డి జిల్లాలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్ వన్. మరియు ఎన్నికల అధికారులు మున్సిపల్ ఎన్నికలు పగడ్బందీగా జిల్లా ఎస్పీ ఎం రాజేష్ చంద్ర ఎస్పీ ఆఫీస్ ఆవరణలో పగడబందీగా ఎన్నికల కౌంటింగ్ సమయపానాలను కౌన్సిలర్ ఎలక్షన్ లో 49 వార్డుల వారి వారి రిజల్ట్ అప్ టు డేట్ ఐ ఎం పి ఆర్ ఓ ఆధ్వర్యంలో చురుకుగా అధికారులు ప్రజలకు కామారెడ్డి జిల్లాలో జరుగుతున్న ఎగ్జిట్ పోల్స్ ను నాయకులకు అధికారులకు ప్రజలకు పగడబందిగా అందుబాటులో చేరువలో ఉంచారు.

సుమారు ఎస్పీ ఆఫీసు ఆవరణ లో పార్టీ నాయకులు కార్యకర్తలు వేల సంఖ్యలో జిల్లా ఎస్పీ ఆఫీస్ క్యాంపస్ ఆవరణలో వేలాదిమంది జరిగిన ఎలక్షన్ల రిజల్ట్ కొరకు వేచి ఉన్నారు.



# నాగర్ కర్నూల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ దే పై చేయి

**- కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదల సంక్షేమం వార్డుల అభివృద్ధి**

**- 24 మున్సిపాలిటీలు అందులో భాగంగా 19 కాంగ్రెస్ మున్సిపాలిటీ అభ్యర్థులు గెలుపొందారు**

**- 11 తారీఖు జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో 05 బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు**




**ఫిబ్రవరి 13 ప్రజాదర్బార్**
**నాగర్ కర్నూల్**

నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధి మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులుగా 24 మంది అభ్యర్థులు గెలుపొందారు అందులో 19 కాంగ్రెస్ అభ్యర్థులు పైవాసం చేసుకోగా బిఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వం అధి కారంలో ఉన్నందుకు సీఎం రేవంత్ రెడ్డి పరిపాలన చూసి ప్రజలు 11వ తారీఖున జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకే పట్టం కట్టారు అధిక మెజార్టీతో గెలి పించారు మొదటి రౌండులో 8 వాడు సభ్యులు సంబ ఒధించిన గెలుపొందిన అభ్యర్థులకు మొదటి వాడు బిఆర్ఎస్ అర్జునయ్య ... 473.. ఓట్ల మెజార్టీతో గెలుపొందారు
రెండోవాడు బిఆర్ఎస్ అభ్యర్థి తిమ్మాజిపేట పాండు..82.. ఓట్ల మెజార్టీతో గెలుపొందారు
03 వ వాడు బిఆర్ఎస్ గుంపెర్ల కవిత.. 86.. ఓట్ల మెజార్టీతో గెలుపొందారు
06 వార్డు కాంగ్రెస్ అభ్యర్థి
09 వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి
15 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి గౌసియా బేగం..307.. ఓట్ల మెజార్టీతో గెలుపొందారు
18 వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి 22 అభ్యర్థి పోతుల చంద్రకళ.. 215.. మెజార్టీతో గెలుపొందారు
21 వ వార్డ్ కాంగ్రెస్లో అభ్యర్థి పడిగా శంకర్.. 48.. మెజార్టీతో గెలుపొందారు
రెండో రౌండ్ అభ్యర్థులు
11వ వాడు కాంగ్రెస్ అభ్యర్థి ఎండి ఖాదర్.. 120.. మెజార్టీతో గెలుపొందారు
11వ వార్డు టిఆర్ఎస్ అభ్యర్థి కొత్త గంగాధర్..138.. మెజార్టీతో గెలుపొందారు
04 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కొండేటి వసంత.. 419 .. ఓట్ల మెజార్టీతో గెలుపొందారు
07 వ వార్డు కాంగ్రెస్ అనంత అలివేలమ్మ.. ... మెజార్టీతో గెలుపొందారు
10 వ వాడు బిఆర్ఎస్ జయప్రకాష్ అండ్ నారాయణ చారి.. 50.. ఓట్ల మెజార్టీతో గెలు పొందారు
16 వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి కూచుకుల్ల సింధు.. 12.. ఓట్ల మెజార్టీతో గెలు పొందారు
19 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి సునీత.... .... మెజార్టీతో గెలుపొందారు
20 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఆవంచ మాధవి... 240... ఓట్ల మెజార్టీతో గెలుపొందారు
14 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థికి నజీమా ఁ ఖాజా ఖాన్.. 340.. ఓట్ల మెజార్టీతో గెలు పొందారు
05 వ వాడు కాంగ్రెస్ అభ్యర్థి నరసింహారెడ్డి... 138 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు
08 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి బాదం రమేష్... 307.. ఓట్ల మెజార్టీతో గెలుపొందారు
24 వ వాడు కాంగ్రెస్ అభ్యర్థి నిజాం... 310... ఓట్ల మెజార్టీతో గెలుపొందారు
17 వ కాంగ్రెస్ అభ్యర్థి టి రాజేశ్వరి..84.. ఓట్ల మెజారిటీతో గెలుపొందారు
20 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఎం పద్మమ్మ...24.. ఓట్ల మెజార్టీతో గెలుపొందారు అలాగే వరుసగా మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థిగా ఈ గెలుపుతో మూడోసారి విజయవంతంగా మున్సిపల్ అభ్యర్థిగా గెలిచారు



# మేడ్చల్‌లో కాంగ్రెస్ పార్టీకి పరాభవం

**పట్టు సాధించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి**

**ఎల్లంపేట, మూడు చింతలపల్లి**

**బిఆర్ఎస్ కైవసం-అలియాబాద్‌లో హంగ్**



**శామీర్ పేట,ఫిబ్రవరి 13 (ప్రజాదర్బార్):**

మేడ్చల్ నియోజకవర్గంలో మూడు మున్సిపాలిటీలకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పరాభవం ఎదురయింది. నియోజకవర్గంలోని ఎల్లంపేట,మూడుచింతల పల్లి మున్సిపాలిటీలను బిఆర్ఎస్ కైవసం చేసుకోగా అలియాబాద్ మున్సిపాలిటీలో మాత్రం హంగ్ ఏర్పడింది. నియోజకవర్గ మున్సిపాలిటీ ఎన్నికల్లో మల్లారెడ్డి మరోసారి పట్టు సాధించారని చెప్పొచ్చు-అధికార పార్టీ నాయకులు శ్రమించిన ఫలితం సాధించలేకపోయారు. మూడుచింతలపల్లి మున్సిపాలిటీలో 24 స్థానాలు గాను 14 స్థానాలు బీఆర్ఎస్ కైవసం చేసుకోగా, ఒక స్థానాన్ని బిజెపి గెల్చుకుంది. కాంగ్రెస్ 9 స్థానాలలో విజయం సాధించింది. అలియాబాద్ లో 8 స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోగా 7స్థానాలలో బిఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించారు. బిజెపి 3, బీఎస్పీ1, ఇండిపెండెంట్1 అభ్యర్థులు ఒక స్థానాన్ని గెలుచుకోగా అలియాబాద్ మున్సిపాలిటీలో ప్రస్తుతం హంగ్ ఏర్పడింది. స్థానిక ఎంపీ ఈటెల రాజేందర్ ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రచారం నిర్వహించినప్పటికీ బిజెపి అనుకున్నంత మేర ఫలితాలు సాధించలేదు. మరోవైపు అధికార కాంగ్రెస్ పార్టీ కూడా భారీగా ప్రచారం నిర్వహించినా వెనుకంచేలో ఉండిపోయింది. ఈ విజయంతో బిఆర్ఎస్ శిబిరంలో ఉత్సాహం నెలకొంది.ఇప్పటికే గెలిచిన అభ్యర్థులను ఆయా పార్టీలో ప్రత్యేక శిబిరాల కు తరలించాయి.

## ప్రజల తీర్పును ప్రతిపక్షాలు

# గౌరవించటం నేర్చుకోవాలి

**ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**వనపర్తి ప్రతినిధి 13 ఫిబ్రవరి ( ప్రజా దర్బార్ )**

వనపర్తి నియోజకవర్గ పరిధిలో పరిధిలో వనపర్తి, పెబ్బేర్ మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలను కాంగ్రెస్ వైపు ప్రజలు ఆదరించి ఓటు వేసినందుకు స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఓటర్లకు, నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన లో ప్రజలు గుర్తించి ఆదరించినందుకు భారీ మెజార్టీలతో కౌన్సిల్ సభ్యులను గెలిపించినందుకు ప్రతిపక్షాలు ఇప్పటికైనా వారి తీరును మార్చుకోవాలని హితవు పలికారు గత స్థానిక ఎన్నికల్లో కూడ గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీకి ఆదరణ చూసి కూడ ప్రతిపక్షాలు మున్సిపల్ ఎన్నికలలో అబద్ధాలతో రాజకీయాలు చేద్దామని ప్రయత్నించిన ప్రతి ఒక్కరికి ప్రజలే బుద్ధి చెప్పారని ఆయన పేర్కొన్నారు. వనపర్తి పట్టణ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఆశీస్సులతో పెబ్బేరు, వనపర్తి పట్టణాలకు అధిక నిధులను తెచ్చి అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. రెండు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ గుర్తించిన కౌన్సిలర్లను గెలిపించినందుకు మరోసారి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయం కార్యకర్తలేదే అని తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు మా యొక్క ఐక్యత నే మా పార్టీ గెలుపుకు నిదర్శనమని ఆయన ప్రతిపక్షాలపై విరుచుకపడ్డారు. వనపర్తి పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్త కాపు శివసేనారెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ ఎవరు అనే విషయాన్ని అతి త్వరలో ప్రకటిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.



### మధిర మున్సిపల్ ఎన్నికల్లో

# కాంగ్రెస్ ఘన విజయం

**మధిర 1 నుండి 22 వరకు**

**కాంగ్రెస్ 18, స్వతంత్రులు 3 బీఆర్ఎస్ 1**






**మధిర ఫిబ్రవరి 13 (ప్రజా దర్బార్)**

మధిర మున్సిపల్ ఎన్నికల ఫలితాలు శుక్రవారం వెలుపడ్డాయి. మధిర మండలం కాజీ పురం ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల లో ఏర్పాటుచేసిన ఎన్నికల కౌంటింగ్ కేంద్రంలో ముందుగా పోస్టల్ బ్యాలెట్ ను లెక్కించారు. ఆ తర్వాత ఒకటి నుండి 11 వార్డుల వరకు మొదటి రౌండు, 12 నుండి 22 వరకు రెండో రౌండ్ ఓట్లు లెక్కించి ఫలితాలను ప్రకటించారు. మొత్తం 22 వార్డులు ఉండగా వాటిలో 18 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించగా కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేసిన టిడిపికి చెందిన ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు గెలుపొందారు. మరొక స్థానంలో బిఆర్ఎస్ విజయం సాధించింది.

**విజేతలు వీరే**

ఒకటో వార్డు దోర్నాల శిరీష (కాంగ్రెస్) 636 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు 2వ వార్డు బాణావత్ రమణ నాయక్ (కాంగ్రెస్) 204 ఓట్లు 3వ వార్డు నుండి బెజ్జం రాజు (కాంగ్రెస్) 75 ఓట్లు 4వ వార్డు నుండి సామినేని సుజాత (కాంగ్రెస్) 393 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు. 5 వ వార్డు నుండి పిల్లి సునీత (కాంగ్రెస్) 431 ఓట్లు 6వ వార్డు నుండి వేమిరెడ్డి లక్ష్మి తులసి (కాంగ్రెస్) 599 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

7 వ వార్డు నుంచి శీలం నర్సిరెడ్డి (కాంగ్రెస్) 236 ఓట్ల 8వ వార్డు నుండి యన్నం కోటేశ్వరావు (కాంగ్రెస్) 42 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు

9వ వార్డు నుండి ఎర్రం దాసు చారులత (కాంగ్రెస్) 176 ఓట్లు 10వ వార్డు నుండి బోడేపూడి రేవతి (స్వతంత్ర) 170 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 11వ వార్డు నుండి గద్దల మాధురి (కాంగ్రెస్) 456 ఓట్లు 12 వార్డు నుండి మోదుగు నాగలక్ష్మి (కాంగ్రెస్) 805 అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 13 వ వార్డు నుండి షేక్ రసీద్దున్

(కాంగ్రెస్) 254 ఓట్లు 14వ వార్డు నుండి శ్రీపాలశెట్టి వెంకట్రావు (కాంగ్రెస్) 11 ఓట్లతో అతి తక్కువ మెజార్టీతో విజయం సాధించారు. 15 వ వార్డులో నకిరికంటి రాజేశ్వరి (కాంగ్రెస్)

288 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు. 16వ వార్డులో వంకాయలపాటి వెంకట నాగేశ్వరావు (స్వతంత్ర) 119 ఓట్లు 17 వ వార్డులో ములకలపల్లి వినయ్ కుమార్ (స్వతంత్ర) 119 ఓట్లు మెజార్టీతో విజయం సాధించారు. 18వ వార్డులో కోనా ధని కుమార్ (కాంగ్రెస్) 240 ఓట్లు

19వ వార్డులో వైవి అప్పారావు (బీఆర్ఎస్) 192 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

20 వ వార్డులో బొల్లెద్దు విజయ కుమారి (కాంగ్రెస్) 90 ఓట్లు 21వ వార్డులో రంగా రూప (కాంగ్రెస్) 80 ఓట్లు 22 వార్డులో దారా నాగార్జున (కాంగ్రెస్) 386 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు.




మధిర మున్సిపాలిటీ 2026 నూతన పాలకవర్గం

# ములుగు చైర్మన్‌గా నల్లెల స్వాతి భరత్..?

**మంత్రి సీతక్క ఆశీస్సులు**

**నల్లెల స్వాతి భరత్ వైపే..**



**ములుగు ఫిబ్రవరి 13 (ప్రజాదర్బార్):**

ములుగు మున్సిపల్ ఎన్నికలలో 20వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ 12 వార్డు కౌన్సిలర్లు గెలుపొందడంతో కాంగ్రెస్ పార్టీకి ఎదురులేకుండా మున్సిపల్ చైర్మన్ గిరి కాంగ్రెస్ కే దక్కింది. ములుగు మున్సిపల్ చైర్మన్ బిసి మహిళ రిజర్వేషన్ రావడం దివంగత కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నల్లెల కుమార స్వామి జిల్లాకు, మంత్రి సీతక్కకు ఉన్న ప్రత్యేక అనుబంధంతో మొదటి నుండి చైర్మన్ గిరి నల్లెలకె దక్కుతుందని ఖాయంగా అనిపిస్తుంది. మున్సిపల్ ఎన్నికలలో మొదటి నుండి చైర్మన్ నల్లెల కుటుంబానికే ప్రాధాన్యత ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. మున్సిపల్ ఎన్నికలలో చైర్మన్ పీఠం కోసం బీసీలలో పోటీ చేసిన అభ్యర్థులు ఎక్కువమంది మహిళా అభ్యర్థులతోనే పోటీలో దిగారు. అందులో కాంగ్రెస్ పార్టీలో బిసి వర్గం నుండి ఐదుగురు అభ్యర్థులు పోటీలో నిలబడగా అందులో 8వ వార్డు కౌన్సిలర్ ఎన్నిక ప్రత్యేకతను సంతరించుకుంది. 8వ వార్డులో కాంగ్రెస్ పార్టీ నుండి నల్లెల స్వాతి భరత్, బిజెపి పార్టీ నుండి సిరికొండ సునీత బలరాం గట్టి పోటీ ఉన్నప్పటికీ నల్లెల స్వాతి భరత్ సునాయాసంగా విజయం సాధించించడం జరిగింది. ఈ గెలుపు దివంగత నేత నల్లెల కుమారస్వామి ఋణం తీర్చుకునేందుకు ప్రజలు ఇచ్చిన గెలుపుగా ప్రకటించారు. దీంతో మంత్రి సీతక్క నల్లెల స్వాతి భరత్ కుటుంబానికే ప్రాధాన్యత ఇస్తుందని పలువురు చర్చించుకుంటున్నారు. ఏదేమైనా మంత్రి సీతక్క ఆశీస్సులు నల్లెల స్వాతి భరత్ కే దక్కుతుందని, దాని కోసం రాజకీయ సమీకరణాలు చేస్తున్నట్లు తెలుస్తుంది.

# కౌన్సిలర్‌గా ట్రాన్స్ జెండర్

**1వార్డు కౌన్సిలర్‌గా విజయం**



**చిట్యాల ఫిబ్రవరి 13 (ప్రజాదర్బార్)**

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులో ట్రాన్స్ జెండర్ అఖండ విజయం సాధించిన చరిత్ర సృష్టించింది. ఒకటవ వార్డులో స్వతంత్ర్య అభ్యర్థిగా బరిలోకి దిగిన ట్రాన్స్ జెండర్ నాగిళ్ల సుధాకర్ అలియాస్ కావేరి కాంగ్రెస్ సిపిఎం ఉమ్మడి అభ్యర్థి పై 103 ఓట్ల మెజార్టీతో విజయం సాధించింది. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ రాజకీయాలకు సంబంధం లేకుండా స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగానని ఎన్నికలకు ముందు గ్రామస్తులకు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నాననీ వార్డులో ప్రతి ఆడబిడ్డ పెళ్లికి అలాగే వార్డులో ఆడబిడ్డ పుట్టిన 10116 రూపాయలు బహుమతిగా అందజేస్తానని అలాగే గ్రామంలో ప్రతి సంవత్సరం జరిగే మహాలింగేశ్వర స్వామి జాతర ఉత్సవానికి 20వేల రూపాయలు అందజేస్తానని ఆలయం వరకు వీధిలైట్లు ఏర్పాటు చేస్తానని అన్నారు. గ్రామానికి సమీపంలో ఉన్నటువంటి డంపింగ్ యార్డ్ వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి డంపింగ్ యార్డ్ ను అక్కడ నుండి వేరే ప్రాంతానికి తరలించే విధంగా కృషి చేస్తానని. ముఖ్యంగా వార్డులో తీవ్రంగా వేధిస్తున్న కోతుల బెడదల నివారించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. తనకు రాజకీయాలు అవసరం లేదని రాజకీయాలకతీతంగానే గ్రామ అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు.

# అభివృద్ధి అంశాలపై అష్ట గ్రామంలో గ్రామసభ

**ముధోల్, ఫిబ్రవరి 13(ప్రజా దర్బార్):**

అష్ట గ్రామ సభ సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి, పారిశుధ్యం, ప్రజా సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. గ్రామంలో పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు మురికికాలువల శుభ్రత, దోమల నివారణ చర్యలు చేపట్టాలని, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసే వారిపై కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించారు. అక్రమ నిర్మాణాలను అరికట్టడంతో పాటు, గ్రామం వెలుపల రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టాలని తీర్మానించారు. వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడి కలగకుండా లీకేజీలను అరికట్టి, అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని అధికారులకు సూచించారు. సామాజిక రుగ్మతలైన బహిరంగ మద్యపానం, జూదాన్ని గ్రామంలో పూర్తిగా నిషేధిస్తున్నట్లు ప్రకటించారు. రైతులకు సకాలంలో యూరియా ఎరువులు అందేలా, కొనుగోలు కేంద్రాలు సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. గ్రామ పంచాయతీపై ఆర్థిక భారం తగ్గించేందుకు ఎల్ఈడీ వీధి దీపాల ఏర్పాటు, ట్రాన్స్‌ఫార్మర్ల ఎత్తు పెంపు, పాత విద్యుత్ స్తంభాల తొలగింపుపై చర్చించారు. అలాగే వివో , అంగన్‌వాడీ భవనాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని నిర్ణయించారు. గ్రామ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని సర్పంచ్ ఈ సందర్భంగా కోరారు.



### ఘనంగా సరోజినీ నాయుడు

# జయంతి వేడుకలు




**యాదాద్రి(తుర్కపల్లి) ఫిబ్రవరి 13 (ప్రజాదర్బార్)**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ప్రముఖ కవయిత్రి, స్వాతంత్ర్య సమరయోధురాలు సరోజినీ నాయుడు జయంతిని పురస్కరించుకుని ఆంగ్ల భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాపెల్లి శ్రీనివాస్ సరోజినీ నాయుడు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా ఆంగ్లంలో ప్రావీణ్యం సంపాదిస్తేనే భవిష్యత్తులో మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల ఉపాధ్యాయులు పలుగుల సతీశ్ కుమార్, భూక్య గోవింద్, అలాగే ఉపాధ్యాయులు పెద్ది బిక్షమయ్య, దూదిపాల జ్యోతి, విశ్వేశ్వర రావు, మాధురి, సుజాత, హరిత, మధుకర్, అంబాజీ, వెంకటలక్ష్మి, చంద్రమౌళి, అనూష, విద్యార్థులు పాల్గొన్నారు.

### 21వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి

# పడిగ రమేష్ ఘన విజయం



**ఫిబ్రవరి13, ప్రజాదర్బార్ నాగర్ కర్నూల్**

నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ ఎన్నికల్లో 8 వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థ పడిగా రమేష్ విజయం సాధించారు ఎన్నికైన సందర్భంగా పడిగా రమేష్ మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేశ్ రెడ్డి లతో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు అభినందనలు తెలుపుతున్నాను అలాగే నా గెలుపు కోసం కష్టపడ్డ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ నన్ను నమ్ముకుని ఓట్లు వేసిన ఓటర్లకు నేను రుణపడి ఉంటానని ఇక నుండి మన వార్డు అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తానని అన్నారు. వార్డులో ఉన్న ప్రజల శ్రేయస్సు కొరకు అహర్నిశలు కష్టపడి పనిచేస్తానని ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా వారి వెన్నంటి వుండి కాపాడతానని ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయడానికి చేయూత నివ్వడం తన బాధ్యతగా బావించి వార్డు ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు నన్ను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని గెలుపొందిన అనంత అలివేలు అన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక చేయూత



**కల్వకుర్తి ఫిబ్రవరి 13 (ప్రజాదర్బార్)**

ఊర్కొండ మండలంలోని రాచాల పల్లి గ్రామానికి చెందిన మాదుగుల వెంకటమ్మ మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ ద్యాప నిఖిల్ రెడ్డి మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ యువ నాయకుల ద్వారా 5000 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మాద్గుల మహేష్, ఉప సర్పంచ్ వెంకట స్వామి, వార్డు సభ్యులు బంగారు, మధు, స్వాతి సభ్యులు ప్రేమ్, కాంగ్రెస్ నాయకులు గంగాపురం సుదర్శన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, హరీష్, శ్రీను, సురేష్, అల్లాజి, కృష్ణ, అనిల్ తదితరులు ఉన్నారు.

### శ్రీ సాయి జ్ఞానయజ్ఞం ట్రస్ట్, తిరుసాయి ఆధ్వర్యంలో

# హనుమాన్ చాలీసా బుక్స్ పంపిణీ

**జగిత్యాల, ఫిబ్రవరి13, (ప్రజాదర్బార్)**

జగిత్యాలజిల్లా నూకపెల్లి సరస్వతి నగర్ లో కొలువై ఉన్న శ్రీ జ్ఞాన ధ్యాన విజ్ఞాన సరస్వతి దేవాలయము లో2026ఫిబ్రవరి13 శుక్రవారం, మాఘ మాసం శుక్ల పక్షం మూల నక్షత్రం సందర్భంగా అమ్మవారి దర్శనము కొరకు విచ్చేసిన భక్తులకు శ్రీ సాయి జ్ఞానయజ్ఞం ట్రస్ట్, విజయవాడ, తిరు సాయి ఆధ్వర్యం లో హనుమాన్ చాలీసా బుక్స్ ను పిల్లలకు, పెద్దలకు ఉచితంగా పంపిణి చేసారు ఈ కార్యక్రమము నందు ఆలయ సెకరేటరీ బండారి వేణుగోపాల్ రావు, సభ్యులు ఏలిమిల్ల సత్తయ్య, గంప రాములు, చకినం ప్రసాద్, బోనగిరి సురేష్, కృష్ణారావు, బాపురెడ్డి, శ్రీనివాస్ ,దశరథం శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయ వర్కింగ్ ప్రెసిడెంట్ వోడ్నాల శ్రీనివాస్ పాల్గొన్నారు.



# ఇండిపెండెంట్‌గా ఉద్యమకారుడి గెలుపు

**64 ఓట్ల మెజారిటీతో 9వ వార్డులో గెలిచిన**

**గండ్రకోట వాణి కుమార్ యాదవ్**



**ములుగు,ఫిబ్రవరి 13(ప్రజాదర్బార్):**

ములుగు మున్సిపాలిటీలో జిల్లా సాధన ఉద్యమకారుడికి ప్రజలు పట్టం కట్టారు. ఈనెల 11న జరిగిన ఎన్నికల్లో స్వంత్ర అభ్యర్థిగా 9 వవార్డు నుంచి బరిలో నిలిచిన గండ్రకోట వాణి కుమార్? యాదవ్? లను ఓటర్లు సాదరంగా అక్కున చేర్చుకున్నారు. కాంగ్రెస్? పార్టీ అభ్యర్థిపై 64 ఓట్ల మెజారిటీతో గెలుపొందిన వాణి కుమార్? యాదవ్ తెలంగాణ, ములుగు జిల్లా సాధన ఉద్యమాల్లో ముందుండి పోరాడారు. కాంగ్రెస్?, బీఆర్?ఎస్?, బీజేపీ పార్టీలతోపాటు ఇండిపెండెంట్ అభ్యర్థులు బరిలో నిలువగా ఏడుగురిలో స్వతంత్ర అభ్యర్థి అయిన వాణి కుమార్? ను గెలిపించుకోవడం పట్ల స్థానికంగా హర్షం వ్యక్తం అవుతోంది. గత బీఆర్?ఎస్? పాలనలో 2016లో ప్రత్యేక జిల్లాలను ఏర్పాటు చేసిన సందర్భంలో ములుగుకు అన్యాయం జరుగగా జిల్లాను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రస్తుత రాష్ట్ర మంత్రి సీతక్కతో కలిసి పోరాటాలు చేశారు. జర్నలిస్టుల పాదయాత్ర సైతం విజయవంతంగా పూర్తికాగా డిసెంబర్? 1, 2016న జిల్లా ఆత్మగౌరవ సభ జరుగగా కుమార్? సభాధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ప్రస్తుత ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హాజరై సంఘీభావం తెలిపారు. కాగా, ప్రస్తుత మున్సిపాలిటీ ఎన్నికల్లో బరిలో నిలిచిన కుమార్? యాదవ్? తాను కొట్లాడి సమస్యలు పరిష్కరిస్తాననే హామీతో ముందుకు వెళ్లగా ప్రజలు స్వాగతించారు. కాగా, శుక్రవారం సాయంత్రం ములుగులోని 9వ వార్డు పరిధిలో భారీ ర్యాలీ నిర్వహించి వార్డు ప్రజలను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయంతో స్థానికంగా అన్ని పార్టీల్లో హర్షం వ్యక్తం చేశారు.

# ములుగు మున్సిపల్ ఎన్నికల ఫలితాలు విడుదల




**ములుగు ప్రతినిధి, ఫిబ్రవరి 13(ప్రజాదర్బార్):**

1వ వార్డు ఎస్టీ మహిళ రిజర్వేషన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆలోత్ పద్మ విజయం సాధించారు. 2వ వార్డు ఎస్సీ జనరల్ రిజర్వేషన్ లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోగిల లక్ష్మీ విజయం సాధించారు. 3వ వార్డు జనరల్ మహిళ రిజర్వేషన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వసంత యాసం విజయం సాధించారు. 4వ వార్డు జనరల్ మహిళ రిజర్వేషన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుంటోజు పావని విజయం సాధించారు. 5వ వార్డు ఎస్సీ మహిళ రిజర్వేషన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుగ్గిళ్ళ దివ్య విజయం సాధించారు. 6వ వార్డు బిసి జనరల్ రిజర్వేషన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతనిప్పుల చంద్రకళ విజయం సాధించారు. 7వ వార్డు జనరల్ రిజర్వేషన్ లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బైకని సునీత విజయం సాధించారు. 8వ వార్డు జనరల్ మహిళ రిజర్వేషన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నల్లెల స్వాతి విజయం సాధించారు. 9వ వార్డు జనరల్ మహిళా రిజర్వేషన్ లో స్వతంత్ర అభ్యర్థి గండ్రకోట వాణి విజయం సాధించారు. 10వ వార్డు జనరల్ మహిళా రిజర్వేషన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గజ్జెల సుష్మిత విజయం సాధించారు. 1వ వార్డు బిసి జనరల్ రిజర్వేషన్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేశట్టి నవీన్ విజయం సాధించారు. 12వ వార్డు జనరల్ రిజర్వేషన్ లో స్వతంత్ర అభ్యర్థి పోరిక రాజు విజయం సాధించారు. 13వ వార్డు ఎస్సీ జనరల్ రిజర్వేషన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సిలువేరు సాంబయ్య విజయం సాధించాడు. 14వ వార్డు జనరల్ మహిళ రిజర్వేషన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆసియా షాహిన్ విజయం సాధించారు. 15 వార్డు బిసి మహిళ రిజర్వేషన్ లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రేసోజు పద్మ విజయం సాధించారు. 16 వార్డు జనరల్ రిజర్వేషన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ కుతుబుద్దీన్ విజయం సాధించారు. 17 వార్డు బిసి జనరల్ రిజర్వేషన్ లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి భరత్ కుమార్ గోనెల విజయం సాధించారు. 18 వార్డు బిసి ఉమెన్ రిజర్వేషన్ లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బైకని అనూష విజయం సాధించారు. 19 వార్డు జనరల్ రిజర్వేషన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓం ప్రకాష్ విజయం సాధించారు 20 వార్డు ఎస్టీ జనరల్ రిజర్వేషన్ లో బిజెపి పార్టీ అభ్యర్థి కొత్త సురేందర్ విజయం సాధించారు.

### 4వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి

# కోడెంటి వసంత సంతోష్ ఘన విజయం



**ఫిబ్రవరి13 ప్రజాదర్బార్, నాగర్ కర్నూల్**

నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ ఎన్నికల్లో 4 వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థ కోడెంటి వసంత సంతోష్ విజయం అన్న విజయం మున్సిపాలిటీలో అధిక మెజార్టీతో గెలుపొందిన అభ్యర్థి 419 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థులు అత్యధిక మెజార్టీ నాలుగో వాడికి అధిక మెజార్టీ 419 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు సాధించారు ఎన్నికైన సందర్భంగా కోడంటి వసంత సంతోష్ మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేశ్ రెడ్డి లతో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు అభినందనలు తెలుపుతున్నాను అలాగే నా గెలుపు కోసం కష్టపడ్డ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ నన్ను నమ్ముకుని ఓట్లు వేసిన ఓటర్లకు నేను రుణపడి ఉంటానని ఇక నుండి మన వార్డు అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తానని అన్నారు. వార్డులో ఉన్న ప్రజల శ్రేయస్సు కొరకు అహర్నిశలు కష్టపడి పనిచేస్తానని ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా వారి వెన్నంటి వుండి కాపాడతానని ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయడానికి చేయూత నివ్వడం తన బాధ్యతగా బావించి వార్డు ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు నన్ను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని గెలుపొందిన కోడంటి వసంత సంతోష్ నన్ను ఆదరించి నా వెంట ఉండి నన్ను ఇంత మెజార్టీతో గెలిపించింది నా గ్రామ యువ నాయకులే అని కొని ఆడారు వాళ్లకు నా ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు

# మహాశివరాత్రికి ముస్తాబైన శివాలయాలు



**మంగపేట, ఫిబ్రవరి 13 ( ప్రజాదర్బార్ ):**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ములుగు జిల్లా మంగపేట మండలంలోని పలు గ్రామాలలో వెలిచి ఉన్న శివాలయాలు సుందరంగా ఆలయ కమిటీలు నిర్వాహకులు ముస్తాబు చేశారు. వివిధ రంగులతో గుడులను సుందరీకరించి, మూల విరాట్లకు పలు రకాల రంగులతో తీర్చిదిద్దారు. మంగపేటలో వెలిసి ఉన్న శ్రీ ఉమా చంద్రశేఖర స్వామి ఆలయంతో పాటు, మల్లూరు లో వెలిసినట్టి శ్రీ శంభు లింగేశ్వర స్వామి దేవాలయం, రాజుపేట శివారులో గల శ్రీ కొండలింగేశ్వర స్వామి దేవాలయాన్ని, మంగపేటలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గుడిని సకలహంగులతో ఆలయ కమిటీలు ముస్తాబు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా ఆరోజు మూడు గంటలకు ఉదయాన్నే క్యూలైన్లు భారీకేడ్లను ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం భక్తులను ఆకర్షించే విధంగా రాత్రి వేళలో విద్యుత్ దీపాలతో సుందరంగా శివలింగాల చుట్టూ అలంకరించే విధంగా పనులు ముమ్మనం చేశారు. భక్తులకు సకల సౌకర్యాలు కల్పించుటకు అందరికీ శివపార్వతుల కళ్యాణం అర్చనలు అభిషేకాలు చేసే దృశ్యాలను దూరంగా ఉన్న భక్తులు కూడా కనపడే విధంగా డిజిటల్ ఎల్ఈడీ ల ద్వారా ప్రొజెక్టర్ ల ద్వారా ఆలయ కమిటీలు సకల హక్కులతో ఏర్పాట్లు చేశారు. గోదావరి తీరంలో గల ఈ శివాలయాలు భక్తులతో కిటకిటలాడే విధంగా ఏర్పాట్లను చేశారు. రాత్రి వేళలో జాగారాలు చేసే భక్తులు నిద్ర హోరాలు లేకుండా చూడముచ్చటగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుటకు, భక్తి పాటలు ఆలపించే విధంగా చర్యలను తీసుకుంటున్నారు. దీంతో శివ భక్తులు సంబ్రమాశ్చర్యాలలో మునిగితేలారు. ఏర్పాట్లపై సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు.



### పత్రికా విలేఖరుల

# బెదిరింపులు

**ముగ్గురిపై కేసు**

జన్నారం, ఫిబ్రవరి 13 (ప్రజాదర్బార్)

కొత్తపేట గ్రామానికి చెందిన రైతు నునావత్ విజేష్‌ను డబ్బుల కోసం బెదిరించిన ఘటనపై ముగ్గురు పత్రికా విలేఖరులపై కేసు నమోదు చేసినట్లు జన్నారం ఎస్ఐ గొల్లపల్లి అనూష తెలిపారు. విజేష్ తన ఇంటి నిర్మాణం కోసం గ్రామ వాగు నుంచి ఇసుక తీసుకువస్తుండగా, అంబటి శరత్, తుడుం జితేందర్, దాసండ్ల నవీన్ లు గత 15 రోజులుగా వేధిస్తూ ప్రతి నెల రూ.5,000 చొప్పున ఇవ్వాలని, లేకపోతే ఫారెస్ట్ అధికారులకు అప్పగించి పత్రికల్లో వార్తలు ప్రచురిస్తామని బెదిరించారని ఫిర్యాదులో తెలిపాడు .ఫిబ్రవరి 12 ఉదయం ట్రాక్టర్‌తో ఇసుక తీసుకువస్తుండగా కొత్తపేట శివారులో అడ్డగించి మళ్లీ బెదిరించారని తెలిపారు. ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ వెల్లడించారు.

# ప్రజా ప్రభుత్వానికి ప్రజల విజయం..!

**ప్రజా ప్రభుత్వానికి ప్రజలిచ్చిన ఆశీర్వాదం**

**అఖండ విజయాన్ని కట్టబెట్టిన హుస్నాబాద్ ప్రజలకు కృతజ్ఞతలు**

**పొన్నం ప్రభాకర్, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి**



హుస్నాబాద్ ఫిబ్రవరి 14 ప్రజాదర్బార్

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని నమోదు చేసుకోవడం పట్ల రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం కేవలం రాజకీయ పార్టీదే కాకుండా, ఇది ప్రజల విజయం, తెలంగాణ ప్రభుత్వ పథకాల విజయం అని పేర్కొన్నారు. పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన విశ్వాసం, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ--అభివృద్ధి కార్యక్రమాలపై ఉన్న నమ్మకానికి ఈ ఫలితాలు నిదర్శనమని తెలిపారు. హుస్నాబాద్ మున్సిపాలిటీలో పట్టణ ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని, ప్రజా పాలనకు అఖండ మద్దతు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీని ఆదరించారని మంత్రి అన్నారు. ముఖ్యంగా పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, పారదర్శక పాలన, అవినీతి రహిత వ్యవస్థ, ప్రజలకు అందుబాటులో ఉండే పరిపాలన వంటి అంశాలు ఈ విజయానికి ప్రధాన కారణాలని వివరించారు. కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచిన కౌన్సిలర్ల అందరికి మంత్రి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పని చేయాలని, ప్రతి వార్డులో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు పట్టం కట్టారని మంత్రి పేర్కొన్నారు. అలాగే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రివర్గం సమిష్టి కృషి ఫలితమే ఈ ఘన విజయం సాధ్యమైందని అన్నారు. పారదర్శక పాలన, వేగవంతమైన అభివృద్ధి, ప్రజలకు దగ్గరగా ఉన్న ప్రభుత్వం అనే నినాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు. ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపే ధోరణి, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు వల్లే పట్టణ ప్రజలు మరోసారి కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చారని అన్నారు. పురప్రజలు అందించిన ఆశీర్వాదాన్ని బాధ్యతగా స్వీకరిస్తూ, వచ్చే మూడు సంవత్సరాల్లో మరింత అభివృద్ధి, మరింత సంక్షేమం అందించే దిశగా కట్టుబడి పనిచేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

**హసన్ పర్తి తహసీల్దార్ కిరణ్ కుమార్**



హసన్ పర్తి (ప్రజాధర్బార్) ఫిబ్రవరి13:

బాల్య వివాహాలు చేయడం, ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని హసన్ పర్తి తహసీల్దార్ పుజారి కిరణ్ కుమార్ అన్నారు. శుక్రవారం హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలో, మహిళ శిశు సంక్షేమ శాఖ,షేర్ ఎన్ జీఓల సంయుక్త ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన అవగాహనకై ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని తహసీల్దార్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ బాల్య వివాహాలు చేస్తే మాతృ మరణాలతో పాటు శిశు మరణాలు సంభవిస్తాయని అన్నారు. బాలికల పుట్టిన తేదీలను మార్చి వివాహాలు చేస్తే సమాచారం అందించాలని అన్నారు. గ్రామాల్లో నూతనంగా ఎంపికైన సర్పంచులు, బాల్య వివాహాలు జరగకుండా చూసుకోవాలని తెలిపారు.బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమలో ఆర్ఐలు ఫాజిల్, రాజేంద్రప్రసాద్, షేర్ ఎన్ జీఓ జిల్లా కో - ఆర్డినేటర్ లు టీ శిరీష, జమున, జ్ఞానేశ్వరి, జగన్,చామంతి, గాయత్రి పాల్గొన్నారు.

# సూరిపల్లిలో ఆర్థిక అక్షరాస్యత శిబిరం

**అక్షరాస్యత ప్రతి కుటుంబానికి రక్షణ కవచం**

**ఎంపిడివో యాసం లావణ్య**



నెక్కొండ ప్రజాదర్బార్ ఫిబ్రవరి13

ప్రజల్లో చైతన్యం పెంపునకు నెక్కొండ మండలంలోని సూరిపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం --2026 సందర్భంగా అవగాహన శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపిడివో యాసం లావణ్య. ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో, మండల కౌన్సిలర్ బరిగెల మహేష్ సమన్వయంతో మండల యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రదీప్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు బ్యాంకు ఖాతా ప్రాముఖ్యత, కేవైసీ నవీకరణ అవసరం, అలాగే ప్రజల భద్రతకు తోడ్పడే కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. ముఖ్యంగా ప్రధాన మంత్రి సురక్ష భీమ యోజన, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన వంటి పథకాల లాభాలను వివరించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అవసరమని, మోసాలకు గురైన వెంటనే సైబర్ హెల్ప్‌లైన్ 1930కు ఫిర్యాదు చేయాలని సూచించారు. మండల ఎంపీడీఓ యాసం లావణ్య హాజరై మాట్లాడుతూ, "ఆర్థిక అక్షరాస్యత ప్రతి కుటుంబానికి రక్షణ కవచం" అని పేర్కొన్నారు. వారితో పాటు గ్రామ సర్పంచ్ గడ్డం రజిత--సురేష్, గ్రామ కార్యదర్శి రవళి, బ్యాంకు బీసీ శ్రీనివాస్, వార్డు సభ్యులు, మహిళా సంఘాలు, ఆశా కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు ఉన్నారు.

## కూలీల హక్కులను కాలరాసే

# విబీ గ్రామ్ జీ బిల్లును రద్దు చేయాలి

**చట్టాన్ని అడుగడుగున ఉల్లంఘిస్తున్న కేంద్ర జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగ కొనసాగించాలి**

**చుంచు రాజేందర్ డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు**




హసన్‌పర్తి(ప్రజాధర్బార్) ఫిబ్రవరి 13:

ఉపాధి హామీ కూలీలైన హక్కు దారుల గొంతును నొక్కే వీబీ గ్రామ్ జీ బిల్లు 2025 ను రద్దు చేయాలని,కేంద్రములో అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఉపాధి హామీ చట్టాన్ని అడుగడుగున ఉల్లంఘింస్తు కూలీల హక్కులను హారించి వేస్తుందని మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్)రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం హసన్‌పర్తి మండలం సీతంపేట గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలతో పని వద్ద సమావేశం ఏర్పాటు నిర్వహించారు, ఈ సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ మాట్లాడుతూ దేశంలో వామపక్షాలు, సామాజిక సంఘాల ఒత్తిడితో వచ్చిన యంజి ఎన్ అర్ ఇజిఎ ను రద్దు చేసి బిజెపి పేదల పొట్టకొడుతుందన్నారు.

కూలీలకు పని హక్కులను కల్పించిన మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి విబి గ్రామ్ జి బిల్లు 2025 పేరుతో కేంద్ర ప్రభుత్వం పని హక్కులను హరించివేస్తుందని,రైతాంగ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతాంగం ఐక్య పోరాటం చేసి రద్దు చేసుకున్నారన్నారు. నాటి రైతుల స్ఫూర్తితో కూలీలు పోరాటం చేసి ఉపాధి హామీ పని హక్కులను రక్షించుకొవాలన్నారు. దేశ వ్యాప్తంగా 33 కోట్ల కూలీల హక్కులను కాల రాస్తున్న బిజెపికి వ్యతిరేకంగా కూలీలు ఉద్యమించలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఉపాధి హామీ కూలీలు, పాల్గొన్నారు.

## బాధితులకు బీమా చెక్

# అందజేసిన బ్యాంకు మేనేజర్




అలంపూర్ నియోజకవర్గం ఫిబ్రవరి 13 ప్రజాదర్బార్ :

రాజోలి మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన శివారెడ్డి ఇటీవల మరణించడం జరిగింది. ఆయన కుటుంబానికి బ్యాంకుల ద్వారా అందించే పిఎం జె జె బి వై మరియు పిఎంఎస్బివై పథకాల ద్వారా.. 4 లక్షల బీమా సొమ్ము మంజూరైనదని రాజోలి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ పెద్ది రామయ్య తెలిపారు. మంజూరైన మొత్తాన్ని బ్యాంకు మేనేజర్ రామయ్య ఆధ్వర్యంలో నామిని వాణి కి అందజేశారు. ఆపద కాలంలో ఈ బీమా పథకాలు సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తాయని బ్యాంక్ మేనేజర్ రామయ్య ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఖాతాదారులందరూ సామాజిక భద్రత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు సురేంద్ర, హుస్సేన్ సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్స్ మధుకృష్ణ, రవి సాగర్ ,సిద్దు, ఇన్సూరెన్స్ ప్రతినిధి, భీమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అడవులను. అటవీ ఖనిజ సంపదలను

# కార్పొరేట్లకు కట్టబెట్టడాన్ని ఉపసంహరించుకోవాలి

**ఆ ఐ కె ఎమ్ ఎస్ అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అనంతరెడ్డి**




వైరా/కారేపల్లి ప్రజాదర్బార్ ఫిబ్రవరి 13

అడవులను వాటి ఖనిజ సంపదలను బడ కార్పొరేట్లకు కట్టబెట్టడాన్ని ఉపసంహరించుకోవాలని ఆ ఐ కె ఎమ్ ఎస్ అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అనంతరెడ్డి అన్నారు..

సింగరేణి మండలం గేట్ కారేపల్లి గ్రామంలో శుక్రవారం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నేడు దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారాన్ని అడ్డుపెట్టుకొని దేశాన్ని మొత్తం టోకుగా దొంగలిస్తున్నారు. స్వదేశీ పేరుతో విదేశీ సంస్థలతో చేతులు కలిపి దేశ సంపదను మొత్తం స్వాహా చేస్తు, నాడు బ్రిటిష్ వారు చేసిన దోపిడి పద్ధతులను నేడు బిజెపి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయి విభజించు పాలించుచు దొంగ నీతిని అవలంబిస్తున్నాయి. దేశంలోనే ఆదివాసుల పైన గిరిజనుల పైన ఇతర నిరుపేదల పైన ముఖ్యంగా మధ్య భారతం లోని ఆదివాసుల పైన మరణకాండాలను మోడీ షా ప్రభుత్వం కొనసాగిస్తున్నది. మైనింగ్ పేరుతో ఓపెన్ కాస్ట్ పేరుతో విమానా సరాగాల పేర్లతో పర్యటక కేంద్రాల పేరుతో ఆదివాసి సమూహాలను అడవుల నుండి గుడాల నుండి గెంటి వేసే విధానాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నాయని, బడా కార్పొరేట్ సంస్థలు నుండి అడవుల్లోనే పారమైన సహజ సంపదను కనిజ నిక్షేపాలను వనరులను ఈ దేశ ప్రజలే అనుభవించే హక్కు ఉందని, పోరాడుతున్న అడవి బిడ్డలపై ఉక్కు పాదం మోపుతున్నాయని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి పోలురి శ్రీనివాసరావు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ సబ్ డివిజన్ కార్యదర్శి భూక్య శివ నాయక్, పార్టీ జిల్లా నాయకులు సుంకర బుచ్చయ్య, దంతాల నారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బరితెగించిన బిల్డర్‌కు

# అధికార యంత్రాంగం అండ.?

**గ్రీన్ సిటీ బఫర్ జోన్‌లో నిబంధనలకు తూట్లు**

**చూపు మాయ చేస్తున్న అధికారులపై గ్రామస్థుల తీవ్ర ఆగ్రహం**

రాజేంద్రనగర్ ఫిబ్రవరి 13(ప్రజాదర్బార్)



రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ గ్రీన్ సిటీలో రోజురోజుకు అక్రమ నిర్మాణాదారులు అధికారుల అండదండలతో రెచ్చిపోతున్నారు.బఫర్ జోన్‌లో జరుగుతున్న భారీ నిర్మాణం వెనుక కేవలం ఒక బిల్డర్ ధైర్యమే కాదు,అధికార యంత్రాంగం మౌన సమ్మతి కూడా ఉందా.? అనే అనుమానాలు రోజురోజుకీ బలవడుతున్నాయి. స్పష్టమైన నిబంధనలు ఉన్న ప్రాంతంలో యథేచ్ఛగా నిర్మాణ పనులు కొనసాగుతుండగా,సంబంధిత శాఖలు గుడ్డి చూపు ప్రదర్శించడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.వివరాల్లోకి వెళితే పూర్వం సాగు,త్రాగు నీటిని అందించిన ఫిరంగి నాలా ఇప్పుడు అది నామరూపాలు లేకుండా చేసి భారీ భవంతి నిర్మాణానికి తెరలేపారు.తప్పుడు మ్యాప్ సమర్పించి అధికారులను ప్రసన్నం చేసుకుని అడ్డదారిలో

అనుమతులను పొంది కొనుగోలు దారులను మోసం చేస్తున్న బిల్డర్.గతంలో ఇక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్ట కూడదని ఇరిగేషన్ శాఖ అధికారులు నోటీసులను సైతం జారీ చేసారు. ఎం జరిగిందో ఏమో కానీ నిర్మాణ పనులు వేగం అందుకున్నాయి. ఈ నిర్మాణం పై సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ కేవలం "పరిశీలిస్తాం" అనే మాటతో కాలం గడుపుతున్నారే తప్ప, ఎలాంటి చర్యలు కూడా తీసుకోలేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

"సాధారణ ప్రజలు ఇల్లు కట్టాలంటే పది సార్లు చుట్టాలు వచ్చి వెళ్లినట్టు వారి చుట్టూ తిరిగి పనులను నిలిపివేసే అధికారులు,బఫర్ జోన్‌లో భారీ నిర్మాణం జరుగుతుంటే సర్కిల్ టౌన్ ప్లానింగ్,రెవిన్యూ,ఇరిగేష్, హైడ్రా,యంత్రాంగం స్పందించడం లేదని, మండిపడుతున్నారు.

అధికారుల ఈ వైఖరి పలు అనుమానాలకు తావిస్తోందని ఆరోపిస్తున్నారు. అమ్యామ్యాలు చేతులు మారాయా.? లేక రాజకీయ ఒత్తిళ్లకు అధికారులు లొంగిపోయారా.? అనే చర్చ ప్రజల్లో జోరుగా సాగుతోంది. ఫిరంగి నాలను పునరుద్ధరించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని కోరుతున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు కీలకమైన బఫర్ జోన్‌ను కాపాడాల్సిన వారే కళ్లు మూసుకుంటే భవిష్యత్తులో జరిగే నష్టానికి బాధ్యత ఎవరిది.? అనేది ప్రధాన ప్రశ్నగా మారింది. అధికారుల నిర్లక్ష్యం వల్ల నీటి ప్రవాహ మార్గాలు దెబ్బతిని వరద ముప్పు పెరిగే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కొందరు అధికారులు సైట్ పరిశీలనకు వెళ్లి కూడా పనులు ఆపకుండా తిరిగి రావడం.ఇది కేవలం నిర్లక్ష్యమా.? లేక ఉద్దేశపూర్వక మౌనమా.? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయని అక్కడి ప్రజలు వాపోతున్నారు.

ప్రజాస్వామ్యంలో అధికారులు ప్రజలకు జవాబుదారులు,కానీ ఇక్కడ మాత్రం ప్రజలే సమాధానాల కోసం తలుపులు తట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ వ్యవహారంపై హైడ్రా కమిషనర్ ఏ.వి.రంగనాథ్,తక్షణమే జోక్యం చేసుకుని పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని,నిర్మాణానికి సంబంధించిన అన్ని అనుమతులను బహిరంగ పరచాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.చర్యలు తీసుకుంటారా.? లేక మౌనం కొనసాగిస్తారా.? అనేది వేచిచూడాల్సి ఉంది.

# అభివృద్ధికి పాటు పడతా

**5వ వార్డు కౌన్సిలర్‌గా బోడ భాస్కర్**



మరిపెడ ప్రజా దర్బార్ ఫిబ్రవరి 13:-

తనపై నమ్మకం ఉంచి నన్ను గెలిపించిన 5 వార్డు ప్రజలకు ఎప్పుడు రుణపడి ఉంటానని అంతేకాకుండా 5వ వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్న సత్వరమే పరిష్కరించి వార్డును మరిపెడ పట్టణంలోనే ఉత్తమ వార్డుగా నిలుపుతానని వార్డులో ఇచ్చిన హామీలు వాటర్ ప్లాంట్లను ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటానని కౌన్సిలర్ బోడ భాస్కర్ అన్నారు. తనకు ఓట్లు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి బోడ భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు.

# మున్సిపాలిటీలో గెలుపొందిన ఆశావాహులు

మరిపెడ ప్రజా దర్బార్ ఫిబ్రవరి 13:-

ప్రధాన పార్టీలకు ప్రతిష్టాత్మకం మరిపెడ మున్సిపల్ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించడమనేది అన్ని ప్రధాన పార్టీలకు అత్యంత ప్రతిష్టాత్మకంగా మారింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్ల కావొస్తుండటంతో రాబోయే రెండున్నరేళ్లకు సంబంధించి పట్టణ ప్రజలు ఏవిధమైన తీర్పు ఇవ్వబోతున్నారనేది ఘాటుగా చర్చ జరిగింది. అదేవిధంగా గ్రామపంచాయతీ ఎన్నికల్లో మంచి ఫలితాలే సాధించిన బీఆర్ఎ ఎస్ అదే ఒరవడిని కొనసాగించి గణనీయమైన సంఖ్యలో స్థానాలు గెలుచుకుంటుందా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. లోక్సభ ఎన్నికల నుంచి ఎమ్మెల్సీ ఎన్నికల దాకా మంచి ప్రదర్శన కనబరిచినందున, పట్టణప్రాంతాల్లో పట్టు ఉందని భావిస్తున్న అందుకు అనుగుణంగా ఫలితాలను సాధించగలదా అన్న చర్చ సాగింది ఎలాగైనా గెలవాలన్న పట్టుదలతో మరిపెడ మున్సిపాలిటీలో భారీగా వ్యయం చేశారు. వార్డులు నామమాత్రంగా ఉన్నాయనే అభిప్రాయాన్ని రాజకీయ పార్టీలే వ్యక్తం చేస్తున్నాయి. ఛైర్మన్ స్థానాలు ఆశించిన వారు మరింత ఎక్కువ ఖర్చుచేశారు. ఎవరికీ స్పష్టమైన మెజార్టీ రానిచోట స్వతంత్రులు, ఇతర పార్టీల వారిని తమవైపు తిప్పుకొనే ప్రయత్నాల్లో భాగంగా ఇంకా వెచ్చించడానికి కూడా సిద్ధపడుతున్నట్లు గా ఉన్నారు. మరిపెడ మున్సిపాలిటీలో కాంగ్రెస్, భారాసల మధ్య గట్టి పోటీ సాగింది. పోలింగ్ సరళిపై ఇప్పటికే విశ్లేషించుకున్న ఈ రెండు పార్టీలు..ఆయా చోట్ల తాము ఎన్ని వార్డుల్లో గెలవబోతున్నామనే విషయంలో దాదాపు స్పష్టతకు వచ్చాయి. తమ లెక్కలు కాస్త అటూ ఇటూ అయినా.. ఇబ్బందిలేకుండా స్వతంత్రులుగా ఒక స్థానం బిఆర్ఎస్ 5 స్థానాలు కాంగ్రెస్ పార్టీ 9 స్థానాలు మున్సిపాలిటీలో కైవసం చేసుకున్నాయి మరిపెడ మున్సిపాలిటీలో గెలుచుకున్న కౌన్సిలర్ అభ్యర్థులు వీరే

1 వార్డు ఇస్లావత్ తిరుపతి కాంగ్రెస్,2వ వార్డు బాబోయ్ బద్రమ్మ బిఆర్ఎస్,3.వవార్డు పానుగోతు రాములు కాంగ్రెస్

4.వవార్డు మేరువు రాము కాంగ్రెసు,5వవారుధ బోడి భాస్కర్ బీ ఆర్ ఎస్,6వ వార్డు కాలం సునిత కాంగ్రెస్ 7.వ వార్డు మాండన్ కాంతమ్మ కాంగ్రెస్, 8వ వార్డు వీసారపు ప్రగతి కాంగ్రెస్,9.వ వార్డు గుగులోత్ నీల కాంగ్రెస్,10వ వార్డు బాదావత్ బేబీ శ్రీ బీ ఆర్ ఎస్,11వ వార్డు లావుడ్యా సత్యవతి బీ ఆర్ ఎస్,12వ వార్డు గంట్ల గౌతం రెడ్డి స్వతంత్ర,13 వ వార్డు గంట్ల సుజాత బీఆర్ఎస్,14.వ వార్డు జాటోత్ సురేష్ నాయక్ (కాంగ్రెస్) గెలుపు

య,15వ వార్డు లూనావత్ రమేష్ కాంగ్రెస్ గెలుపొందారు.



# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

అల్వాల్, ఫిబ్రవరి 13 (ప్రజాదర్బార్) :

అల్వాల్ లోని వెంకటేశ్వర మండపంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు లిమిటెడ్ అల్వాల్ బ్రాంచ్, నాబార్డ్ వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత సదస్సు కళా ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమం చైర్మన్ మారినేని రవీందర్ రావు, ఎండి ఎడ్ల కృష్ణారావు సౌజన్యంతో కార్యక్రమం జరిపారు. కార్యక్రమ ముఖ్య ఉద్దేశం సైబర్ నేరాలపై అవగాహన కల్పించడమని నిర్వాహకు తెలిపారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ వనజ మాట్లాడుతూ వినియోగ దారులు సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త పడాలని సూచించారు, బ్యాంకులలో గ్రూపు సంఘాలు పొదుపు చేయాలని, బ్యాంకు అన్ని విధాలుగా గోల్డ్ రుణాలు, స్వయం ఉపాధి రుణాలు, వ్యక్తిగత రుణాలు, విద్యా రుణాలు, చిరు వ్యాపార రుణాలు ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు శేఖర్, రాము, నరేష్, అనూష, లక్ష్మి, ఆనంద్, పొదుపు సంఘాల వారు పాల్గొన్నారు.

## హోరాహోరీగా సాగిన పోటీలో మున్సిపల్ పీఠాన్ని దక్కించుకున్న కాంగ్రెస్

**కాంగ్రెస్ కు గట్టి పోటీ ఇచ్చిన బిఆర్ఎస్**

**కాంగ్రెస్‌కు 15, బిఆర్ఎస్ కు 11 వార్డులలో విజయం**

రంగారెడ్డి 13 ఫిబ్రవరి (ప్రజాదర్బార్):-

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలో హోరాహోరీగా సాగిన పోరులో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ పీఠాన్ని దక్కించుకుంది. శుక్రవారం స్టేడియం గ్రౌండ్ లో ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని అధికారులు ఏర్పాటు చేశారు. ఉదయం 8 గంటల నుండి ఓట్లను లెక్కించగా షాద్ నగర్ లో మొత్తం 28 వార్డులో ఉండంగా మొదటి రౌండ్ లో 14 వార్డులను లెక్కించారు. అందులో భాగంగా కాంగ్రెస్ నుండి 8 మంది అభ్యర్థులు గెలుపొందారు. అదేవిధంగా బిఆర్ఎస్ నుండి 5 మంది అభ్యర్థులు గెలవగా బిజెపి నుండి ఒక అభ్యర్థి గెలిచారు. అనంతరం రెండో రౌండ్ ఓట్లు ప్రారంభించగా కాంగ్రెస్ నుండి 7 మంది అభ్యర్థులు గెలిచారు. అదేవిధంగా బిఆర్ఎస్ నుండి 6 ఆరు మంది అభ్యర్థులు బిఆర్ఎస్ రెబల్ అభ్యర్థి ఒకరు గెలిచారు. కొన్ని వార్డులలో నువ్వా నేనా అన్నట్టుగా కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు బలంగా ఢీకొన్నారు. ఒకానొక సందర్భంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ అభ్యర్థులు సమానంగా గెలుచుకున్నారు. ఇండిపెండెంట్ అభ్యర్థి కీలకమనే విధంగా ఓటు పోరు నడిచింది. ఆఖరిలో కాంగ్రెస్ అభ్యర్థులు వరుసగా గెలవగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయాన్ని అందుకొని మున్సిపల్ పీఠాన్ని దక్కించుకున్నారు.

Publisher, Printer, Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad-39 Medchal Malkajgiri District, Telangana State., RNI No. 52925/94, EDITOR : GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax : 040-27201814, Cell: 9440391525, E-mail : prajadarbar94@gmail.com